ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 28.11.2025 | సంపుటి : 12 సంచిక : 128 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

మన హైదరాబాద్‌లో..



# దేశంలోనే తొలి ప్రైవేట్ రాకెట్ తయారీ ఫ్యాక్టరీ

## యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక

- సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైంది
- శంషాబాద్‌లో స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- తొలి ప్రైవేటు కమర్షియల్ రాకెట్ విక్రమ్‌-1 ఆవిష్కరణ
- వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం సాధించాలని పిలుపు




హైదరాబాద్‌(జనంసాక్షి): శంషాబాద్‌లో స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. తొలి ప్రైవేటు కమర్షియల్ రాకెట్ విక్రమ్‌-1ను ఆవిష్కరించారు. స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు రాకెట్ ఫ్యాక్టరీ కావడం విశేషం. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. స్కైరూట్ బృందానికి అభినందనలు తెలిపారు. అంతరిక్షంలో ఇది ఒక గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు. భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక అని పేర్కొన్నారు. భారత అంతరిక్ష రంగం భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధిస్తుందని తెలిపారు. "ఈ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుంది. సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైంది. వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం సాధించాలి. స్పేస్ సెక్టార్‌లో కో ఆపరేటివ్, ఎకో సిస్టమ్‌ను తీసుకువచ్చాం. జన్‌జీ అనుకున్నది సాధించేలా ప్రభుత్వం సహకరిస్తుంది. అంతరిక్ష రంగంలో కేంద్రం ఇస్తున్న మద్దతు వల్లే స్టార్టప్‌లు వస్తున్నాయి. ప్రైవేటు రంగంలోనూ అంతరిక్ష సంస్థలు పుట్టుకొస్తున్నాయి. జన్‌జీ ఇంజినీర్లు, డిజైనర్లు, కోడర్స్, సైంటిస్టులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి" అని మోదీ తెలిపారు. ఉత్సాహం, ఉత్సుకతతో దూసుకెళ్లండి శుక్లా మనిషి ఎప్పుడు ఒకేచోట ఆగిపోకూడదని భారత వ్యోమగామి మిగతా 2లో..

# తెలంగాణ రైజింగ్‌-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం సమీక్ష

## రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా ఉండాలి

- తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పొందుపరచాలి
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని కోర్ అర్బన్, పెరీ అర్బన్, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీలుగా విభజించాలి
- ఆర్థిక అభివృద్ధి,యువతకు మెరుగైన ఉపాధి, సమీకృత అభివృద్ధే లక్ష్యంగా రానున్న 22 ఏళ్లకు భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలి
- ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



హైదరాబాద్‌(జనంసాక్షి): రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్‌-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్‌లో కనిపించాలన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 3 రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలన్నారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీగా విభజించుకోవాలని సూచించారు. ఈ మూడు రీజియన్లలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి చేయాలో డాక్యుమెంట్‌లో పొందుపరచాలన్నారు. వాస్తవిక దృక్పథం కనిపించేలా డిజైన్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, యువతకు మెరుగైన మిగతా 2లో..



# కోర్టుల వద్ద మంత్రదండం లేదు

- కాలుష్యానికి అసలు కారణాన్ని గుర్తించాలి
- అప్పుడే దాన్ని నిర్మూలించడం సాధ్యమవుతుంది
- సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశ రాజధాని ఢిల్లీ- ఎన్‌సీఆర్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం సమస్యపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వాయు కాలుష్యం సమస్య ఢిల్లీలో నివసిస్తున్న ప్రతి ఒక్కరిని వేధిస్తున్న అంశమని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీలో కాలుష్య దుస్థితి నేపథ్యంలో ఈ అంశంపై తక్షణమే విచారణ జరపాలని సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడానికి మిగతా 2లో..

## ఆన్‌లైన్ కంటెంట్‌పై జవాబుదారి తప్పనిసరి

ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలి :సుప్రీంకోర్టు 2లో..

## ఆధార్ కార్డు పౌరసత్వానికి గుర్తింపు కాదు

దేశపౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా?

చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన 2లో..


## ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం దివ్యాంగులకూ అవసరమే!

సుప్రీం కోర్టు 2లో..

# కర్నాటకం

- ఎటూతేలని పవర్ షేరింగ్
- డీకే, సిద్ధూల మధ్య 'పోస్ట్'ల యుద్ధం
- ఇరువురితో మాట్లాడతాం: ఖర్గే

బెంగళూరు(జనంసాక్షి): కర్ణాటకలో సీఎంపై మార్పుపై ఊహాగానాలు ఊపందుకున్న వేళ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తమకు కొంత కాలం కోసం మాత్రమే అధికారం ఇవ్వలేదని.. పూర్తి ఐదేళ్లు పాలించడానికి ఆమోదం తెలిపారని వ్యాఖ్యానించారు. తనతో సహా కాంగ్రెస్ పార్టీ.. ప్రజల కోసం ఎంతో పట్టుదలతో పని చేస్తోందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన 'మాట' కేవలం నినాదం మాత్రమే కాదని.. అదే తమ 'ప్రపంచం' అని వ్యాఖ్యానించారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి మిగతా 2లో..



# విద్యుత్ ప్లాంట్లపై తప్పుడు ప్రచారం ఆపండి

## ఇంకా నిర్మాణం జరగని ప్రాజెక్టుల్లో అవినీతి ఎలా జరుగుతుంది?

- బీఆర్‌ఎస్ నాయకులు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు
- హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరం
- నగరంలోని పరిశ్రమలను ఓఆర్‌ఆర్ వెలుపలకు తరలించాలనేది ప్రభుత్వ ప్రణాళిక
- దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది
- ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్‌(జనంసాక్షి): నగరంలోని పరిశ్రమలను ఓఆర్‌ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరమని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని.. దాన్ని సంక్షేమ, అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని వివరించారు. " ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణం పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ మిగతా 2లో..

## బంగాళాఖాతంలో 'దిత్వాహ' తుపాను

2లో..



## టీచర్లకు 'టెట్' టెన్షన్

- క్వాలిఫై కాకపోతే ఉద్యోగం ఊడినట్టే..!
- తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో మొదలైన ఆందోళన
- ప్రధానమంత్రికి మెయిల్, ఎంపీలకు వినతి పత్రాలు
- ప్రధాని మోడీకి లేఖ రాసిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

12లో..




# పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

డీజీపీ బి. శివధర్ రెడ్డి

హైదరాబాద్‌(జనంసాక్షి):రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై గురువారం నాడు డిజిపి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

42 % రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి.. కేవలం 17% ఇచ్చారు: హరీశ్‌రావు

సిద్దిపేట(జనంసాక్షి): స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పేరుతో బీసీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి.. కేవలం 17 శాతమే ఇచ్చారన్నారు. కేసీఆర్.. పండుగ కోసం చీరలిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్ల కోసమే చీరలు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రికి ఎంతసేపూ ఓట్ల రాజకీయమే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాల మీద శ్రద్ధ లేదన్నారు. సిద్దిపేటలోని భారత రాష్ట్ర సమితి జిల్లా మిగతా 2లో..

# అబద్దపు ప్రచారాలతో ఆరితేరిన కేటీఆర్

## బీసీ రిజర్వేషన్లపై ఆయన వ్యాఖ్యలు సత్యదూరం: మంత్రి సీతక్క



హైదరాబాద్‌(జనంసాక్షి): స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించిందన్న బిఆర్‌ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. అబద్దపు ప్రచారాలతో ప్రజలను ఏమార్చలేరని గట్టిగా జవాబు ఇచ్చారు. గురువారం మిడియాతో మాట్లాడుతూ.. అబద్దాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు. కేటీఆర్ ప్రచారం చేస్తున్నట్లుగా బీసీల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించి గొంతు కోసిందే బీఆర్‌ఎస్ అని ఆరోపించారు. 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని.. కానీ 2019 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. బీసీ మిగతా 2లో..

## 2015 గ్రూప్‌-2 ర్యాంకర్లపై సింగిల్ బెంచ్ ఉత్తర్వులు..

# సస్పెండ్ చేసిన సీజే ధర్మాసనం



### జీవో 46పై హైకోర్టులో వాదనలు

విచారణ నేటికి వాయిదా

### పేలుడు ఘటనకు ఇప్పటివరకు బాధ్యులను గుర్తించలేదా?

ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని చెప్పడం ఏంటి?

సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనలో పోలీసుల దర్యాప్తు తీరుపై హైకోర్టు ఆగ్రహం

2లో..

హైదరాబాద్‌(జనంసాక్షి): తెలంగాణలో 2015 గ్రూప్‌-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్‌-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ బెంచ్ తీర్పును టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా.. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2015-16 గ్రూప్‌-2ను రద్దు చేస్తూ ఇటీవల హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్‌-బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా మిగతా 2లో..

## డ్రగ్ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేస్తున్న

# ఈగల్ టీమ్

- ఢిల్లీలో తెలంగాణ పోలీసుల భారీ ఆపరేషన్
- డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు
- 50 మందికి పైగా నైజీరియన్ల అరెస్టు

హైదరాబాద్‌(జనంసాక్షి):మాదకద్రవ్య రహిత తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తున్న ఈగల్ పోలీసులు భారీ ఆపరేషన్లు పూర్తి చేశారు. ఢిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఢిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి 100 మంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పాల్గొన్నారు. మిగతా 2లో..

# వైట్‌హౌస్ సమీపంలో కాల్పులు

- దుండగుడి కాల్పుల్లో ఇద్దరు నేషనల్ గార్డ్‌లకు తీవ్రగాయాలు
- ఇది దేశం మొత్తంపై జరిగిన దాడి
- వైట్‌హౌస్ వద్ద కాల్పులు ఉగ్ర చర్యే: ట్రంప్

వాషింగ్టన్ (జనంసాక్షి): అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఓ దుండగుడు నేషనల్ గార్డ్‌లపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు నేషనల్ గార్డ్‌లు ప్రాణాలు విడిచినట్లు వెస్ట్ వర్జీనియా గవర్నర్ పాట్రిక్ మోరిసె సోషల్ మీడియాలో ప్రకటించారు. అయితే వారు తీవ్రంగా గాయపడ్డారని, వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ పేర్కొన్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన బలగాలు అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నాయి. అతనికి సైతం బుల్లెట్ గాయాలు అయినట్లు స్థానిక మీడియా వర్గాలు మిగతా 9లో..

## కోర్టుల వద్ద మంత్రదండం లేదు

తమ వద్ద 'మంత్రదండం' లేదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. దిల్లీలో వాయు కాలుష్యం పెరగడానికి గల మూలాలను మొదటగా గుర్తించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఆ తర్వాతే పరిష్కారాలను కనుగొనగలమని అభిప్రాయపడ్డారు. అంతకుముందు జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐగా ఉన్నప్పుడు ఆయనతో కూడిన ధర్మాసనం వాయు కాలుష్య సమస్యపై విచారణ చేపట్టింది. రాజధాని పరిసర ప్రాంతాలను ఉద్దేశించి ప్రస్తావించింది. పంజాబ్?, హరియాణా, రాజస్థాన్ ప్రభుత్వాలు కాలుష్యాన్ని తగ్గించడానికి నివారణ చర్యలు చేపట్టాలని, క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ విషయాలను కోర్టులు కూడా తప్పకుండా పర్యవేక్షించాలని పేర్కొంది. కాలుష్యాన్ని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించింది. శీతాకాలంలో ఉత్తరాది రాష్ట్రాల్లో గాలి నాణ్యతను మరింత దిగజార్చే కారకాల్లో ఒకటైన పంట వ్యర్థాలు తగలబెట్టడం అరికట్టాలని తెలిపింది. అయితే ఈ విషయంపై పంజాబ్?, హరియాణాల నుంచి నివేదికలను కూడా అప్పట్లో న్యాయస్థానం కోరింది. మరోవైపు వాయు కాలుష్య సమస్యపై శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధమైన, పౌర ఆధారిత హరిత వ్యూహాన్ని రూపొందించాలని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ దిల్లీ-ఎన్‌సీఆర్‌లోని రాష్ట్రాలను ఆదేశించారు. దిల్లీ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. పచ్చదనం పెంపు విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అటవీ భూమి, రక్షిత ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాలు, చిత్తడి నేలలు, క్షీణించిన అడవులు, నర్సరీల వంటి వాటిని పరిగణించాలని ఆదేశించారు.

## ఆధార్ కార్డు పౌరసత్వానికి గుర్తింపు కాదు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే.. వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? అని ప్రశ్నించింది. ఓటర్ల జాబితాలకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 'సర్' కసరత్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పౌరసత్వానికి ఆధార్ ప్రూఫ్ కాదని స్పష్టం చేసింది. 'ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే. రేషన్ కోసం ఆధార్ పొందిన వ్యక్తిని.. ఓటర్‌ను చేయాలా? విదేశాలకు చెందినవారు ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే.. వారికి కూడా ఓటు హక్కు కల్పించాలా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉందని తేల్చి చెప్పింది. కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందన్నారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.

## ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం దివ్యాంగులకూ అవసరమే!

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దివ్యాంగులను కించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది.ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణత (ఎస్ఎంఏ)తో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది.దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరు? అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

## మన హైదరాబాద్‌లో దేశంలోనే తొలి ప్రైవేట్ రాకెట్ తయారీ ఫ్యాక్టరీ

శుభాంశు శుక్లా అన్నారు. ఇటీవలే ఐఎస్ఎస్‌కు వెళ్లి తన అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఆయన హైదరాబాద్ రావిర్యాలలో నిర్వహించిన స్కైరూట్ ఏరోస్పేస్ "ఇన్ఫినిటీ క్యాంపస్" ప్రారంభోత్సవానికి అతిథిగా హాజరయ్యారు. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రాకెట్ ఫ్యాక్టరీ ఇది. దీన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శుక్లా భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ నుంచి ఐఎస్ఎస్ వ్యోమగామి వరకు సాగిన తన ప్రయాణం గురించి వివరించారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఆకాశమే హద్దుగా చెలరేగేందుకు భారత్‌లో అన్ని అవకాశాలున్నాయని అన్నారు. అందిన అవకాశాలను ఒడిసిపట్టుకుంటూ అంతరిక్ష ప్రయాణంలో మన దేశ వేగవంతమైన పురోగతిని ప్రోత్సహించే దిశగా యువత అడుగులు వేయాలన్నారు. ముఖ్యంగా "జెన్‌జడ్' గురించి మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించాలంటే నేటి యువతరం అంతరిక్ష యాత్రలో చురుకుగా పాల్గొనాలన్నారు

## తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం సమీక్ష

ఉపాధి లక్ష్యంగా అందరికీ సమాన అవకాశాలు, సమీకృత అభివృద్ధే లక్ష్యంగా రానున్న 22 ఏళ్లకు భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం చెప్పారు. వైద్యం, విద్య, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్‌తో పాటు వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు , స్టార్టప్, టూరిజం, ఎగుమతులు వంటి రంగాలు రానున్న రెండు దశాబ్దాల్లో ఆర్థిక వృద్ధికి కీలక రంగాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, సులభతర అనుమతులు గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు రాష్ట్రాన్ని పెట్టుబడిదారుల మొదటి గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయన్నారు. ఈ బలాలే పునాదిగా మరింత పెట్టుబడులను ఆకర్షించే విధంగా విజన్ డాక్యుమెంట్ ఉండాలని సీఎం సూచించారు. మూసీ పునరుజ్జీవం, హైదరాబాద్‌లో 2,959 చెరువులు, పార్కులు, అటవీ ప్రాంతాలను వాటి పూర్వ స్థితికి తీసుకురావడంతో పాటు.. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన రోడ్లు, సౌర విద్యుత్ వెలుగులతో విలేజ్ 2.0 లక్ష్యంతో పనిచేసేలా ప్రణాళిక చేసినట్లు అధికారులు వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు, హై-స్పీడ్ మొబిలిటీ కారిడార్లు, రీజినల్ రింగ్ రైల్, నాలుగు ఇండస్ట్రియల్ కారిడా ర్లు, 11 రేడియల్ రోడ్లు, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, కొత్తగూడెంలలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును డాక్యుమెంట్‌లో వివరించనున్నట్లు తెలిపారు.

## అబద్ధపు ప్రచారాలతో ఆరితేరిన కేటీఆర్

రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్ అంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారని.. కానీ ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. సర్పంచుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా చెప్పిందని సుప్రీం తీర్పును మంత్రి గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, దాని సిఫార్సు మేరకు మండలం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్ల నిర్ణయం జరిగిందన్నారు. ఆయా మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభాను బట్టి సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని తెలిపారు. అందుకే కొన్ని మండలాల్లో రిజర్వేషన్లు పెరిగినట్లుగా, మరికొన్ని మండలాల్లో తగ్గినట్లుగా పైకి కనిపిస్తున్నా, స్టేట్ యూనిట్‌గా చూస్తే ఎక్కడా రిజర్వేషన్లు తగ్గలేదని వెల్లడించారు. ఏ మండలంలో కూడా రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. రిజర్వేషన్ల ఖరారులో సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేశామని వివరించారు. సుప్రీం తీర్పును అపహాస్యం చేసినట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కుల గణన చేపట్టి పక్కాగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. కుల గణనలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం, బీసీ రిజర్వేషన్లపై సన్నాయి నొక్కులు నొక్కుతోందని వ్యాఖ్యలు చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని... అందుకోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేశామని.. జంతర్ మంతర్‌లో స్వయంగా సీఎం నేతృత్వంలో ధర్నా చేపట్టామని మంత్రి అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్‌ను విమర్శిస్తూ బీజేపీ బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు.

## పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి శ్రీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ... పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిస్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, మల్టీ జోన్ 2 అడిషనల్ డిజిపి డి.ఎస్. చౌహాన్, మల్టి జోన్ 1 ఐ.జి.పి. ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఏఐజీ రమణ కుమార్, లీగల్ అడ్వైజర్ ఇ. రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్రాన్ ఖాన్ క్షేమంగానే ఉన్నాడు

**మృతి వార్తలను ఖండించిన జైలు అధికారులు**

**ఇస్లామాబాద్(జనంసాక్షి):**పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ జైల్లోనే మృతి చెందారంటూ పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆ వార్తలను జైలు అధికారులు ఖండించారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని, మంచి భోజనం అందిస్తున్నామని ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. రావల్పిండి జైలు అధికారుల ప్రకటన ప్రకారం..'అడియాలా జైలు నుంచి ఇమ్రాన్‌ను తరలించారంటూ వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదు. ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు. వైద్య సహాయం అందుతుంది. ఆయన మృతి చెందారంటూ జరుగుతున్న ప్రచారం నిరాధారమైనవి' అని పేర్కొన్నారు.

**2015 గ్రూప్-2 ర్యాంకర్లపై సింగిల్ బెంచ్ ఉత్తర్వులు..**

## సస్పెండ్ చేసిన సీజే ధర్మాసనం

కనిపిస్తున్నపుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేనని తేల్చి చెప్పింది. 2019 అక్టోబరు 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని, చట్టవిరుద్ధమని వాటిని రద్దు చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులు, హైకోర్టు తీర్పునకు అనుగుణంగా తిరిగి మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని, ఈ ప్రక్రియను 8 వారాల్లో పూర్తి చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది.

## జీవో 46పై తెలంగాణ హైకోర్టులో వాదనలు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 46ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో 46ను జారీ చేసింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన కులసంఘాలు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషనర్ల తరఫున న్యాయవాది సుదర్శన్ వాదనలు వినిపించారు. అత్యవసర పిటిషన్ కింద విచారణ జరపాలని కోరారు. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. వాదనలు విన్న సీజే ధర్మాసనం శుక్రవారం విచారణ జరుపుతామని పేర్కొంది.

## పేలుడు ఘటనకు ఇప్పటివరకు బాధ్యులను గుర్తించలేదా?

**హైదరాబాద్(జనంసాక్షి):** సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనలో పోలీసుల దర్యాప్తు తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది సాధారణ ఘటన కాదని.. 54 మంది కార్మికులు చనిపోయారని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. "ఈ ప్రమాదంపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని చెప్పడం ఏంటి? 237 మంది సాక్షులను విచారించినా దర్యాప్తులో పురోగతి లేదా? పేలుడు ఘటనకు ఇప్పటివరకు బాధ్యులను గుర్తించలేదా? పేలుడుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి ఉండొచ్చు కదా? ఇంత పెద్ద ఘటన జరిగితే దర్యాప్తు అధికారిగా డీఎస్పీని నియమిస్తారా?" అని ప్రశ్నించారు. ఈ ఘటనపై దాఖలైన పిల్‌పై విచారణ సందర్భంగా సీజే ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. పోలీసుల దర్యాప్తుపై నివేదిక ఇవ్వాలని ఏఏజీని ఆదేశించారు. తదుపరి విచారణను వచ్చే నెల 9కి వాయిదా వేశారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

కార్యాలయంలో గురువారం దీక్షా దివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. నవంబరు 29.. చరిత్రను మలుపుతిప్పిన రోజన్నారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. రాష్ట్ర సాధనకు ఉద్యమగడ్డ అయిన సిద్దిపేటలో 1,531 రోజుల పాటు దీక్షలు కొనసాగటం చరిత్ర అన్నారు.

## ఆన్‌లైన్ కంటెంట్‌పై జవాబుదారి తప్పనిసరి

**- సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఆన్‌లైన్ కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్ ఎవరో ఒకరు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. వ్యక్తులు సొంతంగా ఛానళ్లు ప్రారంభించి.. ఆ తర్వాత బాధ్యతారాహిత్యంగా ఉండటం వింతగా ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు.ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారం గురించి ప్రశ్నించి ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అలహాబాదియా వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన కేసుపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. "ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశమే కాదు. సామాజిక మాధ్యమాల్లో యూజర్లు జనరేట్ చేస్తోన్న కంటెంట్‌లోని లోపాలు ఎత్తిచూపుతోంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అనేది ఓ అమూల్యమైన హక్కు. అయితే దాన్ని వక్రీకరించడం సరికాదు" అని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. "ఇది అసలు సమస్య. 'నేను సొంతంగా ఓ ఛానల్‌ను క్రియేట్ చేశాను. అందువల్ల ఎవరికీ జవాబుదారీగా ఉండను' అన్న సంకేతాలు వెళ్తున్నాయి. ఇది సరికాదు. ఆన్‌లైన్ కంటెంట్ విషయంలో ఎవరో ఒకరు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.

## ప్రజాస్వామ్య విలువల కోసం కలిసి పనిచేద్దాం



**హైదరాబాద్(జనంసాక్షి):**ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కలిసి పని చేద్దాం, యావత్ ప్రపంచం ప్రయోజనం పొందాలని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ప్రజా భవన్ లో జర్మనీ ప్రతినిధులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వివిధ దేశాల రాజకీయ పార్టీలను ఒకచోట చేర్చి పురోగమన ఆలోచనా దిశలో నడిపించే మీ కృషిని మేము ఎంతో అభినందిస్తున్నామని జర్మన్ డెలిగేట్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లోనూ, అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ రైట్ వింగ్ భావజాలం ప్రమాదకరంగా మారుతోందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలకు, వాటి విలువలకు ప్రమాదం కలిగిస్తుంది ఈ భావజాల వ్యాప్తి వల్ల ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.స్వేచ్ఛ న్యాయం ఐక్యత అనే సిద్ధాంతాలతో నడిచే సోషియల్ డెమోక్రటిక్ పార్టీ స్వతంత్ర సంస్థలా పని చేస్తూ ప్రపంచంలోని పలు రాజకీయ పార్టీలతో కలిసి ప్రోగ్రెసివ్ ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. సోషియల్ డెమోక్రటిక్ పార్టీకి 160 ఏళ్ల చరిత్ర చరిత్ర ఉందని తెలిసి ఆనందంగా ఉంది. మీ పార్టీలాగే మేము కూడా వందేళ్ల చరిత్ర కలిగిన అతిపెద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన వారసులం. ఈ దేశానికి స్వాతంత్రాన్ని తీసుకు రావడంతో పాటు దేశ నిర్మాణంలో అత్యంత కీలకంగా నిలిచిన పార్టీకి చెందిన వారమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీని మీరు కలవడం మాకు ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రోగ్రెసివ్ భావజాల వ్యాప్తికి కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీ మార్గ దర్శకత్వంలో ఇటీవల హైదరాబాదులో భారత్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించగలిగాము. అందులో 100కు పైగా దేశాలు పాల్గొని ప్రోగ్రెసివ్ ఆలోచనలు, పేదరిక నిర్మూలన వంటి అంశాలపై విస్తృత చర్చలు చేయడం జరిగిందని చెప్పారు. రైట్ వింగ్ భావజాలం వల్ల ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కల్గిస్తోంది, విద్వేశ భావం ప్రభలుతోంది అన్నారు. స్వేచ్ఛగా అభిప్రాయాల పంచకోవడం లేకుండా బలవతంగా వారి అభిప్రాయాలను, భావాలను ప్రజలపై రుద్దే ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతోంది. దీనివల్ల దేశంలోనే కాదు ప్రపంచమంతటా ఆందోళనలు, అస్థిరత పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య విలువలను నమ్మే వాళ్లందరికీ ఇది బాధాకర విషయమని అన్నారు. జర్మనీ గొప్ప చరిత్ర కలిగిన దేశం. ప్రత్యేకంగా మెటలర్జీ రంగంలో మీ నైపుణ్యం ప్రపంచ ప్రసిద్ధం. ఇది ఆర్థిక %-% రాజకీయ సంబంధాలకు ఒక బలమైన అనుసంధాన బంధం లాంటిది. ఇటువంటి సాంకేతికతలను, పారిశ్రామిక అభివృద్ధిని భారతం కూడా ఆహ్వానిస్తుంది. మా నాయకత్వం కూడా జర్మనీతో మరింత సహకారం పెంపొందించడానికి ఆసక్తి చూపుతోందని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, బలరామ్ నాయక్, సురేష్ షెట్కార్, జర్మనీకి చెందిన ఫ్రెడ్రిచ్ ఈబర్ట్ స్టిఫ్టింగ్ సంస్థకు చెందిన ప్రతినిధులు డాక్టర్ సబీనా, మిక్రో గ్యాంథర్, క్రిస్టోఫస్, మాండ్వి కులక్షేత్ర, అనురాగ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు. తదితరలు పాల్గొన్నారు.

# అసలు యుద్ధం 2028లో..

- **మళ్లీ గెలుస్తాం..కేసీఆర్‌ను సీఎం చేస్తాం**
- **రాజకీయాల్లో గెలుపోటములు సహజం: కేటీఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గౌరిసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు.సోషల్‌మీడియాలో చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

## కర్నాటకం

డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చేలా సీఎం వ్యాఖ్యలు ఉండడం గమనార్హం. 'వర్డ్ పవర్ ఈజ్ వరల్డ్ పవర్' అంటూ ఆయన గురువారం ఉదయం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. దానికి కౌంటర్‌గానే తాజాగా సిద్ధరామయ్య వ్యాఖ్యలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**'మాట' నిలబెట్టుకోవడం..**

నాయకత్వ మార్పుపై ఊహాగానాల వేళ.. డీకే శివకుమార్ పెట్టిన పోస్టు ఆసక్తిరంగా మారింది. మాట నిలబెట్టుకోవడం అనే అర్థం వచ్చేలా ఆయన ఎక్స్‌లో ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. దానిపై 'ఒక మాటకు ప్రపంచానికి ఉన్నంత బలం ఉంటుందనే సామెత ఉంది. అంటే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రపంచంలోనే అతిముఖ్యమైన శక్తుల్లో ఒకటి. అది న్యాయమూర్తి, భారత రాష్ట్రపతి, నేను, మీరు, ఎవరైనా.. ఇచ్చిన మాటను గౌరవించాలి' అని ఉంది. అధిష్ఠానాన్ని ఉద్దేశించే ఆయన ఈ పోస్టు పెట్టారంటూ నెట్టింట చర్చ జరుగుతుంది. కాగా.. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. త్వరలోనే అధిష్ఠానం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

**సిద్ధూ, డీకేలతో మాట్లాడతాం: ఖర్గే**

కర్ణాటక సీఎం వివాదంపై ఎట్టకేలకు కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించింది. త్వరలోనే ఈ ప్రతిష్ఠంభనకు ముగింపు పలకబోతున్నట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. త్వరలోనే పార్టీ అగ్రనేతలతో కలిసి సమావేశం నిర్వహిస్తామని ఆ మీటింగ్‌లో ఈ వివాదానికి ముగింపు పలుకుతామని ఖర్గే పేర్కొన్నారు. కర్ణాటకలో ప్రస్తుతం రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి పదవి కాపాడడం కోసం సిద్దరామయ్య, ఎలాగైనా సీఎం పదవి చేపట్టాలని డీకే శివకుమార్ ఇద్దరు నేతలు భీష్మించుకు కూర్చొన్నారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ ఇటీవల వ్యాఖ్యానించడంతో కేంద్రం ఆయనను సీఎం చేస్తానని హామీ ఇచ్చిందని దానికోసమే అలా మాట్లాడారని అంతా అనుకున్నారు. ఈ వరుస ఘటనలతో ఆ రాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారాయి.అయితే తాజాగా ఆ రాష్ట్ర వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ఆయన మాట్లాడుతూ "త్వరలోనే కర్ణాటకలో జరుగుతున్న వివాదానికి ముగింపు పలుకుతాం. ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇతర నాయకులతో కలిసి సమావేశం నిర్వహిస్తాం. ఆ మీటింగ్ కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీ.కే శివకుమార్‌ను కూడా పిలిచి వారితో చర్చిస్తాం" అని ఖర్గే తెలిపారు.ఇటీవల ఒక కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ మాటకున్న శక్తి ప్రపంచంలోనే అత్యంత గొప్పదని, వాగ్దానం నిలబెట్టుకోవడం అనేది అతిపెద్ద చర్య అని అన్నారు. దీంతో సీఎం పదవినుద్దేశించే తాను మాట్లాడారని చర్చ జరిగింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా 'అంతిమంగా నిర్ణయం తీసుకునేది హైకమాండ్‌ఈ గందరగోళానికి పూర్తి ముగింపు పలకడానికి, హైకమాండ్ నిర్ణయం తీసుకోవాలి అని అన్నారు

## డ్రగ్ నెట్‌వర్క్‌ను ధ్వంసం చేస్తున్న ఈగల్ టీమ్

మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది.

## బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను

**అమరావతి(జనంసాక్షి):**

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామ కరణం చేసినట్టు అధికారులు తెలి పారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గం టకు 15 కి.మీ వేగంతో తుపాను కదులుతోందని పేర్కొన్నారు. దిత్వా హ్ తుపాను ట్రింకోమలీ (శ్రీలం క)కి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది.

# పట్టుకోల్పోతున్న పటాన్‌చెరు

- తాజాగా జిహెచ్ఎంసీలో విలీనం అయినా మూడు మున్సిపాలిటీలు
- పటాన్ చెరువు నియోజకవర్గంలో మిలిగింది కేవలం 11 గ్రామపంచాయితీలే
- ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా మున్సిపాలిటిగా మార్చుతున్నరనే అభిప్రాయం

చాడ వేణుగోపాల్ రెడ్డి ( ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి)




పంచాయితీ ఎన్నికల వేళ సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గ రాజకీయాలు వినూత్నంగా కన్పిస్తున్నాయి. రాష్ట్ర రాజధానికి ఆనుకొని ఉన్న పటాన్ చెరువు నియోజకవర్గం పట్టణ, గ్రామీణ నేపద్యం కల్గిన ప్రాంతం. జిన్నారం ,గుమ్మడిదల మండలాలు పూర్తిగా గ్రామీణ వాతవరణంలో ఉంటే పటాన్ చెరు, అర్సీపూర్ , అమీన్ పూర్ ప్రాంతాలు పట్టణ జనాభాతో ఉంటాయి. ఒకవైపు గ్రామపంచాయితీ లు ,మరో వైపు మున్సిపాలిటీలు, ఇంకా జిహెచ్ఎంసి డివిజన్లు కల్గి ప్రత్యేకత రాజకీయ పరిస్థితులు కన్పిస్తాయి. హైద్రాబాద్ అనుకొని ఉండటంతో పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంగా ప్రసిద్ధి కెక్కింది. హైద్రాబాద్ నగర విస్తరణ కారణంగా పటాన్ చెరువు నియోజకవర్గం రియల్ స్టేట్ హబ్‌గా మారి పెద్ద ఎత్తున కొత్త కాలనీలు వెలిశాయి. దీంతో నాలుగున్నర లక్షలకు పైగా ఓటర్లు పటాన్ చెరువు నియోజకవర్గంలో ఉన్నారు. పెరుగుతున్న జనాభకు అనుగుణంగా పటాన్ చెరువు రాజకీయ ముఖ చిత్రం మారుతూ వస్తున్నది.

### పట్టణాలుగా మారిన శివారు పల్లెలు

2018 లో అమీన్ పూర్ , తెల్లపూర్ ,ఐడీఏ బొల్లారం జీపీ నుండి మున్సిపాలిటిగా మారాయి.వీటికి కేవలం ఒకసారి మాత్రతే ఎన్నికలు జరిగాయి. ప్రసుత్త కాంగ్రెస్ ప్రభుత్వం రింగురోడ్డు లోపల మున్సిపాలిటిలను జిహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకురావలని ఇటీవల కేబినెట్ నిర్ణయం తీసుకొవడంతో అమీన్ పూర్ ,తెల్లపూర్, ఐడీఏ బొల్లారం గ్రేటర్ పరిధిలో అధికారికంగా విలీనం అయ్యాయి. దీంతో మూడు మున్సిపాలిటిల పరిపాలన బల్దియా కిందకు రానుంది. సింగిల్ టర్మ్ పూర్తి చేసుకున్న ఈ మున్సిపాలిటిలు జిహెచ్ఎంసీ లో విలీనం కావడంపై భిన్నప్రాయలు వినబడుతున్నాయి. ఇప్పటికే ఉన్న ఆర్సీపూర్, పటాన్ చెరు, భారతి నగర్ డివిజన్ల కు తోడు కొత్త గా మరిన్ని డివిజన్లు రాబోతున్నాయి. అమీన్‌పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపాలిటిలో కొత్తగా వందలాది కాలనీలు వెలిశాయి. జిహెచ్ఎంసీ విలీనం తర్వాత అయినా తమ కాలనీలకు కనీస మౌలిక సదుపాయలు రోడ్లు , డ్రైనేజి ,పారిశుద్యం సమస్యలు పరిష్కారం అవుతయని అశలు పెట్టుకున్నారు మరికొందరు. తమ కాలనీల సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం సరైన నిధుల కేటాయింపుల జరుగుతయనే నమ్ముతున్నారు.

### కరుమరుగైన గ్రామపంచాయితీలు

పట్టణ విస్తరణ జరుతుందని కారణంగా పటాన్ చెరువు నియోజకవర్గంలో కొత్తగా ఇస్నాపూర్ , ఇంద్రేశం,జిన్నారం , గడ్డ పోతారం ,గుమ్మడిదల కొత్త మున్సిపాలిటిగా ఏర్పాటు చేశారు. ఈ కొత్త మున్సిపాలిటిల ఏర్పాటు సహేతుకంగా జరిగలేదనే పలు విమర్శలు వచ్చాయి. పూర్తిగా గ్రామీణ నేపద్యం ఉన్న ఐదు ,అరు పల్లెటూర్లను కలిపి అనవసరంగా ఒక మున్సిపాలిటిగా చేసారనే అభిప్రాయం ప్రజల్లో ఉన్నది. చాల గ్రామాల వారు మున్సిపాలిటి ఏర్పాటు నిర్ణయంకు వ్యతిరేకించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు పటాన్ చెరువు మండలంలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండేది. ప్రసుత్తం కేవలం మూడు గ్రామాలు మాత్రమే జీపీలుగా మిగిలిపోయి సంగారెడ్డి జిల్లాలోనే చిన్న మండలంగా పటాన్ చెరువు నిలిచింది. జిన్నారం మండలంలో మొదట 16 పంచాయతీలు ఉండేవి. 2018లో ఐడీఏ బొల్లారం మున్సిపాలిటీగా మారిన తర్వాత, 15 పంచాయతీలతో మండల పరిషత్ కొనసాగింది.కొన్ని నెలల క్రితం గడ్డపోతారాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి ఐదు గ్రామాలను అందులో విలీనం చేశారు. జిన్నారం మున్సిపాలిటి ఏర్పాటు తర్వాత మండలంలో అసలు గ్రామపంచాయితీ అనేది లేకుండా పోయింది. గుమ్మడిదల మండలంను జిన్నారం మండలం నుండి వేరుచేసి 12 గ్రామాలను కలిపి కొత్త మండలంను ఏర్పాటు చేశారు. అయితే గుమ్మడిదల ,బొంతపల్లి అన్నారం, దోమడుగు గ్రామాలను కలిపి గుమ్మడి దల మున్సిపాలిటిని ఇటీవల ఏర్పాటు చేశారు. దింతో గుమ్మడిదల మండలంలో మిగిలిన ఎనిమిది గ్రామపంచాయితీలకు ఎన్నికలు జరగబోతున్నాయి. బల్దియాలో విలీనం తర్వాత అమీన్‌పూర్, రామచంద్రాపూర్ మండలాలోని గ్రామపంచాయతీలు కనుమరుగైయ్యాయి.

పటాన్ చెరువు నియోజకవర్గ పరిధిలో గత పంచాయితీ ఎన్నికలప్పుడు 55 గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరిగితే ...ఈ సారి మాత్రం కేవలం 11 గ్రామపంచాయితీలకు జరుగుతున్నాయి. అమీన్ పూర్, ఆర్సీపూర్, జిన్నారం మండలాల పరిధిలో అసలు పంచాయితీలే లేకుండా పోయాయి. సర్పంచ్ ,వార్డు మెంబర్ అనేవారు ఈ మండలాల్లో ఇక కనిపించరు. ప్రసుత్తం మొదటి విడత లో నియోజకవర్గం మొత్తంలో పటాన్ చెరువు మండలం లో మూడు ,గుమ్మడి దల మండలంలో 8 గ్రామాలకు మాత్రమే ఎన్నికలు జరగబోతున్నాయి. పటాన్ చెరువు నియోజక వర్గంలో గ్రామపంచాయితీలు ,మున్సిపాలిటిలు, జిహెచ్ఎంసీ డివిజన్లతో సరికొత్త వినూత్న రాజకీయ పరిస్థితులు కన్పిస్తున్నాయి. మూడు విభిన్న పరిపాలన కేంద్రాలుగా పటాన్ చెరువు నిలుస్తుంది. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి పంచాయితీ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తమ సర్పంచ్ లను , వార్డు మెంబర్ల ఎన్నుకున్న ప్రజలు ..ఈ సారి మారిన పరిస్థితుల్లో ఈ దఫా పంచాయితీ ఎన్నికల్లో భాగస్వాములు కాలేకపోతున్నారు.

## కండక్టర్ బ్యాగులోంచి రూ.10 వేలు మాయం

- ఆర్టీసీ బస్సులో సంచలనం
- ప్రయాణికుల సోదా చేసిన పోలీసులు



**భైంసా, నవంబర్ 27 (జనంసాక్షి)** : భైంసా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కండక్టర్ బ్యాగులోని నగదు మాయమైన ఘటనతో ప్రయాణికుల్లో కలకలం రేగింది. వివరాల్లోకి వెళ్తేభైంసా నుంచి నిజామాబాద్ వెళ్ళి తిరుగుముఖం పట్టిన బస్సు నిజామాబాద్ బస్‌స్టాండ్‌లో 108 మంది ప్రయాణికులను ఎక్కించుకుంది. సారంగాపూర్ వద్ద టికెట్లు జారీ చేసేందుకు బస్సు ఆగిన సమయంలో కండక్టర్ శ్రీనివాస్ (815178) తన నగదు బ్యాగ్‌ను పరిశీలించగా, అందులో దాదాపు రూ.10,000 పైగా కనిపించకపోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యాడు. వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సూచన అందుకున్న పోలీసులు బస్సులోని ప్రయాణికులందరినీ సోదా చేసినా నగదు ఎవరి వద్దా దొరకలేదు. కండక్టర్ అజాగ్రత్త వల్లే ఈ ఘటన జరిగి ఉండొచ్చని కొందరు ప్రయాణికులు అభిప్రాయపడ్డారు. పోలీస్ విచారణ కొనసాగుతోంది.

## కాళోజీ హెల్త్ యూనివర్సిటీలో విద్యార్థినిపై అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగిక దాడి!

**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 27(జనంసాక్షి):** అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికంగా వేధిస్తున్నాడని యాజమాన్యానికి విద్యార్థిని ఫిర్యాదు చేసింది. పగబట్టి విద్యార్థిని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫెయిల్ చేయించాడు. వివరాల్లోకి వెళ్తే... కాళోజీ హెల్త్ యూనివర్సిటీలో పీజీ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థిని, అక్రమంగా పాస్ చేశారని అనేక విమర్శలు రావడంతో, ఈ ఘటనపై విచారణకు కమిటీ వేసిన వైద్యశాఖ అధికారులు విచారణ సమయంలో సంచలన విషయాలను కనుగొన్నట్లు కమిటీ సభ్యులు నివేదిక ఇచ్చారు.కాళోజీ హెల్త్ యూనివర్సిటీలో చదువుతున్న ఒక విద్యార్థినిపై అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగిక దాడికి పాల్పడ్డాడని, రాత్రి పూట అసభ్యకరంగా మెసేజ్లు చేసి వేధించేవాడని తమ విచారణలో కమిటీ గుర్తించింది.ఈ ఘటనపై విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు, సదరు అసిస్టెంట్ ప్రొఫెసర్ ను విధుల నుండి యూనివర్సిటీ యాజమాన్యం తొలగించింది. దీంతో విద్యార్థినిపై పగ పెంచుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్, జవాబు పత్రాలపై ఇంటూ మార్క్ వేసి, పరీక్షల్లో కావాలనే విద్యార్థినిని ఫెయిల్ చేయించాడని కమిటీకి యాజమాన్యం తెలిపింది.అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాశానని, ఫెయిల్ అయ్యే ప్రసక్తే లేదని, విద్యార్థిని విజ్ఞప్తి మేరకు ప్రత్యేక పరిస్థితుల్లో ఆమె ఆన్సర్ షీట్ మళ్లీ వాల్యుయేషన్ చేసి పాస్ చేశామని యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 27 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల కు సంబంధించి పోటీచేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ ల స్వీకరణ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలైన ఎల్కతుర్తి, దామెర, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో క్లస్టర్ల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఎల్కతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం (క్లస్టర్) నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎల్కతుర్తి, బావుపేట, ఆరెపల్లి గ్రామాలు, దామెర గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ నామినేషనన్ల స్వీకరణ కేంద్రం వద్ద దామెర, చింతలపల్లి, ఇందిరా నగర్ గ్రామాలు, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నామినేషన్ స్వీకరణ కేంద్రం వద్ద గోపాల్ పూర్, కోతుల నడుమ, శాంతి నగర్, వల్బాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఎలక్షన్ నోటీస్, ఓటర్ల జాబితా, హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసీ సీ నోడల్ ఆఫీసర్ ఆత్మారాం, జడ్పీ సీఈవో రవి, ఎల్కతుర్తి తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ రవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీ-పోల్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, నవంబర్ 27(జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సౌకర్యవంతంగా ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు రూపొందించిన టీ-పోల్ మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు పోలింగ్ కేంద్ర వివరాలు, ఓటర్ స్లిప్పు నమోదు సమాచారం సులభంగా తెలుసుకో గలుగుతారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటరు అవగాహన మరియు ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియాగించుకోవాలని అన్నారు. ఈ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించుకుని ఓటింగ్‌లో ప్రక్రియలో పాల్గొనాలని అయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే స్థానిక సంస్థల, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముగ్గురు పిల్లల అనర్హుల నిబంధన ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## కలిసికట్టుగా పనిచేసి సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలను, నాయకులను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టుకుని గెలిపించుకుని రావాలని పార్టీ శ్రేణులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి, చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, మాజీ మార్కెట్ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి, టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్, చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి పాల్గొన్నారు.

## మేడారం జాతర ఏర్పాట్లలో అలసత్వం వహించరాదు

- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్



**ములుగు బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి):** గురువారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మేడారం జాతర సమీక్ష సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ మాట్లాడుతూ రానున్న మేడారం మహా జాతర కు విచ్చేయనున్న భక్తుల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని,జాతర ఏర్పాట్లలో ఎటువంటి అలసత్వం వహించరాదని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పనులపై విస్తృతంగా చర్చించారు.ప్రతి అధికారి కూడా వారికి అప్పగించిన ప్రతి పనిని నిబద్ధతతో చేయాలని జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని దిశ నిర్దేశం చేశాడు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి శివ ఉపాధ్యాయ, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్,సిఎస్బి డిఎస్పి నందిరామ్,ములుగు డిఎస్పి రవీందర్,ములుగు జిల్లా సిఐలు,ఆర్ఐలు, ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఎంజీఎంలో ఫిర్యాదుల పెట్టే

**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 27(జనంసాక్షి):** వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించుట కొరకు ఫిర్యాదుల పెట్టేను ఏర్పాటు చేశారు. ఇంతకు ముందు కూడా ఈ ఫిర్యాదుల పెట్టే నామమాత్రంగా ఉండేది. కానీ ఇప్పుడు ఈ ఫిర్యాదుల పెట్టేను కలెక్టర్ సత్య శారద ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారు. రోగులు కానీ, ప్రజలు కానీ ఎవరైనా ఎంజీఎం లో ఏదైనా సమస్య ఎదురైతే ఆ సమస్య పై ఫిర్యాదు పెట్టెలో వివరిస్తారు.ఈ ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా పరిశీలిస్తారు అని కూడా పెట్టే పై రాసి పెట్టారు.ఈ క్రమంలో రోగులకు ఎదురవుతున్న సమస్యలు, అసౌకర్యం గురించి ఫిర్యాదులు అందాయి. అంతే కాకుండా ఎంజీఎం ఆసుపత్రి అధికారులు మరియు సిబ్బంది పై అవినీతి కి సంబంధించి ఫిర్యాదులు అందినట్లు సమాచారం.




## జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలులో ఉంది

- ప్రతి ఒక్కరు నిబంధనలకు లోబడి ఉండాలి
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు (నవంబర్ 1 నుండి 30 వరకు) అమలులో ఉంటాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించకూడదని, శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టకూడదన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్న నేపథ్యంలో ప్రజలు పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## గ్రామాల్లో వేడి పుట్టిస్తున్న 'క్యాంపు' రాజకీయాలు

- అభ్యర్థుల ఎంపికపై మల్లాగుల్లాలు
- నామినేషన్లకు ముందే మొక్కులు చెల్లిస్తున్న అభ్యర్థులు
- ఎక్కడ చూసినా ఎన్నికల సందడే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎక్కడ చూసినా ఎన్నికల సందడే కనిపిస్తుంది. కొన్ని చోట్ల నామినేషన్లకు ముందే అభ్యర్థులు మొక్కులు చెల్లిస్తున్నారు. మరికొన్ని చోట్ల అభ్యర్థుల ఎంపికకు మల్లాగుల్లాలు పడుతున్నారు. జిల్లాలో ముఖ్యంగా క్యాంపు రాజకీయాలు వేడి పుట్టిస్తున్నాయి. సర్పంచ్ అభ్యర్థి ఎంపిక కోసం ఆయా గ్రామాల్లో ఆయా పార్టీల శ్రేణులు గ్రామ శివారులలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. సర్పంచి బరిలో నిలబడే వ్యక్తులను ఒకచోటకు చేర్చి క్యాంపుల్లో చర్చిస్తున్నారు. ఒక పార్టీ నుండి ఒకరే అభ్యర్థి ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారు. ముందస్తుగా క్యాంపులు నిర్వహించి అందులో సర్పంచ్ అభ్యర్థులుగా నిలబడే వ్యక్తుల పేర్లను సేకరించి అందులో ముఖ్యమైన వారిని ఎంపిక చేస్తున్నారు. ఒక్కో గ్రామపంచాయతీలో నాలుగు నుండి 7 వరకు అభ్యర్థులను ఎంపిక చేసి పార్టీ నియోజకవర్గ, జిల్లాస్థాయి నేతలకు నివేదిస్తున్నారు. పార్టీలోని జిల్లా, నియోజకవర్గ నేతలు వారి నుండి ఒకరిని ఎంపిక చేసి వారికే మద్దతు ఉండేలా చర్యలు చేపడుతున్నారు.

### పగడ్బందీగా క్యాంపు రాజకీయాలు

వివిధ గ్రామాల్లో క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయి. అభ్యర్థుల ఎంపిక కోసం చోటామోటా లీడర్లు గ్రామ శివారులలో క్యాంపులు నిర్వహిస్తూ అభ్యర్థుల పేర్లను సేకరిస్తున్నారు. మొదటి విడత నామినేషన్ ప్రారంభం కావడంతో ఆయా పార్టీల నేతలు అభ్యర్థుల ఎంపికపై మల్ల గుల్లాలు పడుతున్నారు. ఒక్కో గ్రామం నుండి ముఖ్యమైన అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు ఇందులో ఒకరిని ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం పరశురాంపల్లికి చెందిన ముఖ్య నాయకులు గురువారం గ్రామ శివారులోని మామిడి తోటలో ప్రత్యేకంగా క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఏడుగురిని ఎంపిక చేసినట్లు తెలిసింది. అధికార పార్టీకి చెందిన నేతలు ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించి గెలుపు గుర్రాల కోసం తీవ్రంగా అన్వేషణ కొనసాగిస్తున్నారు. ఎలాగైనా తమ పార్టీ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించి, తమసత్తాను చూపించాలనే పట్టుదలతో అధికార పార్టీ నేతలు ఉవ్విళ్లూరుతున్నారు.

### నామినేషన్లకు ముందు ఆలయంలో మొక్కులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నాలుగు మండలాల్లో గురువారం నామినేషన్లు షురూ అయ్యాయి. ఈ మేరకు కొంతమంది అభ్యర్థులు నామినేషన్లకు ముందే సమీప ఆలయాల్లోకి వెళ్లి మొక్కులు చెల్లిస్తున్నారు. ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొందాలని ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలని కోరుకుంటూ దేవాలయాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని గణపురం మండలం గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా ఊడిగె అరుణ్ నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకుని పరశురాంపల్లిలో నామినేషన్ వేయడానికి ముందే స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో మొక్కులు చెల్లించారు. ఎలాగైనా సర్పంచిగా గెలిచి ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కాలని కోరుకున్నారు. అనంతరం పరశు రాంపల్లిలో గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఎక్కడ లేని విధంగా గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి ముందస్తుగా దేవాలయాలను సందర్శించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

### ఎక్కడ చూసినా ఎన్నికల ముచ్చట్లే

సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎన్నికల ముచ్చట్లే కనిపిస్తున్నాయి. మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులుగా ఎవరు నిలబడుతున్నారు.. ఎవరు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారు.. వార్డు సభ్యులు ఎవరు? ఏ పార్టీ నుండి ఎవరు నామినేషన్ వేస్తున్నారు.. తదితర విషయాలపై ఆయా గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో మహిళలు గుంపులు గుంపులుగా చెట్ల నీడన కూర్చుండి ఎన్నికలపై చర్చించుకోవడం కనిపిస్తోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ రావడంతో ఆయా గ్రామాలన్నీ ముచ్చట్లతో సందడిగా మారాయి.

### పగడ్బందీగా పనుల వసూళ్లు

ఎన్నికల వేళ పంచాయతీ సిబ్బంది పగడ్బందీగా పన్నుల వసూళ్లు చేస్తున్నారు. సర్పంచులుగా, వార్డు సభ్యులుగా నామినేషన్ వేయాలంటే గ్రామపంచాయతీకి బాకీ ఉన్న పూర్తి పన్నులు చెల్లించాల్సిందే. ఈ మేరకు ఆయా గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది ముక్కు పిండి అభ్యర్థుల వద్ద పన్నులు వసూలు చేస్తున్నారు. ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని అభ్యర్థులు కూడా పన్నులు చెల్లించేందుకు సుముఖంగా ఉన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సిబ్బంది ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేసి నామినేషన్ వేసే అభ్యర్థుల వద్ద బాకీ ఉన్న పన్నులను వసూలు చేయడం గమనార్హం.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
28 నవంబర్ 2025

# నూతన సంస్కృతిని నిర్మించిన నక్సలైట్లు



ఎక్కడికి వెళితే అక్కడ నక్సలైట్లతో కుల మతాల కతీత మైన సంస్కృతి అనుబంధాలు వెల్లి విరిసాయి. అన్నలు అక్కలు అనే పదాలు బాగా పాపులర్ అయ్యాయి. అనిన అక్క అనే పిలుపులు మనుషుల మధ్య కుల మత అంతరాలు తొలగించాయి. కామ్రేడ్ అనే పదం కన్నా అన్నా అక్కా అనే పదాలు ఎంతో తీయనైనవి. ఆత్మీయమైనవి. ఆ ఆత్మీయతలో అందరూ తడిసినముద్దయి పోవాల్సిందే. కుల మత ప్రసక్తి లేని, కట్న కానుకల ప్రసక్తి లేని వేల పెళ్లిల్లు జరిగాయి. ఏ ఖర్చు లేని స్టేజీ మ్యారేజీలు జరిగాయి.

మంచి విత్తనాలు తెచ్చి పంట దిగుమతి పెంచారు. మందుల కిట్ తో ఎప్పటికప్పుడు వైద్యం అందించారు. కొన్ని చోట్ల ఇద్దరు ముగ్గురిని పెండ్లి చేసి కొని భర్త రికామీ గా వారిని పీడిస్తుంటే వారికి దండన విధించడంతో తండోప తండాలుగా మహిళలు అన్నలను అక్కలను ఆదరించారు. ఆరోగ్య సూత్రాలు చెప్పారు. మంచి వంటలు నేర్పారు.; వారి ఆట పాటల్లో పాల్గొన్నారు. నెల సరి ముట్ట పట్లవుండే మూఢ విశ్వాసాలను తొలగించారు. ముట్టు అయినపుడు ఇంట్లో రాకుండా బయట వుంచడం వల్ల ఆరోగ్యం ఎలా దెబ్బ దింటుందో చెప్పారు. ముట్టు గుడ్డలను ఎంత పరిశుభ్రంగా వుంచుకోవాలో చెప్పారు. వ్యాపారుల మోసాలను అరికట్టారు. తూకంలో తేడాలను అరికట్టారు. మంచి ధర ఇప్పించారు. అలా జీవితంలో భాగమై పోయిన అన్నలను అక్కలను ప్రాణాలకు తెగించి కాపాడుకున్నారు. ఆది వాసులకు ప్రభుత్వమంటే తెలియదు. వారంతా పీడించే వారే. వారికి ప్రభుత్వం అంటే అన్నలు అక్కలు , దళాలు మాత్రమే! ఎక్కడో పుట్టి తమ బాగు కోసం వచ్చిన అన్నలను అక్కలను కడుపు లో దాచుకున్నారు. తమకున్న దాంట్లో ఇంత పెట్టారు. బీడీ ఆకు తెంపే కూలీలు, వెదురు నరికే కూలీలు పెంచే ఉద్యమాలు చేసి వారి జీవన ప్రమాణాలు చైతన్యం పెంచారు.

అడవుల్లోకి వెళ్లి ఆదివాసుల భాష సంస్కృతి నేర్చుకొని సాహు, మల్లోజుల వేణుగోపాల్ కథలు వవలలు వ్యాసాలు రాసారు|ఆ ఉద్యమ క్రమాన్ని చిత్రిస్తూ బిఎస్ రాములు అడవిలో వెన్నెల1, అడవిలో వెన్నెల -2 తదితర కథలు రాసారు. . మల్లోజుల వేణు అడవులో అన్నలు( సరిహద్దు), రాగో నవలలు రాసారు. రాగో నవల కేంద్రంగా చాలా చర్చ జరిగింది.

### మావోయిస్టు పార్టీ ఏర్పాటు

కాల క్రమంలో ఉత్తరాదిలో ఎదిగి వస్తున్న విప్లవ పార్టీల తో కలిసి తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఒరిస్సా బస్తర్, యంపిబీయుపి , బిహార్, జారండ్, బెంగాల్, నేపాల్ సరిహద్దుల దాకా కారిడార్ నిర్మించాలనుకున్నారు. అందు లో భాగంగా అనేక చర్చల అనంతరం పీపుల్స్ వార్, యంసిసి , పార్టీ యునిటీ సెంటర్ పార్టీలు కలిసి 2004 లో మావోయిస్టు పార్టీగా మా రాయి. అలా బెంగాల్‌లో టాటానానో కార్ల కోసం లాక్కున్న ప్రభుత్వానికి వ్యతిరేకం గా బెంగాల్ లో మల్లోజుల కోటేశ్వరరావు ఉద్యమాలు నడిపాడు. ఆ ఉద్యమాలకు మద్దతు ఇచ్చి మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక కిషన్ జీని( మల్లోజుల కోటేశ్వర రావు ను హత్య చేసింది.

### దండకారణ్యం

దేశమంతటా కేంద్రం, బిజేపీ ప్రభుత్వాలు తీవ్ర నిర్బందాలు కొనసాగించా యి. దండకారణ్యం గెరిల్లా జోన్గా, విముక్త ప్రాంతంగా మార్చుకోవాల నుకున్నారు. అలా అబూజ్ మడ్, బస్తర్ , కర్రి గుట్టలువిముక్త ప్రాంతంగా పరిపాలించడాన్ని జనతన సర్కార్ అనే వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నారు. 16 వేల సైన్యం తయారైంది. క్రమంగా తగ్గి, చంపబడి, వందలకు కుదించుక పోయింది. పార్టీలో అంతర్మదనంలో 1977లో సాయుధ పోరాట విరమణ చేసి 1984 దాకా అన్ని రంగాల్లో ఉద్యమాలు చేసినట్టు తిరిగి ప్రారంభించాలి అనే అవగాహనతో లొంగిపోవడం మొదలైంది. లొంగి పోవడానికి సంప్రదిస్తే మంతిదని నమ్మించి హింసించి చంపి ఎన్ కౌంటర్ కథనాలు అల్లారు. ప్రభుత్వ యంత్రాంగం పార్టీ నాయకుల మధ్య విభేదాలని తీవ్రంగా ప్రచారం చేసింది.

1981 ఎప్రిల్ 20 న ఇంద్ర వెల్లిలో వేలాది ఆదివాసులు సభ పెట్టుకున్నారు. దానిపై టంగుటూరు అంజయ్య ప్రభుత్వం కాల్పులు జరిపి13 మందిని (అనదుకారికంగా 60 మంది అని లెక్క) చంపారు. ఆ తరువాత సాత్నాల పోరాటం సాగింది. అదే కాలం లో సింగరేణి బొగ్గనుల్లో సికాస నాయకత్వంలో పెద్ద ఎత్తునసమ్మె 60 రోజుల ప్నా జరిగింది. వందల రైల్లు బొగ్గు విద్యుత్ అందక రద్దయ్యాయి.

### వెంట వెంట ఉద్యమ సాహిత్యం

సికాస ఉద్యమాలపై బొగ్గు పొరల్లో కథల సంపుటి 1983లో వెలువడింది. అడవిలో ఉద్యమాల గురించి 1984 లో అడవిలో వెన్నెల కథల సంపటి వెలువడింది. ఈ రెండు పుస్తకాలను బి ఎస్ రాములు కరీం నగర్ బుక్ ట్రస్టు పేరిట ప్రచురించారు. ఇతర మిత్రుల సహకారం ఎంతో వుంది.

### అఖిల భారత పర్యటనలో...

1985 లో వరవరరావు గదిదర్ బి ఎస్ రాములు సంజీవ్ తదితరులు కలిసి పలు సంస్థల తరఫున అఖిల భారత పర్యటన చేసారు. ఆ పర్యటనలో కలిగిన అనుభవాలను , అడవిలో వెన్నెల ఫేరిట బి ఎస్ రాములు సొంత కథల సంపుటి వెలువరించారు. అందులో 2011 లో 100 పేజీల ముందుమాటతో ఉద్యమాన్ని సమీక్షించారు. అఖిల భారత పర్యటన అనుభవాలను అనేక నక్సలైట్ పార్టీల అవగాహనలను , చర్చలను పొందు పరిచారు. అధికారం లోకి రావడానికి గాని, పిరజలకు సేవ చేయడానికు గాని సాయుధ పోరాటాలు అక్కర లేదని భావించారు.

### సాయుధ పోరాటాలు అక్కర తీరింది


వ అలా సాయుధ పోరాటాలే అవసరమనుకుంటే సముద్ర తీరం వెంట ఉద్యమాలు నిర్మించాల్సి లుండిందని; అభిప్రాయ పడ్డారు. 1948 తెలంగా ఉద్య కాలంలో స్టాలిన్ ను కలిసి నపుడు మరో దేశం సరిహద్దులు గాని సముద్ర తీర ప్రాంతం గాని లేని బలమైన భారత ప్రభుత్వ మద్య భాగంలో ఉద్యమం ఎలా? ఏ రక్షణ లేదు. ఏ దేశమైనా సహకరించడానికి సముద్ర తీరం లేదు. వంటనే పోరాటం విరమించండి. లేకపోతే వేలాది మంది చచ్చి పాతారు అని హెచ్చరించి పంపారు. అపుడే పనికి రాని వ్యూహంలో కొండపలిలి సీతారామయ్య దండకారణ్యం పేరిట ఇరికించారు. మిలటరీ పరంగా చాలా పెద్ద పొరపాటు. సిద్దాంత పరంగా చూస్తే వేలాది మంది ఉద్యమ కారుల చావులకు చారు మజుందార్, కొండపల్లి సీతారామయ్య గారల అవగాహన లేని వ్యూహం ఎత్తుగడలే కారణం. బస్తర్ లో కాకతీయ చక్రవర్తి పిరతాప రుద్రుడి వారసులు ఆయన పట్టు బడిడాక బస్తర్ వెలిలి పరిపాలించారని ఆ రాజుల గురించి నమస్తే తెలంగాణా సీరియల్ గా ప్రచురించారు. ఈ సంక్షోభ సంఘర్షణ కాలంలో ీరెక్కడ వున్నారో ఏం చేస్తున్నారో తెలియరావడం లేదు. అక్కడి ఎంపీలు, ఎమ్మెలేలు ఏం చేస్తున్నారో!!!

మావోయిస్టు పార్టీ లో విభేదాలకు కారణం వారికున్న అనుభవాలు, గడిచి వచ్చిన దశల పట్ల ఏర్పడిన అభిప్రాయాలే తప్ప అవి వ్యక్తిగత స్వార్థాలకు సంబంధించినవే!వారు ప్రజా పోరాటంలో చని పోయినందుకు కాదు... వారు ప్రజల కోసం సర్వం చేసి ముందుకు సాగిపుడే ఆదర్శనీయులు... త్యాగశీలురు. మహనీయులు. అభిప్రాయాలు ఏవైనా వారు నూత సమాజ నిర్మాణం కోసం బాట వేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేసిన మహోన్నత మానవులు. వారి కృషిని ; ఆరెసెస్ వలె ప్రలందరి మధ్య శాంతియుతంగా సంస్కృతి , భావ జాలం మార్చుకుంటూ వారి సమస్యల్లో తోడై సాగితే ఆరెసెస్ బీజేపీ తదితర శక్తులు గాలు తూర్పార బట్టినట్టు తప్పులు తుక్కంతా ఎగిరి పోయి వారు కూడా ద్వేష రహిత మానవీయ సంస్కృతి నిర్మాణానికి మలపు తిరుగుతారు.



బి.ఎస్. రాములు,
సామాజిక తత్వవేత్త,
తెలంగాణ తొలి బీసీ
కమిషన్ చైర్మన్

# రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి



**రాజ్యాంగం... పాఠశాల బెంచీ నుంచి ప్రతి ఇంటి గోడ వరకు!**
**కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం కంపల్సరీ సబ్జెక్ట్ కావాలి**
**75 ఏళ్ల అమృతోత్సవంలోనూ ప్రజలకు రాజ్యాంగం 'బ్రహ్మపదార్థం'**
**ఆధార్ ఇస్తున్నట్టు ప్రతి పౌరుడికి రాజ్యాంగం ఉచితంగా పంచాలి**
**ప్రతి ఇంటా జాతీయ జెండాతో పాటు రాజ్యాంగం ఎగరాలి**

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 1950 జనవరి 26 నుంచి 2025 వరకు పూర్తి 75 సంవత్సరాలు దాటింది. ఈ అమృతోత్సవ కాలంలో దేశమంతటా లక్షలాది కార్యక్రమాలు, రాజ్యాంగ పీఠిక పఠనం, డాక్టర్ బాబూసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు, జాతీయ జెండాలు ఎగురవేయడం జరిగింది. కానీ ఒక్క క్షణం ఆగి ఆలోచిద్దాం %-% ఈ 75 ఏళ్లలో రాజ్యాంగం గురించి సామాన్య భారతీయుడికి ఎంత తెలుసు? జవాబు బాధాకరంగా ఉంది. చాలా మందికి "అంబేద్కర్ రాసిన గొప్ప పుస్తకం" అనే స్థాయిలోనే పరిజ్ఞానం ఆగిపోతోంది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, మార్గదర్శక సూత్రాలు, కేంద్ర-రాష్ట్ర అధికార విభజన, ఎన్నికల విధానం, రాష్ట్రపతి-గవర్నర్ నియామకాలు, సుప్రీం కోర్టు-హైకోర్టు న్యాయమూర్తుల నియామకం, రిజర్వేషన్లు, ప్రాథమిక బాధ్యతలు - ఏ అంశం తీసుకున్నా సగటు పౌరుడికి స్పష్టత లేదు. ఇది దేశ చరిత్రలోనే అతి పెద్ద వైఫల్యం, దాదాపు అపరాధ స్థాయి నిర్లక్ష్యం.

### పాఠశాల నుంచే రాజ్యాంగ బోధన తప్పనిసరి - ఇప్పుడే!

కేంద్ర ప్రభుత్వం 2020లో ప్రకటించిన నూతన విద్యా విధానంలో స్పష్టంగా రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యతలు, ప్రజాస్వామ్య ఆచరణలను పిల్లలకు నేర్పాలని చెప్పింది. కానీ ఇప్పటివరకు అది కేవలం కాగితంపైనే ఉంది. ఇక కాలం ఆలస్యం చేయడానికి లేదు. ప్రాథమిక తరగతి నుంచి పీజీ వరకు రాజ్యాంగాన్ని కంపల్సరీ పాఠ్యాంశంగా చేర్చాలి. ప్రభుత్వ, ప్రైవేట్, ఏదైనా విద్యా సంస్థ అయినా మినహాయింపు ఉండకూడదు. ఐదో తరగతి పిల్లవాడు "ప్రాథమిక హక్కులు ఏమిటి?" అని చెప్పగలగాలి. ఎనిమిదో తరగతి విద్యార్థి "సమానత్వ హక్కు ఎలా ఉల్లంఘన అవుతుంది?" అని ఉదాహరణ లతో వివరించగలగాలి. పదో తరగతి విద్యార్థి "కేంద్ర-రాష్ట్ర జాబితాలు, ఉమ్మడి జాబితా" గురించి చర్చించగలగాలి. ఇంటర్మీడియెట్ విద్యార్థి "సుప్రీం కోర్టు న్యాయమూర్తుల నియామకం ఎలా జరుగుతుంది?" అని కోలీ జియం విధానాన్ని వివరించగలగాలి. డిగ్రీ విద్యార్థి "ఆర్టికల్ 370, 371" గురించి చరిత్రతో సహా చెప్పగలగాలి. ఇదే నిజమైన ప్రజాస్వామ్య విద్య.

### ప్రతి ఇంటికీ రాజ్యాంగం కానుకగా ఇవ్వాలి

ఆధార్ కార్డు ఇవ్వడం ద్వారా ప్రతి పౌరుడికి గుర్తింపు ఇచ్చినట్టు, రాజ్యాంగం ఇవ్వడం ద్వారా ప్రతి పౌరుడికి పౌర హోదా గురించి అవగాహన ఇవ్వాలి. రోడ్డు పక్కన భగవద్గీత, బైబిల్, కురాన్ ఉచితంగా పంచుతున్నట్టు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళ్, బంగ్లా, మరాఠీ - అన్ని ప్రాంతీయ భాషల్లో రాజ్యాంగం సరళ వ్యాఖ్యానంతో ప్రింట్ చేసి పంచాలి. ప్రతి గ్రామంలో రాజ్యాంగ చైతన్య సదస్సులు, నాటికలు, బొమ్మలాటలు, బుర్రకథలు, హరికథలు, జానపద గీతాలు, సామాజిక మాధ్యమాల్లో షార్ట్ వీడియోలు, రిల్స్, పాడ్‌కాస్ట్‌లు - ఇలా అన్ని మార్గాల్లో రాజ్యాంగ సందేశాన్ని అందరిదాకా చేర్చాలి. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగిరినట్టు రాజ్యాంగం కూడా గోడ మీద ఉండాలి.

### రాజ్యాంగం మీద దాడులను అరికట్టాలి

ఇటీవల "రాజ్యాంగాన్ని మార్చాలి, రద్దు చేయాలి, రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు ఇవ్వడం తప్పు" అనే మాటలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం, సర్వసత్తాక ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం అనే ఆశయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిదీ. రాజ్యాంగం గురించి తెలిసిన ప్రజానీకమే పాలకుల్ని ప్రశ్నిస్తుంది, లెక్క చెప్పేలా చేస్తుంది. అందుకే కొందరికి రాజ్యాంగ అవగాహన ఉన్న ప్రజలంటే భయం. రాజ్యాంగాన్ని "బ్రహ్మపదార్థం"గా మిగిల్చడమే వారి వ్యూహం. ఆ వ్యూహాన్ని ఛేదించాలంటే రాజ్యాంగ జ్ఞానాన్ని సామాన్యుడి నాలిక చివరికి తీసుకురావాలి.

### రాజకీయ పార్టీలు ముందుండాలి

రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలకు రాజ్యాంగ శిక్షణ తరగతులు నిర్వహించాలి. టికెట్ ఆశించే అభ్యర్థులకు "రాజ్యాంగ పరిజ్ఞానం ఉందా?" అనే ప్రశ్న తప్పనిసరి అర్హతగా చేయాలి. రాజ్యాంగం గురించి తెలియని వ్యక్తి శాసనసభ్యుడు, ఎంపీ అవుతున్నప్పుడు ఆ చట్టాలను రక్షించడం ఎలా సాధ్యం? ప్రజలు పాలకుల్ని ప్రశ్నించడం మొదలుపెడితేనే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుంది.

### విద్యార్థి సంఘాల ఎన్నికలు - మొదటి అడుగు

పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. ఆ ఎన్నికల ద్వారానే పిల్లలు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో, ఓటు విలువ అంటే ఏమిటో, మానిఫెస్టో ఏమిటో, ఎన్నికల నీతి ఏమిటో నేర్చుకుంటారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వం), 15 (వివక్ష నిషేధం), 19 (స్వేచ్ఛ), 21 (జీవించే హక్కు), 32 (రాజ్యాంగ పరిరక్షణ), 370, 371, 356 - ఇలా ముఖ్యమైన ఆర్టికల్స్‌ను పిల్లలు గుండురొట్టి చెప్పగలగాలి.

### కుటుంబం యూనిట్‌గా రాజ్యాంగ అవగాహన

కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని తల్లిదండ్రులు పిల్లలకు రాజ్యాంగం గురించి చెప్పాలి. రాత్రి భోజనం తర్వాత కుటుంబ సభలో ఒక ఆర్టికల్ చదివి చర్చించాలి. అదే రోజు ఏదైనా వార్తలో రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందా అని పిల్లలతో చర్చించాలి. ఇది ఒక తరం నుంచి మరో తరానికి రాజ్యాంగ జ్ఞానం వారసత్వంగా సాగిపోతుంది.

### రాజ్యాంగం అంటే జీవన విధానం

రాజ్యాంగం కేవలం న్యాయశాస్త్ర విద్యార్థుల పుస్తకం కాదు. అది ప్రతి భారతీయుడి జీవన విధానం. దాన్ని పాఠశాల బెంచీ మీద నుంచి ప్రతి ఇంటి గోడ వరకు తీసుకెళ్తేనే రేపటి భారత్ నిజమైన ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తుంది. ఇది ఇప్పుడే చేయాల్సిన సంస్కరణ. రేపు చేస్తామని వాయిదా వేస్తే రాజ్యాంగం మరో 75 ఏళ్లు "బ్రహ్మపదార్థం"గానే మిగిలిపోతుంది. ఇది కేవలం విద్యా సంస్కరణ కాదు, దేశ భవిష్యత్తు కోసం చేపట్టాల్సిన జాతీయ కర్తవ్యం.



నేదునూరి కనకయ్య
మాజీ కరస్పాండెంట్,
జస్టిస్ కుమారయ్య లా కాలేజీ, కరీంనగర్
రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం,
నాష్విల్, టేనస్సీ, అమెరికా
(9440245771)

**సుడులదారులు**

నీతి పాలన
అందరి అభిమతం
ఆశల తోట
కథాభూషణం

సత్యహరిశ్చంద్రుడు
నిత్యస్మరణం
న్యాయ పాలన
గంతలు లేని రాజ్యం
ధర్మసతాకం

చెమట కష్టం
పొట్టకూటికి యుద్ధం
నిజసంపద



రేడియమ్
9291527757

# నేటికీ గుర్తింపునకు నోచుకోని ఉద్యమ జర్నలిస్టులు

**కెసిఆర్ దీక్షా దివస్‌లో అప్పటి కరీంనగర్ జర్నలిస్టుల పాత్ర**
**నేటితో 16 ఏండ్లు పూర్తి ..**


తెలంగాణ మలి దశ ఉద్యమానికి బీజం పడిన రోజది. రాష్ట్ర సాధన దిశను మార్చిన రోజది. పోలీసుల ఎత్తులు, ఉద్యమకారుల పైఎత్తులకు సాక్ష్యంగా నిలిచిన రోజది. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో'.. 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో' అని తెలంగాణ నినదించిన రోజది.

నవంబర్ 29. 2009 తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు మర్చిపోలేని రోజు. ఓ ఉద్యమ అపూర్వ ఘట్టం, తెలంగాణ సాధనకు ఆవిష్కృతమైన రోజు. ఆ సమయంలో నేను కరీంనగర్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధిగా పనిచేస్తున్నాను. కేసీఆర్ అరెస్టును అల్గునుర్ చౌరస్తాలో ప్రత్యక్షంగా చూసిన అప్పటి కరీంనగర్ జర్నలిస్టులలో నేను ఒక్కణ్ణి. పోలీసులకు వచ్చిన కొత్త ప్లాస్టిక్ కర్రల లాఠీ దెబ్బలు తగిలిన కెమేరమెన్లు, రిపోర్టర్లలో నేను ఒక్కన్ని. ఉమ్మడి రాష్టంలో కేసీఆర్ అరెస్టు, అతని దీక్ష దేశంలో చర్చ లేపడంతో పాటు తెలంగాణ ప్రకటనకు నాంది పడిన రోజు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 28న హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు చేరుకున్నారు. కేసీఆర్ ఆమరణదీక్షకు కూర్చోకముందే ఆయన్ను అరెస్టు చేయాలని ఉమ్మడి పాలకులు వ్యూహంతో ఉన్నారు. ముందురోజు రాత్రే ఈ ప్లాన్‌ను అమలు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయాన్ని ముందే తెలుసుకున్న టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ శ్రేణులు, తెలంగాణ ఉద్యమకారులు నవంబర్ 28 అర్ధరాత్రి నుంచే పార్టీ శ్రేణులు, ఉద్యమకారులు కరీంనగర్‌కు బారులుతీరారు.

హైదరాబాద్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన కేసీఆర్ కరీంనగర్‌కు బయలుదేరారు. అదే రోజు అరెస్ట్ చేసేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా వేలాది మంది కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని కేసీఆర్ ఇంటికి చేరుకున్నారు. సిద్దిపేట దీక్షకు వెళ్లకుండా అడ్డుకునేందుకు ఉత్తర తెలంగాణ టీఆరెస్ కార్యాలయానికి భారీగా సీఆర్‌పీఎఫ్, రిజర్వ్‌ఫోర్స్, గ్రేహౌండ్స్ పోలీసులు చేరుకున్నారు. పోలీసు ఉన్నతాధికారులు కరీంనగర్ లోనే ఉండి పరిస్థితులు సమీక్షిస్తూ కేసీఆర్ అరెస్టుకు సిద్ధం అయ్యారు. అప్పుడు కరీంనగర్ లో పనిచేస్తున్న ప్రధాన ఛానళ్లు, పత్రికల జర్నలిస్టులు అందరూ అక్కడే ఉండి ఎప్పటికప్పుడు వార్తల కవరేజ్ చేస్తున్నారు. హైదరాబాద్, ఢిల్లీ నుంచి కూడా మీడియా ప్రతినిధులు కవరేజ్ కోసం అక్కడికే వచ్చారు.

ఆ రోజు రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము వరకు పోలీసులు కేసీఆర్ ఇంటిని చుట్టు వలయంగా ఉండగా ఇదే తరహాలో ఉద్యమకారుల కేసీఆర్ ఇంటికి రక్షణ కవచంగా నిలిచింది. కేసీఆర్ ఇంటికి చేరుకున్న బలగాలు లోపలికి చొరబడేందుకు ప్రయత్నించాయి. 'ఇంట్లోకి వస్తే ఆత్మాహుతి చేసుకుంటాం' అని తెగేసి చెప్పటంతో పోలీసులు వెనక్కి తగ్గారు. కేసీఆర్‌ను అప్పటి ఎస్పీ శివశంకర్ రెడ్డి కలిశారు.ఆయనకు దీక్షకు వెల్లుతామని కేసీఆర్ చెప్పారు. ఆ రాత్రి నాతో సహ రిపోర్టర్లు అందరు నిద్ర లేని రాత్రిని గడిపారు. ఏ రాత్రి అయిన అరెస్ట్ చేస్తారనే ప్రచారం ఉండటంతో తీగలగుట్టపల్లి కార్యాలయం వద్దనే చలిలో



పడిగాపులు కాసి కవరేజ్ చేశాము. అక్కడే తిండి, టీలు తిని ఉన్నాము.

నవంబర్ 29,2009..

జై తెలంగాణ నినాదాలతో తెల్లారింది. కరీంనగర్‌ను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఉదయం నుంచే కేసీఆర్ ను అరెస్టు చేస్తున్నారనే సమాచారం వచ్చింది. అన్ని ఛానళ్లు ఇక్కడే నుంచే లైవ్ డిబేట్లు ఇచ్చారు. అంతా టెన్షన్ వాతావరణం లో 11 గంటల ప్రాంతంలో కేసీఆర్ ఇంటి నుంచి బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు కేసీఆర్ ఇంటిని రౌండప్ చేశారు. వలయాలు.. వలయాలుగా కేసీఆర్‌కు రక్షణ కవచంగా ఉద్యమశ్రేణులు పోలీసులను ప్రతిఘటించాయి. దీంతో పోలీసులు తాత్కాలికంగా వెనక్కితగ్గారు. అరెస్ట్ చేసేందుకు సిద్ధమయిన పోలీసులు మీడియాను కూడా వెనక్కు నెట్టారు. ఉద్యమ స్ఫూర్తితో ఉన్న జర్నలిస్టులు అప్పటి అధికారులతో గొడవకు దిగారు. ఈ వాదనలు జరుగుతున్న సమయంలోనే రాష్ట్ర సాధనకు సీఎం కేసీఆర్ సిద్దిపేటలో చేపట్టే ఆమరణ నిరాహార దీక్షాస్థలికి బయలుదేరారు. పోలీసులు ఎక్కడి వాహనాలను అక్కడే నిలిపివేస్తున్నారు. టైర్లల్లో గాలి తీస్తూ వాహనాల సంఖ్యను తగ్గిస్తున్నారు. కేసీఆర్ ఇంటి నుంచి బయలుదేరగానే చాల వాహనాలు నిలిపివేశారు. మీడియా లైవ్ వెహికిల్లు ట్రాపిక్ లో చిక్కుకపోయాయి. కేసీఆర్ అరెస్ట్ విషయం ముందే పసిగట్టిన కెమెరామెన్లు, ఫొటోగ్రాఫర్స్, రిపోర్టర్ లు మోటార్ సైకిళ్లపై కేసీఆర్ కాన్వాయి వెంట పాలో అయ్యాము. నేను కాన్వాయి వెంట వెళ్లే ఒక ఇంటలిజెన్స్ అధికారి వాహనంలో ఎక్కాను. ఆ వాహనం కేసీఆర్ కాన్వాయి వెంట వెళ్లడం వల్ల కేసీఆర్ అరెస్టును ప్రత్యక్షంగా చూసి రిపోర్టర్ గా కవరేజ్ చేసే అవకాశం కలిగింది.

తీగల గుట్టపల్లి నుంచి అల్గునూర్ చౌరస్తా వరకు 4 కిలోమీటర్ల దూరమే. హైదరాబాద్, వరంగల్ వైపు నుంచి వచ్చే వాహనాలను అల్గునూర్ చౌరస్తాలో నిలిపివేశారు. అల్గునూర్.. వరంగల్, హైదరాబాద్, కరీంనగర్ కూడలి కావడంతో మూడు వైపులా చెక్‌పోస్టులు పెట్టి రోడ్డు మూసివేశారు. కరీంనగర్ సుభాష్‌నగర్‌లో కేసీఆర్ కాన్వాయ్‌ను దారిమళ్లించారు. కేసీఆర్ వాహనంతో పాటు పోలీసు సిబ్బంది వాహనాలను మానేర్ వంతెన దాటించారు. మానేరు వంతెనకు ముందు రెండు చెక్‌పోస్టులు పెట్టి.. కార్యకర్తలు, నాయకుల వాహనాలను అడ్డుకున్నారు. రెండు ఎస్కార్ట్ వాహనాలతో పాటు కేసీఆర్ వాహనాన్ని, కొంతమంది పోలీసుల వాహనాల ను మాత్రమే ముందుకు పంపారు. పోలీసుల తో గొడవపెట్టుకుని మీడియా ప్రతినిధులు తోసుకుంటూ బ్రిడ్జి పై నుంచి పరుగెత్తుకుంటూ తర్వాత వచ్చారు.

అల్గునూర్ చౌరస్తా వద్దకు కేసీఆర్ వాహనం రాగానే పోలీసులు నిలిపివేశారు. అక్కడే ఉన్న అప్పటి ఎస్పీ శివశంకర్ రెడ్డి, ఎస్పీ సజ్జనర్, నాన్ క్యాడర్ ఎస్పీ వెంకట్రావులు అరెస్ట్ విషయం కేసీఆర్ కు వివరించారు. ఆయనను ఆయన వాహనంలో నుంచి పోలీసులు కిందికి దింపారు. తాను ఇక్కడి నుంచి కదిలేది లేదని, ఇక్కడే దీక్షకు దిగుతానని కేసీఆర్ రోడ్డుమీదే బైఠాయించారు. ప్రజలు జై తెలంగాణ .. జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తిం చారు. ఈ క్రమంలో పోలీసులు, ఉద్యమకారుల మధ్య తోపులాట జరిగింది. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కాలికి స్వల్ప గాయమైంది. అప్పటికే అల్గు నూర్ చౌరస్తాను పోలీసులు తమ కంట్రోల్‌లోకి తీసుకున్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌ను అక్కడ్నే విడిచిపెట్టి సీఎం కేసీఆర్, నాయిని నర్సింహా రెడ్డి, డాక్టర్ విజయ రామారావు, కెప్టెన్ లక్ష్మీకాంతారావు, కన్నెబోయిన రాజయ్యయాదవ్‌లను అరెస్ట్ చేసి బస్సులో తరలించేందుకు ప్రయత్నించారు. ముందు వెనుకా పదుల సంఖ్యలో పోలీసు వాహనాలతో అల్గునూర్ చౌరస్తా నుంచి కేసీఆర్ ఉన్న ప్రత్యేక వాహనం (పోలీస్ బస్సు) బయలుదేరింది. దానిని చిత్రీకరణ చేపట్టిన కెమెరామెన్లు, ఫొటోగ్రాఫర్స్, కొంతమంది రిపోర్టరల పై పోలీసులు లాఠీ చార్జీ చేశారు. అప్పుడే పోలీసులకు ప్లాస్టిక్ లాఠీలు ఇచ్చారు. వాటితో కొడితే అందరికి వాతలు తేలాయి.

'సిద్దిపేట ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తున్న కేసీఆర్‌ను పోలీసులు అరెస్టు చేశారు' అనే వార్త తెలంగాణ అంతటా వ్యాపించింది. అల్గునుర్ చేరిన రిపోర్టర్లు కావారేజి ఇచ్చారు. కేశవపట్నం, హుజూరాబాద్, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, వరంగల్ మీదుగా కేసీఆర్‌ను ఖమ్మం తరలించారు.

తనను పోలీసులు ఎక్కడైతే అరెస్టు చేశారో అక్కడి నుంచే తన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభం అయిందని కేసీఆర్ ప్రకటించారు. అప్పటి నుంచి తెలంగాణ నిప్పుల కొలిమై మండింది. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు ఉద్యమ కేంద్రాలయ్యాయి. విద్యార్థులు ప్రత్యక్షంగా సమరశంఖం పూరించారు. కేసీఆర్ అరెస్టుతో రగిల్చిన అగ్గి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించింది. తెలంగాణ నేల ఉద్యమ పిడికిలైంది. శ్రీకాంతాచారి ఆత్మబలిదానం చేసుకున్నారు. దీంతో ఉద్యమం మరింత ఉగ్రరూపం దాల్చింది. అన్నివర్గాల ప్రజలు ఉద్యమంలోకి దిగారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష ఖమ్మం సబ్‌జైల్ నుంచి ఖమ్మం ఆసుపత్రి.. అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు చేరింది. ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది.

ఆ తర్వాత ఐదేళ్ళ పాటు కరీంనగర్ జర్నలిస్టుల తో పాటు అన్ని జిల్లాల్లో ఉన్న మండలం నుంచి జిల్లా వరకు ఉన్నవారు ఉద్యమ స్ఫూర్తితో పనిచేశారు. పత్రికలు ఎవ్వయిన ఉద్యమ వార్తలకు ప్రాధాన్యత ఇచ్చారు. సబ్బండ వర్గాలు ఉద్యమం పాల్గొనడంతో తెలంగాణ కల సాకారం అయ్యింది. ప్రత్యేక తెలంగాణ రాష్టం ఏర్పడింది. ఉద్యమం లో పనిచేసిన జర్నలిస్టులు ఇప్పటికీ చేస్తున్నారు. కొంతమంది జర్నలిజం వదిలివేశారు. మరికొంతమంది మరణించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎన్నో వర్గాలకు అభివృద్ధి ఫలాలు దక్కాయి ఒక్క జర్నలిస్టులకు తప్ప. రాష్టం ఏర్పడి 11 ఏళ్ళు దాటినా ఇప్పటికీ జర్నలిస్టుల జీవితాలు బాగుపడలేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సంక్షేమం పేరునా నిధులు ఇచ్చిన జర్నలిస్టులకు అవసరం అయిన ఇళ్ల స్థలాలు, ఇల్లు, వైద్య సదుపాయం, పింఛను వంటి సదుపాయాలు లేవు. పలు రాష్ట్రాలు ఈ పథకాలు అమలు చేస్తున్నాయి. ఉద్యమ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కళాకారులతో పాటు పలువురిని గుర్తించారు ఒక్క వార్తలు మోసిన జర్నలిస్టులను తప్ప. కనీసము వైద్యం కూడా పూర్తిస్థాయిలో సేవలు అందని పరిస్థితి ఉంది. తెలంగాణ సాధనలో తమ వంతు పాత్ర పోషించిన జర్నలిస్టులు నేడు కొట్లాడే శక్తి కూడా లేకుండా పోయారు. రాష్టం వచ్చిన తర్వాత ఒకశాతం జర్నలిస్టులు మినహా బాగుపడిన వారు లేరు. కరోన కాటు నుంచి తేరుకున్న ప్రభుత్వ ఆదరణకు మాత్రం నోచుకోకడం లేదు. కళ్ళముందు కార్యకర్తలు తిరిగిన నేతలు ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యారు. వారి వార్తలు కవరేజ్ చేసిన రిపోర్టర్లు ఇంకా అక్కడే ఉన్నారు. అధికారంలో ఉన్న నేతలు, అధికారులు ఓ పదినిమిషాలు కేటాయిస్తే వారి బతుకులే మర్పిపోనున్నాయి. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్న నేతలు ఒక్కసారి ఆలోచిస్తే మేలు జరుగనుంది.

# 'పది'పై స్పెషల్ ఫోకస్

- వంద శాతం ఫలితాల లక్ష్యంగా చర్యలు
- ఎస్ఎస్‌సీ విద్యార్థులకు 'ప్రత్యేక' తరగతులు
- 108 ప్రభుత్వ పాఠశాలల్లో 8 వేల మంది పదో తరగతి విద్యార్థులు
- ప్రభుత్వ బడులపై జిల్లా విద్యాశాఖ స్పెషల్ ఫోకస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (జనం సాక్షి) :** ప్రభుత్వ బడులపై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ స్పెషల్ ఫోకస్ పెడుతోంది. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి పథంలో కొనసాగుతోంది. ఈ నేపథ్యం లోనే అక్టోబర్ నుంచి 108 ప్రభుత్వ బడుల్లో పదో తరగతి చదువుతున్న 8 వేల మంది విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో సాయంత్రం వేళల్లో జిల్లా విద్యాశాఖ ప్రత్యేక తరగతులు కొనసాగేలా చర్యలు తీసుకుంటోంది. ఈ ప్రత్యేక తరగతుల నిర్వాహణ కార్యక్రమాన్ని 4 ఏళ్లుగా నిర్వహించటం ద్వారా జిల్లా విద్యాశాఖ మంచి గుర్తింపును సాధించింది. అలాగే, గత బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ బడుల్లో మన బడి-మన ఊరు-మన బస్తీ పథకం కింద 176 పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణంతోపాటు మౌలిక సదుపా యాలను కల్పించగా, అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం కింద కాంగ్రెస్ ప్రభుత్వం సంబం ధిత అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 286 ప్రభుత్వ పాఠశాలల్లో రూ.12.01 కోట్లతో 699 మర మ్మతులు తదితర అభివృద్ధి పనులను చేపట్టింది. అలాగే, ప్రపంచాన్ని కుదిపేసిన కొవిడ్ మహమ్మారి విద్యాసంస్థలపై పెను ప్రభావాన్ని చూపగా, ఆ క్లిష్ట పరిస్థితుల నుంచి విద్యా ర్థులను గట్టెక్కించటానికి విద్యాశాఖ 'మేడ్చల్ బడి' యాప్ ద్వారా నిర్వహించిన ఆన్లైన్ తరగతులను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి డీ ఇ ఓ విజయకుమారికి మన్నలను అందుకుంది. పుస్తక పఠనం పేరుతో రీడింగ్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. బాలికా సాధికారత కోసం పాఠశాలల్లో కమిటీ(క్లబ్) లు, టూరిజం ప్రాధాన్యతను విద్యా ర్థులు తెలుసుకునేలా సర్కారు బడుల్లో పర్యా టక క్లబ్బులు ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఆదే శాల నేపథ్యంలో అనేక కార్యక్రమాలకు జిల్లా విద్యాశాఖ చేట్టింది. ప్రభుత్వ బడుల్లో ఆంగ్ల విద్య కొనసాగుతుండటంతోపాటు ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, డ్రెస్సుల సరఫరా వంటి కార్యక్రమాల నేపథ్యంలో విద్యాశాఖ చేపట్టిన బడి బాట కార్యక్రమానికి భారీగా స్పందన లభి స్తోంది. కరోనా మహమ్మారి నేర్పిన గుణపాఠంతో నాలుగే ళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో 16,300 మంది విద్యార్థులు చేరటం, ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చి మరీ ప్రభుత్వ బడుల్లో చేరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఏ జిల్లాలో లేని విధంగా 515 ప్రభుత్వ పాఠశాలల్లో లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వ హించిన డీఎస్సీలో ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులు కూడా భర్తీ అయినప్పటికినీ , విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా అదనంగా 500 మందికి పైగా ఉపాధ్యాయులు అవసరమని జిల్లా విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలుస్తోంది. సకాలంలో ఉపాధ్యాయులను నియమించని పక్షంలో. .. విద్యా వాలంటీర్ల ను నియమించుకునే అవకాశం కల్పించాలని ఆ నివేదికలో విద్యాశాఖ కోరినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. జిల్లా విద్యాశాఖ కూడా మరింత పట్టుదలతో విద్యా ప్రమాణాల మెరుగుతో పాటు పదవ తర గతిలో వంద శాతం ఉత్తీర్ణతపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

మార్చిలో జరిగే పదో తరగతి కామన్ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించటంతోపాటు చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోం ది. ప్రభుత్వ పాఠశాలల వారిగా తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు, విద్యాధికారులు దశల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల, పాఠశాల స్థాయిల్లో విద్యాధికారులు, ఉపాధ్యాయులతో సమీక్షలు నిర్వహించిన జిల్లా విద్యాశాఖ సిలబస్ రివిజన్ చేసే ప్రక్రియకు కార్యాచరణ



ప్రణాళిక రూపొందించారు. అలాగే, ఈ నెల నుంచి జిల్లాలో 108 ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆయా బడుల్లో ప్రత్యేక క్లాసులను నిర్వహిస్తోంది.

**వెనుకబడిన సబ్జెక్టుల్లో ప్రత్యేక క్లాసులు..**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గతంలో పదో తరగతి విద్యార్థుల్లో ఎక్కువగా ఫెయిల్ అయినట్లు భావిస్తున్న గణితం, సామాన్య శాస్త్రం సబ్జెక్టుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహి స్తున్నారు. వారానికి 12 పిరియడ్స్ భోది స్తున్న ఉపాధ్యాయులు ఇందులో 4 పిరి యడ్స్ గణితం, 5 పీరియడ్స్ సామాన్య శాస్త్రం. 3 పిరియడ్లు సాంఘీక శాస్త్రం, ఆం గ్లం, తెలుగు బోధించే విధంగా కసరత్తు చేస్తోంది. అలాగే, పదో తరగతి విద్యా ర్థులను వచ్చే ఫిబ్రవరి నుంచి ప్రతి రోజు ఉదయం 4 నుంచి 5 గంటల వ్యవధిలో ఫోన్ల ద్వారా నిద్ర లేపేందుకు ప్రత్యేక తర హాలో ఉపాధ్యాయులను కేటాయించటంతో పాటు వారి పని తీరును పర్యవేక్షించేందుకు. జిల్లా విద్యాశాఖ కార్యాచరణ ప్రణాళిక ఖరా రుతో ముందుకు సాగుతోంది.

**టెన్త్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి**



సబ్జెక్టుల వారీగా చదువుల్లో వెనుక బడిన విద్యార్థు లను గుర్తించాం. వారికి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. గతంలో తక్కువగా వచ్చిన ప్రైవేట్ స్కూళ్లపై కూడా దృష్టి సారిస్తున్నాం. వంద శాతం విద్యార్థుల ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రత్యేకంగా నోట్స్ తయారు చేసి అందజేస్తున్నాం.

**ఐ. విజయకుమారి, డీఇఓ, మేడ్చల్ జిల్లా**

---

## గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలి



**బొంరాస్‌పేట, నవంబర్ 27 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని వికారాబాద్ జిల్లా సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష అధికారులకు సూచించారు. మంగళవారం బొంరాస్ పేట్ మండలంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష,వ్యయ పరిశీలకులు మనోహర్ రాజులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధతో కలిసి నామినేషన్లకు సంబంధించిన కేంద్రాలను పరిశీలించారు. బొంరాస్ పేట రైతు వేదికలో బొంరాస్ పేట్, దుప్చర్ల, మహంతిపూర్, జానకంపల్లి గ్రామపంచాయతీలకు అదేవిధంగా తుంకిమెట్ల రైతు వేదికలో తుంకిమెట్ల, బొట్లవాని తండా,నాగిరెడ్డి పల్లి గ్రామపంచాతీలకు సంబంధించిన నామినేషన్ల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు,పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. వ్యయ పరిశీలకులు మనోహర్ రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించినట్లు అయితే గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆయన సూచించారు. సర్పంచ్,వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నామినషన్ల కేంద్రాల పరిశీలనలో డీఎల్పీవో ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ పద్మావతి,ఎంపిడిఓ వెంకన్ గౌడ్, ఎంపివో రవి నాయక్,ఈసీ ఇలియాస్, పంచాయతి కార్యదర్శులు రాజేష్,వెంకటయ్య, రిటర్నింగ్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

---

## మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి

- పదిహేను రోజుల్లో 110 మంది పట్టుబడ్డ పోకిరీలు

**మల్కాజిగిరి, నవంబర్ 27 (జనం సాక్షి) :** మహిళలను వేధించే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాచకొండ ఉమెన్ సేఫ్టీవింగ్ డిసిపి ఉషారాణి తెలిపారు. రాచకొండ క్యాంప్ కార్యాలయంలో మహిళలను, బాలికలను వేధించిన వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో రాచకొండ షి టీమ్ మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. బాలికలను, మహిళలను వెంబడించి వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా న్యాయస్థానంలో హాజరు పరుస్తూ, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నామని ఆమె అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశానుసారం కమిషనరేట్ పరిధిలో మహిళలను వేదింపులకు గురిచేస్తున్న మేజర్స్ 74 ,మైనర్స్ 36 మందిని ఎల్‌బి నగర్ ఉమెన్ సేఫ్టీ ఆఫీసులో, కౌన్సిలర్స్ తో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ నెల తేదీ 1 నుండి 15 వ తేదీ వరకు 135 పిర్యాదులు అందాయి. ఫోన్ల ద్వారా వేదించినవి 34, సోషల్ మీడియా ద్వారా వేదించినవి 48, నేరుగా వేదించినవి 53 ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏసిపి పల్లె వెంకటేశ్వర్లు ఇన్స్పెక్టర్ లు ముని, అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.




---

## మోకిలాలో లివి కేఫ్ అండ్ కిచెన్‌ను ప్రారంభించిన హరీష్, కేటీఆర్



**శంకర్‌పల్లి, నవంబర్ 27 (జనం సాక్షి) :** శంకర్‌పల్లి మండలం మోకిలా గ్రామ పరిధిలో లివి కేఫ్ అండ్ కిచెన్ ను రాష్ట్ర మున్సిపల్ శాఖ మాజీ మంత్రి కే తారకరామారావు, శాసనసభ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లు గురువారం రాత్రి ప్రారంభించారు. శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనాచారి కుమారుడు నూతనంగా ఏర్పాటుచేసిన లివి కేఫ్ అండ్ కిచెన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మోకిలా అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని అందులో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వివిధ సంస్థలు మోకిలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్న వారితోపాటు ఇతరులకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించాలన్న సదుద్దేశంతో కెఫ్ అండ్ కిచెన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి, శంకర్పల్లి మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్,సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడుమన్నె లింగంముదిరాజ్, మండల టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరీద్, శంకర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బిసోళ్ల శ్రీధర్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, పొద్దుటూరు మాజీ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, మహారాజ్పేట్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప ఇండ్ల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. సత్యం

**నిజాంపేట్, నవంబర్ 27 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో గత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించిన రాజీవ్ గృహకల్ప ఇండ్ల సబ్సిడీపై బ్యాంకు బకాయిలు ఇప్పటికీ వడ్డీలు వేస్తూ బ్యాంకు అధికారులు వసూలు చేస్తున్నారని, అట్టి రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాజీవ్ గృహకల్ప లో ఇంటికి తిరుగుతూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి సత్యం హాజరై ఇంటింటికి ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం కాంగ్రెస్ పార్టీ హయాంలో సబ్సిడీ రుణాలతో ప్రజలకు అందజేశారని బ్యాంక్ అధికారులు కి సబ్సిడీపై వడ్డీలు వేస్తూ కట్టాలని పేద ప్రజలను అందులకు గురి చేయడం తగదని ఈ సమస్యపై డిసెంబర్ నెల రెండవ తేదీ జ్యోతిరావు పూలే భవన్ లో ప్రజా పాలన లో బ్యాంకు రుణాలు కలిగివున్న లబ్ధిదారులు దరఖాస్తులు చేయాలని రాజీవ్ గృహకల్ప లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు తెలియజేశారు. గతంలో ప్రజాప్రతినిధులు



వివిధ సందర్భాలలో సైతం బ్యాంకులలో తీసుకున్న బ్యాంకు రుణాలు మాఫీ చేస్తామని అనేక హామీలు ఇచ్చి చేయలేకపోయారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న ప్రజలకు ఇంటి బ్యాంకు రుణమాఫీ చేస్తామని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. బ్యాంకు రుణాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని డిమాండ్ చేశారు, ప్రజల సొంత ఇండ్ల కలలు నెరవేరాలంటే ఇండ్ల పట్టాలను వెంటనే ప్రజలకు అందేటట్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు,రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు.. గత ప్రభుత్వాలు రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న ప్రజలకు మోసాలు చేసినట్టు ఈ ప్రభుత్వం చేయొద్దని పేద ప్రజలకు బ్యాంకు ఇంటి రుణాల నుంచి కాపాడాలని కోరారు, ఇంటింటి ప్రచారంలో . మా ఆర్థిక పరిస్థితి రీత్యా కుటుంబ పోషణే కష్టంగా ఉందని సిపిఎం బృంద తో ప్రజలు కోరారు, అందువల్ల రాజీవ్ గృహకల్ప ఇంటి రుణం చెల్లించలేక పోయామని సిపిఎం బృందంతో రాజీవ్ గృహకల్ప ప్రజలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గృహకల్ప ప్రజల పరిస్థితిని అర్థం చేసుకొని ప్రజల యొక్క ఇంటి రుణం మాఫీ చేసి రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న ప్రజల ఇండ్ల లకు సంబంధించిన డాక్యుమెంట్లు బ్యాంకు నుంచి ఇప్పించే విధంగా అధికారులకు తగిన అదేశాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు... ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కార్యదర్శి వెంకట్రామయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, సిపిఎం పార్టీ రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి బాలపీర్, సిపిఎం పార్టీ నాయకులు పి.స్వామి, కృష్ణారావు, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రభుత్వ స్థలాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- అక్రమ నిర్మాణాల జనం సాక్షి కథనంపై స్పందన
- బాచుపల్లి మండల రెవెన్యూ తాసిల్దార్ వాణి రెడ్డి



**నిజాంపేట్, నవంబర్ 27 (జనం సాక్షి) :** ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తూ నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న అక్రమదారులను ఎవ్వరిని ఉపేక్షించేది లేదని, బాచుపల్లి మండల తాసిల్దార్ వాణి రెడ్డి తెలిపారు. కుతుబుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి మండల పరిధిలోని సర్వేనెంబర్ 346, 334 లలో గత కొంతకాలంగా విచ్చలవిడిగా ప్రభుత్వ స్థలాలలో సుమారు 50 కి పైగా ఇండ్ల నిర్మాణాలకు స్థలాలను కబ్జా చేస్తూ అధికార సిబ్బందిని ప్రలోభాలకు పెట్టి ఇండ్ల నిర్మాణాలు చేపట్టుచూ ఆక్రమణదారులు ప్లాట్లు చేస్తూ పేద ప్రజలకు మోసం చేస్తూ ప్లాట్లు లక్షల్లో విక్రయిస్తూ కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాన్ని వ్యాపారంగా ఇప్పటికీ సొమ్ము చేసుకుంటుండడం తో చేసుకోవడంతో బుధవారం జనం సాక్షి పేపర్ న్యూస్ పేపర్లో " పట్టువదలని అక్రమార్కులు" అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిన వైనం. ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న భూ కబ్జాల పర్వం పై యధాతథంగా ప్రచురించిన జనం సాక్షి కథనానికి విచారణ నిర్ధారించి బాచుపల్లి మండల తహసిల్దార్ వాణిరెడ్డి స్పందిస్తూ గురువారం సంబంధిత ఆర్ఐ లు భానుచందర్, మల్లేశ్వరి రావు లకు కూల్చివేతల చర్యలపై ఆదేశించడంతో సంబంధిత ఆర్ ఐ లు నేతృత్వంలో సిబ్బందితో కలిసి సర్వే నెంబర్ 346 లో 7 రూములు, 5 కాంపౌండ్ వాల్స్, అలాగే 334 సర్వే నెంబర్లు గల అక్రమ నిర్మాణాలు 2 రూములను, 3 కాంపౌండ్ వాల్స్ లను కూల్చివేతలు చేపట్టారు.

---

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

- వీధి వ్యాపారులు చెత్తపై చిత్తశుద్ధి కలిగి ఉండాలి
- మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి




**తాండూరు, నవంబర్ 27 (జనంసాక్షి) :** పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించామని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా బుధవారం కమిషనర్ బి యాదగిరి పాత తాండూర్ ప్రాంతంలో పర్యటించారు. ఈ ప్రాంతంలో పర్యటించి ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల పై స్పెషల్ ఫోకస్ పెడుతున్నట్లు ఆయన వివరించారు. బసవన్న కట్ట వద్ద కూరగాయ వ్యాపారులు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వేస్తుండడంతో వారితో మాట్లాడి చెత్తను ఒక చెత్త బుట్ట లోవేయాలని సూచించారు. ఆయన వెంట ఏ ఈ ఉదయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య, ఉమేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి వంశీ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

---

# వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

- ఎన్నికలు పారదర్శకంగా జరగాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి) :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ ఆష్మిన్ బాషా గార్ల తో కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ ను పరిశీలించారు. జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ టివి లో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ నుపర్యవేక్షించాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తు ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్ పి లతో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు




ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు ,ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు ఈ రోజు నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా ఆర్వోలు,ఏ ఆర్ ఓ లు,పి ఓ ,ఏ పి ఓ లకు, జోనల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని , నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్ ,ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ,బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి చూడాలన్నారు. ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దని,ఎన్నికల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునఃచరణ చేసుకోని ఎన్నికల నియమ ,నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్ పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లా లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 912 , అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 922 గుర్తించామని,క్లస్టర్ వారిగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మనోహర రాజు, తాండూర్ సుబ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ ఓ మంగీ లాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , నోడల్ అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
28 నవంబర్ 2025

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

- రచ్చ కిష్టయ్య సేవలు అభినందనీయం
- రాష్ట్ర విద్య పరిశీలన మండలి డైరెక్టర్ గాజర్ల రమేష్
- సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి
- చేర్యాలలో ఎంఈఓ రచ్చ కిష్టయ్య ఉద్యోగ విరమణ



**చేర్యాల, నవంబర్ 27 (జనంసాక్షి) :** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఎంఈఓ రచ్చ కిష్టయ్య చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుంటాయని రాష్ట్ర విద్య పరిశీలన మండలి డైరెక్టర్ గాజర్ల రమేష్, సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య-భాగ్య లక్ష్మి ఉద్యోగ పదవి విరమణ ఆత్మీయ సన్మాన సభ గురువారం మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ లో జరిగిన సభకు పోతిరెడ్డిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఇంచార్జి హెచ్ఎం తాటికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించారు. ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన కిష్టయ్య ఉన్నత చదువులు చదివి ప్రధానోపాధ్యాయుడిగా, చేర్యాల ఎంఈఓగా పనిచేసి ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి విద్యా సంవత్సరం ముందస్తుగానే బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారని, టీఎల్ఎం మేళా, క్రీడా రంగాలను ప్రోత్సహించి విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అందరితో కలిసి మెలిసి సౌమ్యుడిగా మంచితనానికి మారుపేరుగా చేర్యాల ప్రాంతంలో విద్యార్థులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఆయన సేవలను కొనియాడారు. ఈ సభలో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం పదవి విరమణ పొందిన ఎంఈఓ రచ్చ కిష్టయ్యను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సెక్టోరియల్ అధికారి రమేష్, బేతి భాస్కర్, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, నవంబర్ 27 (జనంసాక్షి) :** బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, కాబట్టి బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించకూడదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "బాల్య వివాహ ముక్త్ భారత్" అనే కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నవంబర్ 27వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 100 రోజుల పాటు ఈ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు.బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్యవివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలియజేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు, గాని చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని విద్యార్థినిలకు సూచించారు. అమ్మాయిలను బాగా చదువుకోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలా కాదని బాల్యవివాహాలను ప్రోత్సహించి పెళ్లి చేయడం ద్వారా అమ్మాయిలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడే దిశగా అమ్మాయిలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. బాల్యవివాహాలకు సంబంధించి గత ఏడాది 36 మంది పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా "స్టాప్ చైల్డ్ మ్యారేజ్" పేరుతో బాల్యవివాహాలపై చిన్నారులు రూపొందించిన పెయింట్ అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా అనాధ బాలికకు ఆర్డీఎస్ తరఫున లక్ష రూపాయల స్కాలర్షిప్ సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాంబాబు,ఆర్డీఎస్ ప్రతినిధులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 27 (జనం సాక్షి) :** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయండి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, నవంబర్ 27 (జనం సాక్షి) :** వచ్చే వార్షిక పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య విద్యార్థులకు సూచించారు. గురువారం కంది మండలం చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో జరుగుతున్న బోధనా పద్ధతులను పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులను సిలబస్ ఎంతవరకు పూర్తయింది, రెగ్యులర్, ప్రత్యేక తరగతులు ఎలా జరుగుతున్నాయి అన్నవిషయాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులు బాగా నిర్వహిస్తున్నారని, చక్కగా చదువుకుంటున్నట్లు విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. విద్యార్థులందరికీ ప్రతిరోజూ స్నాక్స్ అందుతున్నాయా, మిడ్‌డే మీల్స్ నాణ్యత ఎలా ఉంది, అనే విషయాలపై ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరా తీసారు. పాఠశాల హాజరు శాతం, పదవ తరగతి విద్యార్థుల ప్రిపరేషన్, మాక్ టెస్టులు ఎంతవరకు నిర్వహిస్తున్నారన్న అంశాలను ప్రత్యేకంగా సమీక్షించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు మరింత క్రమశిక్షణతో చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈసారి మంచి మార్కులు సాధించి పాఠశాల పేరును ,జిల్లా పేరును ఉన్నతంగా నిలబెట్టాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై మరింత ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన అకడమిక్ సపోర్ట్ అందించాలని సూచించారు . కలెక్టర్ వెంట విద్యా శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- ఎన్నికల పరిశీలకులు మల్లయ్య బట్టు



**వనపర్తి బ్యూరో, నవంబర్ 27 (జనంసాక్షి) :** జిల్లాలో గ్రామ పంచాయతి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిశీలకులు మల్లయ్య బట్టు కోరారు.వనపర్తి జిల్లాలోగ్రామ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా, సవ్యంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మల్లయ్య బట్టు, మేనేజింగ్ డైరెక్టర్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఫోన్ నెంబర్ 9110526278ను వనపర్తి జిల్లా సాధారణ పరిశీలకులుగా నియమించగా ఎన్నికల వ్యయ పరిశీలకులుగా యం. శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ ఆఫీసర్, నాగర్ కర్నూల్ ఫోన్ నంబర్ 8712475079ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణములో ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు, ఎన్నికల సిబ్బంది అలసత్వానికి తావు లేకుండా కృషి చేయాలని సూచించారు. ఉదయం వీరయపల్లి, పెద్దమందడి గ్రామాలలో నిర్వహిస్తున్న నామినేషన్ ప్రక్రియను పరిశీలించడం జరిగిందని, అన్ని సజావుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రజలకు ఏమైనా ఫిర్యాదులు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూం 08545-233525 నెంబరు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు.వ్యయ పరిశీలకులు శ్రీనివాసులు మాట్లాడుతూ అభ్యర్థులు ప్రచారానికి చేసే ప్రతి పైసా షాడో టీమ్ ద్వారా లెక్కింపు చేయడం జరుగుతోందని, అన్ని మండలాల్లో ఎ.ఈ.ఓ లను నియమించడం జరిగిందని ఖర్చుకు సంబంధించిన వివరాలు ఈరోజుకు ఆరోజు ఎ.ఈ.ఓ లకు పంపించాలని సూచించారు. 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు, లిక్కర్ పట్టుబడితే సీజర్ టీమ్ కు అప్పగించాలని సూచించారు.జిల్లా ఎస్పీ డి. సునీత మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఇప్పటికే సమన్వయ సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని, 3 ఎఫ్.ఎస్.టి, 3 ఎస్.ఎస్.టి బృందాలతో పాటు 4 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సమస్యాత్మక, సున్నితమైన, పోలింగ్ కేంద్రాలను రెవెన్యూ అధికారుల సహాయంతో గుర్తించడం జరిగింది ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా కట్టుదిట్టంగా భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఎస్పీ ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు.

## నామినేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వనపర్తి బ్యూరో, నవంబర్ 27 (జనంసాక్షి) :** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశలో భాగంగా ఐదు మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో గోపాల్పేట మండల పరిధిలో గోపాల్పేట, తాడిపర్తి, బుద్ధారం, పెద్దమందడి మండల పరిధిలో పామిరెడ్డిపల్లి, వీరాయిపల్లి గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వీరాయపల్లిలో కలెక్టర్ తో పాటు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మల్లయ్య బట్టు, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య కూడా పాల్గొని నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. గోపాల్పేట తహసిల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవో అయేషా, పెద్దమందడి తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో తాళ్ల పరిణత, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పని చేసే కార్యకర్తలకే ప్రాధాన్యత



**చేర్యాల, నవంబర్ 27 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలో 20 గ్రామాలలో త్వరలో జరుగనున్న పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు వారి గ్రామాలలో ప్రకటించిన రిజర్వేషన్ ప్రకారం ఎవరైతే ఆశావాహులు ఉంటారో వారి పూర్తి వివరాలు ఇవ్వాలని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎంఎల్ఏ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు గురువారం చేర్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలంలోని 20 గ్రామాలనుండి దాదాపు 200 అప్లికేషన్స్ వచ్చినట్టు చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, చేర్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో రిజర్వేషన్ల ప్రకారం, ఎన్నో సంవత్సరాల నుండి పార్టీ జెండా పట్టుకుని పార్టీ కోసమే కష్టపడిన వారికే ప్రాధాన్యత ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామాలలో గెలిచే విధంగా కష్టపడి గెలిపించుకుంటామని తెలిపారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలి

- ఎన్నికల పరిశీలకురాలు భారతి లక్పత్తి నాయక్



**మెదక్, నవంబర్ 27 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని మెదక్ జిల్లా సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ అధికారులకు సూచించారు. గురువారం హవేలీ ఘన్పూర్ మండలంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్, వ్యయ పరిశీలకులు, బలరాం, జిల్లాఅదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అడిషనల్ ఎస్పీ మహేందర్ కలిసి నామినేషన్ల కు సంబంధించిన కేంద్రాలను పరిశీలించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నామినేషన్ల కేంద్రాల పరిశీలనలో తహసిల్దార్ సింధు రేణుక, ఎంపిడిఓ రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



**అల్లాదుర్గం, నవంబర్ 27 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.ఈ ఈ సందర్భంగా గురువారం అల్లాదుర్గం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ,జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎంపిడిఓ వేద ప్రకాష్ రెడ్డి, తహశీల్దార్ మల్లయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



**రేగోడ్, నవంబర్ 27 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరిస్తూ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ నేపధ్యంలో గురువారం రేగోడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ,జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రమాదేవి, రేగోడ్ తహసీల్దార్ దత్తారెడ్డి, ఎంపిడివో సీతారామమ్మ, ఎస్సై పోచయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- కమిషనరేట్ లో నేర సమీక్ష సమావేశం




**వరంగల్ బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి) :** త్వరలో నిర్వహింబడే గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గన్న ఈ సమావేశంలో ముందుగా త్వరలో మూడు విడతలు జరగబోయే పంచాయతీ ఎన్నికలను సజావు నిర్వహించేందుకుగాను తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతోపాటు, పోలీస్ స్టేషన్ వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీల వివరాలతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధించిన స్టేషన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికబద్ధంగా పనిచేయాల్సి వుంటుందని, ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని, నామినేషన్ మొదలుకొని ఎన్నికలు ముగిసే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి వుంటుందని, సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నిక సమయంలో నేరాలకు పాల్పడేవారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను బ్కెండోవర్ చేయాలని, ఎన్నికలు జరిగే గ్రామాలకు పోలీస్ అధికారులు నిరంతరం సందర్శిస్తూ ఎన్నికలను సజావుగా కొనసాగేందుకుగా స్థానిక గ్రామస్తులతో సమన్వయం చేసుకోవాలని. ప్రధానంగా ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండంతో పక్క జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది రావడం వుందదని, ప్రస్తుతం మనకు అందుబాటులో వున్న పోలీస్ సిబ్బంది వినియోగించుకోని అధికారు లు ఎన్నికల బందోబస్తు నిర్వహించుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని లైసెన్స్ కలిగిన అయుధ యజమానులు తమ తుపాకులను సమీప పోలీస్ స్టేషన్‌లో డిపాజిట్ చేసే విధంగా స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అనంతరం పెండిరగ్ కేసులు, నిందితుల అరెస్టులు, నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలు మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజ మహేంద్ర నాయక్, కవిత,ఏ.ఎస్పీలు శుభం, చైతన్య, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, బాల స్వామి, సురేశ్‌కుమార్, శ్రీనివాస్‌తోపాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# వృద్ధ సమాజాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకుందాం

- జిల్లా డిప్యూటీ వైద్యారోగ్య శాఖ అధకారి డాక్టర్ ప్రకాశ్




**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 27(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం వరంగల్ నందు గురువారం జరిగిన 'వృద్ధుల మానసిక ఆరోగ్యంపై జాగ్రత్తలు' అనే అంశంపై ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పల్లె దావకాన వైద్యాధికారులు, ఇతర ఆరోగ్య సిబ్బందికి వర్క్ షాప్ కార్యక్రమం, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వరంగల్, హెల్ప్ ఏజ్ ఇండియా హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రారంభ సమావేశంలో డాక్టర్ ప్రకాశ్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ... జిల్లాలోని క్షేత్రస్థాయిలో ఉండే వృద్ధుల మానసిక వ్యాధులను గుర్తించి ఎప్పటికప్పుడు మందులు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యవం తమైన వృద్ధ సమాజాన్ని తయారు చేయా లని ఆరోగ్య కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. వరంగల్ నగర ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ శ్రీధర్ రాజు ఆరోగ్య కార్యకర్తలకు వృద్ధుల పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ముఖ్యంగా వృద్ధులు నిత్యజీవితంలో ఎదుర్కొనే "కుంగుబాటు" డిప్రెషన్, "చిత్తవైకల్యం" డిమేన్సియా జ్ఞాపకశక్తిని కోల్పోయే వ్యాధి రాకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ, తగు జాగ్రత్తలు మందులు వాడుకుంటూ ఉండాలని వృద్ధులకు, కుటుంబ సభ్యులకు తెలియ పరుస్తూ, అవగాహన పరుస్తూ ఆరోగ్య కార్యకర్తలు పని చేయాలని కోరారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ఈదురు మాట్లాడుతూ వృద్ధులు సమాజ సంపద వారికి నిత్యం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణ కు ఆరోగ్య కార్యకర్తలు కృషి చేయాలనీ కోరినారు. హెల్ప్ ఏజ్ ఇండియా కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వృద్ధుల మానసిక ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు అనే అంశం పై వర్క్ షాపులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్య కర్తలు ఆరోగ్య కార్యకర్తలు పల్లె దావకాన డాక్టర్లు 40 మంది పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు కోనెడ్డి మల్లారెడ్డి కార్యక్రమ అధ్యక్షులుగా వ్యవహరించారు, జాయింట్ సెక్రటరీ,ఏ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- అధికారుల పని తీరుపై అసహనం



**శాయంపేట, నవంబర్ 27 ( జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని పత్తిపాక ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాటా ఎంట్రీ ట్యాబ్ లో రైతుల ధాన్యం వివరాలు నమోదు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకురాలు ట్యాబ్ ఆపరేటింగ్ సరిగా చేయకపోవడం గమనించి ట్రైనింగ్ ఇవ్వలేదా సరిగా చేయండి అని అన్నారు.సిమ్ సిగ్నల్ ప్రాబ్లం వల్ల ఎంటర్ చేయడం ప్రాబ్లం అవుతుందని నిర్వాహకులు చెప్పడంతో ప్రాబ్లం ఉన్నప్పుడు సరి చూసుకోవాలని మందలించారు. రైతులు కూడా వివరాలు నమోదు చేయాలని అడగాలని రైతులకు సూచించారు. రైతులు ఉండడానికి నీడను ,నీరును ,కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. రోజుకు ఎన్ని లారీల ధాన్యం పంపిస్తున్నారు అని అడగా రోజుకు ఒక లారీ ధాన్యాన్ని పంపిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. సెంటర్ లో ప్రాబ్లం ఉన్నప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం లేదని అన్నారు. ఇన్ని సమస్యలు ఉన్న పట్టించుకోకపోవడం ఏంటని అధికారుల తీరుపైఅసహనం వ్యక్తం చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలుకు,ఏపిఎం కు మెమోలు జారీ చేయమని తెలిపారు. ఎంపీడీవో ఫణి చంద్రను మందలించారు.

# భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్లు దోహదం

- వరంగల్ డీఈవో రంగయ్య నాయుడు
- 395 ఆర్.బి.వి.పి ఎగ్జిబిట్లు, 164 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శన
- ఆకట్టుకున్న విద్యార్థుల ఎగ్జిబిట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు
- సైన్స్ ఫెయిర్ సందర్శించిన ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి
- వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవం



**వరంగల్ బ్యూరో, నవంబర్ 27 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనక్ మరియు ఆర్ బి వి పి సైన్స్ ఎగ్జిబిషన్ వరంగల్ ఉర్సుగుట్ట లోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా ప్రారంభమైంది. గురువారం నుండినుండి ఈనెల 29 వరకు నిర్వహించే సైన్స్ ఫెయిర్ ప్రారంభ కార్యక్రమం వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి బి. రంగయ్య నాయుడు మాట్లాడుతూ బాలలు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్లు దోహదం చేస్తాయని, నూతన ఆవిష్కరణలకు బీజం వేసేది నేటి బాలలేనన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలను విద్యార్థులు రూపొందించేలా చేయవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో కూడిన విషయావగాహన విద్యార్థులు కలిగి ఉండాలని, నేటి బాల శాస్త్రవేత్తలే రేపటి ఆధునిక భారత సమాజానికి పట్టుగొమ్మలు అన్నారు.జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్.బి.వి.పి కింద 395 ఎగ్జిబిట్లు, ఇన్స్పైర్ మనక్ కింద 164 ప్రాజెక్ట్ విద్యార్థులు గైడ్ టీచర్ల సహకారంతో ప్రదర్శిస్తున్నారని తెలిపారు. స్టెమ్ ఫర్ వికసిత్ మరియు అమృతభారత్ అను ప్రధాన అంశంతో సైన్స్ ఫెయిర్ ను నిర్వహిస్తున్నామని, ఏడు ఉప అంశాలలో పోటీలు ఉంటాయన్నారు.ప్రదర్శనలో విద్యార్థులకు రెండవ రోజు అనగా 28వ తేదీ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం అను అంశం తో సెమినార్ నిర్వహించ బడుతుందన్నారు.విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లేదా చార్టుల సహాయంతో సెమినార్ పేపర్ ను సమర్పించాలని, సెమినార్లో పాల్గొనే ఆసక్తిగల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ రెండవ రోజు ఉదయాన్నే వేదిక పాఠశాల వద్ద తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , తాళ్లపద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాల, కేజీబీవీ ఖానాపూర్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టకున్నాయి. కార్యక్రమంలో అతిథులుగా జిల్లా సెక్టోరియల్ అధికారులు ఉంద్రాతి సుజన్ తేజ, కొల్లూరి ఫ్లోరెన్స్, విజయ్ కుమార్, డిసిఇబి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి, ఏసీజీఈ అరుణ, ఖిలా వరంగల్ ఎంఈఓ బి ప్రసాద్, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల అధినేత తాళ్ల మల్లేశం, డైరెక్టర్లు వంశీ ,వరుణ్, రాహుల్, ఖిలా వరంగల్ ఎంఈఓ బి ప్రసాద్, తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ జె వెంకటేశ్వరరావు, 18 కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా టి. శ్రీధరాచార్యులు వ్యవహరించారు. మొదటి రోజు ప్రదర్శనను 2000 మంది విద్యార్థులు తిలకించారు. రేపు విద్యార్థులను అధిక సంఖ్యలో సైన్స్ ఫెయిర్ తిలకించడానికి తీసుకురావాలని డి ఈ ఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ కోరారు. యూనివర్సిటీ డిగ్రీ కళాశాలల లెక్చరర్ లు జడ్జిలుగా వ్యవహరించారు. విద్యార్థులు ప్రదర్శించిన విభిన్న ఎగ్జిబిట్లు ఆసక్తికరంగా ఉన్నాయి. పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి ఎగ్జిబిషన్ లను సందర్శించారు.

# ఇంటర్ విద్యార్థి శివరాం రెడ్డి అదృశ్యం



**వరంగల్ బ్యూరో, నవంబర్ 27( జనం సాక్షి) :** ఇంటర్మీడియట్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన గురువారం చోటుచేస్తుంది. మడికొండ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారము. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బట్టుపల్లి గ్రామంలో ఉన్న ప్రముఖ కళాశాల నందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుచున్న కేసరి శివరాం రెడ్డి, తండ్రి: రవీందర్ రెడ్డి, వయసు :17 సంవత్సరాలు, కులం :రెడ్డి, వృత్తి :ఇంటర్ సీఈసీ, గూడెప్పాడు గ్రామం, మండలం ఆత్మకూరు అనునతాడు గురువారం ఉదయం కళాశాల నుండి వెళ్ళిపోయాడు. అప్పటినుండి అబ్బాయి ఆచూకి లేదు. అతని అదృశ్యం పట్ల అతని తండ్రి రవీందర్ రెడ్డి కళాశాల యాజమాన్యం మీద అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతను బయటకు వెళ్ళినప్పుడు పింక్ కలర్ చెక్స్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంటు, వైట్ స్లిపర్స్ ధరించి ఉన్నాడు. అతను ఎత్తు సుమారు 5.6అడుగుల ఎత్తు లేత తెలుపు రంగు లో ఉన్నాడు. తప్పిపోయిన బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు మడికొండ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఎవరైనా అతని ఆచూకి తెలిస్తే 8712685009 మరియు 8712685248 మరియు 8712685123 నెంబర్ లకు కాల్ చేసి తెలుపగలరు.

# 100 బెడ్స్ హాస్పిటల్ నిర్మాణానికి నిధుల పెంపు

**సిర్పూర్ లో కార్పొరేట్ వైద్యం : ఎమ్మెల్యే డాక్టర్ హరీష్**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 27 (జనంసాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లగౌడ్ తోటలో 100 పడకల (బెడ్స్) ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు పెంచినట్లు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పి. హరీష్ బాబు తెలిపారు. గతంలో రు.18.50 కోట్లు రూపాయలు నిధులు మంజూరు కాగా, తాను వైద్యాధిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో నిధులు పెంచాలని కోరగా రు.26 కోట్లకు పెంచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే హాస్పిటల్ కు భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కార్పొరేట్ స్థాయిలో సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందిస్తామని వెల్లడించారు. జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్టు, అనస్తీషియా, ఇఎన్ టి సర్జన్, సహా ఎంబిబిఎస్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# ఎన్నికల సమాచార, ఫిర్యాదుల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 27, (జనంసాక్షి) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.08736- 250501 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియ సాఫీగా పూర్తి చేయాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్



**ఖానాపూర్ నవంబర్ 27 (జనం సాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ సాఫీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని సత్తనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని అన్నారు. నామినేషన్ల దాఖలుకు అవసరమయ్యే పత్రాలు, వివరాలను వారికి వివరించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ నేటి నుంచి ఈ నెల 29వ తేదీ వరకు ఉంటుందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 10:30 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించాలని వివరించారు. అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి నిర్దేశించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఎంపీఓ రత్నాకర్, ఎన్నికల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు

- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పూర్తి సంసిద్ధమై ఉన్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు గురువారం పోలిస్ హెడ్ క్వార్టర్స్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎన్నికలలో ప్రభావితం చేసే, ఎన్నికలలో సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి బైండోవర్ చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎన్నికల రోజు ప్రత్యేకంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి సమాచార వ్యవస్థ సాధ్యం గాని ప్రదేశాలలో షాడో జోన్ లలో ప్రత్యేకంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను వినియోగించాలని సూచించారు. అత్యధిక జనాభా ఉన్న గ్రామ పంచాయతీల బైక్ పెట్రోలింగ్ ద్వారా గస్తీ నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎస్ ఎస్ టి మరియు ఎఫ్ ఎస్ టి బృందాలను నెలకొల్పినట్టు ఎలాంటి సమాచారం ఉన్న వారికి తెలియజేయాలని తెలిపారు. 50 వేల కంటే ఎక్కువగా నగదు తరలించే సమయంలో సరైన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాలను కలిసి ఉండేలా రూట్ మొబైల్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. 100 మీటర్ల లోపు 20 మీటర్ల లోపు ఉన్న నియమ నిబంధనలు పాటించేలా, ఎలాంటి ర్యాలీలు సభలు ఉన్న అనుమతులు తీసుకునేలా అవగాహన కల్పించాలి. ప్రజలకు నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణ జరిగేలా పట్టిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పిలు కాజల్ సింగ్ , బి సురేందర్ రావు, ఎఎస్పి పి మౌనిక , డిఎస్పి లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్,జిల్లా సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ హెచ్ ఓ లు, కమ్యూనికేషన్, డిసిఆర్బి, ఎస్ఐబి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయ దేవి




**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 27 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, పగడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉందని గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయ దేవి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో శ్రీమతి బాల మాయ దేవి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్, వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ లతో కలసి ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు బాల మాయ దేవి మాట్లాడుతూ నోడల్ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సాంకేతిక నైపుణ్యాన్నీ ఉపయోగించుకొని పనిచేయాలని, ఎన్నికలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు అందరు తమ ఓటుహక్కును ఉపయోగించుకొనే విధంగా వారికి అవసరమైన చర్యలను తీసుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు అభ్యర్థుల ప్రతి పైసా లెక్కించాలని అన్నారు. అధికారులందరూ చాలా జాగ్రత్తగా అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు. అధికారులు ఇన్‌ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా కట్టుదిట్టమైన వ్యవస్థ అమలు చేస్తూ ప్రత్యేకంగా ఎఫ్ఎస్‌టీ (ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్), ఎస్ఎస్‌టీ (స్టాటిక్ సర్విలెన్స్ టీమ్) బృందాలు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఓటర్లను ఆకర్షించే డబ్బు, మద్యం, బహుమతులు, ఇతర వస్తువుల పంపిణీపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయలన్నారు. ఎన్నికలు స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా, భయరహిత వాతావరణంలో జరుగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ప్రక్రియ కూడా నిబంధనల ప్రకారం, బాధ్యతాయుతంగా అమలు చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాల మాయ దేవి , వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ లకు జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల పూర్తి వివరాలు అందించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా నోడల్ అధికారులు, ఆర్డీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
28 నవంబర్ 2025

## నాగమడుగు ప్రాజెక్టు నిర్మాణాన్ని సందర్శించిన కవిత

**నిజంసాగర్, నవంబర్ 26 (జనంసాక్షి) :** నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామ సమీపంలో జక్కాపూర్ శివారులో నిర్మిస్తున్న నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగమడుగు ప్రాజెక్టునిర్మాణం ద్వారాప్రాజెక్టు జుక్కల్ నియోజకవర్గం లో సుమారుగా 40 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని 476 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం గత ప్రభుత్వంలో ప్రారంభించినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణం ముందుకు సాగడం లేదని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పూర్తి నిర్మాణం చేయవలసి ఉండగా రైతులను పట్టించుకోకుండా అసంపూర్తిగా వదిలేశారని ఆరోపించారు. నాగమడుగు ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో ఆమె మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాగమడుగు ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంలో రైతులు భూములను కోల్పోయారని వారికి చెల్లిస్తానన్న నష్టపరిహారం ఇవ్వడం లేదని రైతులకు తెలుపగా కవిత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి భూములు కోల్పోయిన రైతులను గుర్తించి ఇప్పటి రేటు ప్రకారం ఎకరాకు 50 లక్షల నష్టపరిహారాన్ని అందించాలని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం



ప్రస్తుతం నత్త నడకన కొనసాగుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ముడి సరుకు చేరవేసే భారీ ట్రక్కులు తిరగడంతో మల్లూరు వడ్డేపల్లి అన్నారం గ్రామాల ప్రజలు తీరు ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన రోడ్లను నిర్మించాలని అన్నారు. అనంతరం నిజంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానేరు వాగులో చెక్‌డ్యామ్ ముమ్మాటికీ పేల్చివేతే..

- జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు..

**జమ్మికుంట, నవంబర్ 27 (జనం సాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల మానేరు వాగులో చెక్ డ్యాం ముమ్మాటికీ పేల్చివేతే అని ఆదారాలతో సహా విలేకరులకు వివరించామని జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం రోజున రాజేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ అవగాహన లేమితో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ యిష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు.రైతులకి నష్టం జరిగేలా వ్యవహరించిన ఇసుక మాఫియా మీద ఇంత వరకు చర్యలు తీసుకోలేదన్నారు. మా యువనాయకుడు శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఎల్లవేలల రైతులకు అందుబాటులో ఉంటారని రైతులు అధైర్య పడవద్దని వారఅన్నారు.యిష్టం వచ్చినట్టు ప్రెస్ మీట్లు పెట్టడం కాదు ప్రణవ్ ఇసుక మాఫియా మీద మీ ప్రభుత్వ డీ ఈ,ఏ ఈ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయలేదన్నారు.ఈ చెక్ డ్యాం పేల్చివేత కి కారణమైన వారి మీద చర్యలు తీసుకొని రైతులకు న్యాయం



జరిగే వరకు రైతుల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో కేడీసీసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్,జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్,మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విలేకరులు,తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ఎమ్మెల్యే మల్‌రెడ్డితోనే సాధ్యం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తోనే సాధ్యమవుతుందని, సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ కొనియాడారు. గురువారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదిభట్ల మున్సిపాలిటీ 3వ వార్డు చింతపల్లిగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, కొంద్రు రాములు, జోగు బాలయ్య, జోగు నర్సింహా, జోగు యాదయ్య, ఉడుతల రవి గౌడ్, జోగు జంగయ్య, జోగు మహేందర్, జోగు జంగయ్య,జోగు భాస్కర్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు




**హుస్నాబాద్, నవంబర్ 27 (జనం సాక్షి) :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని మోయతుమ్మెద వాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం, ఇందుర్తి గ్రామానికి చెందిన సందీప్ మరియు శ్రావణ్‌లు మోయతుమ్మెద వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారం అందడంతో, పట్టణ కేంద్రంలోని ఆరెపల్లి శివారులో ట్రాక్టర్లను అడ్డుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడిన నిందితులు మరియు వాహన యజమానులపై కేసులు నమోదు చేసి, పట్టుబడిన రెండు ట్రాక్టర్లను నిందితులతో పాటు కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి హెచ్చరిస్తూ, అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, జరిమానాలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

## మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి

**రాజేంద్రనగర్, నవంబర్ 27 (జనం సాక్షి) :** ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తున్నదని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి భూపాల్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పర్‌పల్లిలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయంను ఆయన బిజెపి నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం శక్తివంతంగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు. కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నమ్మకం నమ్మకంతో ఉన్నారన్నారు. దీనికి నిదర్శనం మొన్న జరిగిన బీహార్ ఎన్నికల్లో భాజపా కూటమి అఖండ విజయం సాధించిందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వై. శ్రీధర్, ఎన్. మల్లారెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి, కొమురయ్య, అంజన్



కుమార్, మల్లేష్ యాదవ్, బొక్క బాల్ రెడ్డి, సోల్కర్ రెడ్డి, వనిత రెడ్డి, కృష్ణవేణి, బాబు రావు, హరికిషన్, ఎస్. విజయ్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, ఎన్. జగన్, మల్లేష్ చారి, సురేందర్, పద్మావతి, విజయ్ యాదవ్, అంబిక, రాకేష్ గౌడ్, యాదయ్య, వేణుగోపాల్, తిరుమలేశ్, శివ పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు కరాటే ఎంతో రక్ష




**మర్పల్లి, నవంబర్ 27 (జనంసాక్షి) :** ప్రస్తుత సమాజంలో బాలికలకు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో దోహదపడుతుందని మండల విద్యాధికారి అంజిలయ్య సూచించారు. పీఎం శ్రీ కేంద్ర ప్రభుత్వం పథకం కింద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా కరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బాలికలు చదువుతోపాటు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని ఆయన బాలికలకు పలు సూచనలను చేశారు. కరాటే శిక్షకుడు సీనియర్ కరాటే మాస్టర్ సింగూర్ సంగయ్య ముదిరాజ్ బ్లాక్ బెల్ట్ , ఫోర్త్ డాన్, ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో గత 35 సంవత్సరాలుగా కరాటే శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కరాటే శిక్షణ తీసుకోవడం ద్వారా ఆత్మ రక్షణకే కాకుండా ఓపిక సహనం పట్టుదల ఏకాగ్రత అలవర్చుకోవచ్చని శిక్షణ తీసుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.

## యువత సామాజిక సేవలో ముందుండడం అభినందనీయం

- ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు, నవంబర్ 27 (జనంసాక్షి) :** యువత సామాజిక సేవలో ముందుండడం అభినందనీయమని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ని సాయిపూర్ యువ కాంగ్రెస్ నాయకుడు బంటు వేణు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం రక్తదానం ఎంతో ముఖ్యమని, ఒకరి రక్తదానం మూడు ప్రాణాలను రక్షించగలదని తెలిపారు.అదేవిధంగా యువత సామాజిక సేవలో ముందుండడం ప్రశంసనీయమన్నారు. యువతను అభినందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లను వ్యక్తిగతంగా ప్రశంసించి, వారి



సేవాస్ఫూర్తిని కొనియాడారు. సమాజానికి అండగా నిలుస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తుంగతుర్తి మండలంలో తొలి రోజు 23 సర్పంచ్ నామినేషన్లు దాఖలు

**తుంగతుర్తి, నవంబర్ 27 (జనం సాక్షి) :** తుంగతుర్తి మండల లోని 24 గ్రామపంచాయతీ ల సర్పంచుల దరఖాస్తుల స్వీకరణకు తొలిరోజు 23 నామినేషన్లు మరో ఏడుగురు వార్డు సభ్యులు తమ నామినేషన్లు దాఖలు చేశారని ఎంపీడీవో శేషు కుమార్ తెలిపారు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో 8 గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ పత్రాలను స్వీకరిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషు కుమార్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో తుంగతుర్తి, తూర్పు గూడెం, గానుగుబండ, వెలుగు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వెలుగు పల్లి, కాశీ తండా, సింగారం తండా, కేశవపురం, గొట్టిపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో గొట్టిపర్తి. బాపని బావి తండా, రావుల పెల్లి ఎక్స్ రోడ్ తండా, వెంపటి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెంపటి, రామన్నగూడెం తండా, దేవుని గుట్ట తండా, అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అన్నారం, సంగం, గుడి తండా, బండరామారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బండ రామారం, సూర్య తండా,మంచతండ, కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొత్తగూడెం, కర్విరాల, మానాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మానాపురం, ఎనెకుంట తండా, రావులపల్లి గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లను ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంబంధిత అధికారికి అవసరమైన సర్టిఫికెట్లను జత చేసి నామినేషన్ దరఖాస్తు సమర్పించాలని కోరారు.

## నిజాయితీ చాటిన దేవరకొండ ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్




**దేవరకొండ, నవంబర్ 27 (జనం సాక్షి) :** దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ నుంచి బయలుదేరిన హైదరాబాద్ బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు రూ.1,10,000 విలువైన ఐఫోన్ ను బస్సులో మర్చిపోయి కర్మన్ ఘట్ లో దిగిపోయింది. కండక్టర్ వనం యాదగిరి, డ్రైవర్ మహబూబ్ అలీ(ఆరిఫ్) గమనించి భద్రపరిచి డిపో అధికారులకు తెలియజేశారు. విచారణ జరిపి హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో బాధిత మహిళకు ఫోన్ ను అందజేశారు. డిపో ఇంచార్జ్ మేనేజర్ పడాల సైదులు విధుల పట్ల నిజాయితీ చాటినందుకు అభినందనలు తెలిపారు.

## నామినేషన్లు ప్రారంభం..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (జనంసాక్షి) :** తెలంగాణ వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలకు నగర మోగిన విషయం తెలిసిదే. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ డివిజన్ పరిధిలో మొదటి విడత 5 మండలాలలో ఎన్నికలు జరుగనున్నాయి.మొదటి విడతలో వేములవాడ అర్బన్,వేములవాడ రూరల్,చందుర్తి,రుద్రంగి,కోనరావుపేట 5 మండలలో 85 సర్పంచ్ స్థానాలకు,748 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.గురువారం నుండి ఈ నెల 29 వరకు ఉదయం 10-30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. తొలి విడత ఎన్నికలు వచ్చే నెల డిసెంబర్ 11న పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగగా,మధ్యాన్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల్లో 1,15,003 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారు.

**మండలలా వారిగా..**



వేములవాడ అర్బన్ మండలంలో 11 గ్రామాలలో 104 వార్డులలో 18492 ఓటర్లు ఉండగా,వేములవాడ రూరల్ మండలంలో 17 గ్రామాలలో 146 వార్డులలో 18826 ఓటర్లు, కోనరావుపేట్ మండలంలో 28 గ్రామాలలో 238 వార్డులలో 35926 ఓటర్లు,రుద్రంగి మండలంలో 10 గ్రామాలలో 86 వార్డులలో 13665 ఓటర్లు, చందుర్తి మండలంలో 19 గ్రామాలలో 174 వార్డులలో 28094 ఓటర్లు కలరు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

- ఏఎస్పీ రవీందర్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి, నవంబర్ 27 (జనంసాక్షి) :** బాల్యవివాహాలను అరికట్టేందుకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా బాల్య వివాహాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పోలీస్ భరోసా సెంటర్ లో బాలల హక్కులను కాపాడటం, బాల్య వివాహాలను అరికట్టడంపై పోలీసు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు.బాలల హక్కులను కాపాడేందుకు, బాలలపై లైంగిక వేధింపులు జరగకుండా, బాల్య వివాహాలకు గురికాకుండా రక్షిస్తామని అన్నారు.ఆడపిల్లల పట్ల వివక్షతను నిర్మూలించడానికి కృషి చేస్తామని తెలిపారు.జిల్లా ఎస్పీ



నరసింహా ఆదేశాల మేరకు బాలల హక్కుల రక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలన కోసం జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బంది ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి రవి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు,షీ టీం పోలీస్ సిబ్బంది, భరోసా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటిరోజు సర్పంచ్ 42 నామినేషన్లు

- వార్డ్ మెంబర్లకు నామినేషన్లు 32..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (జనంసాక్షి) :** మొదటి విడుత సర్పంచ్ ఎన్నికలకు గురువారం నామినేషన్లు ప్రారంభమాయ్యాయి. నామినేషన్ కేంద్రాలను వేములవాడ ఆర్డీవో రాధబాయ్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలలో వసతులు పరిశీలించి, ఆర్వోలకు పలు సూచనలు చేశారు. వేములవాడ డివిజన్ పరిధిలోని ఐదు



మండలాల్లో మొదటి రోజు సర్పంచ్,వార్డ్ సభ్యుల కోసం పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలు తీసుకెళ్లారు. వేములవాడ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో 585 గ్రామపంచాయతీలకు 42 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 748 వార్డు సభ్యులకు 32 మంది వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రత పెంపు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణలో భాగంగా భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రతను పటిష్టం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి మాట్లాడుతూ రాబోయే మేడారం సమ్మక్క, సారలక్క జాతర సందర్భంగా లక్షలాది భక్తులు వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ అయినందున భక్తుల రద్దీకి అనుగుణంగా అదనంగా భద్రత పెంచామన్నారు.ఇప్పటికే 12 స్పెషల్ పోలీస్ ఫోర్స్(ఎస్పీఎఫ్) సిబ్బంది ఆలయ భద్రత కొరకు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం భీమేశ్వర ఆలయంలో భక్తుల దర్శనాలు కొనసాగడంతో అదనంగా ఎస్పీఎఫ్ సిబ్బంది కావాలని సంబంధిత అధికారులను కోరడంతో అదనంగా మరో 12మంది ఎస్పీఎఫ్ సిబ్బందిని కేటాయించగా వారు ఈరోజు విధుల్లో చేరారు. ఎఎస్ఐ తో పాటు మొత్తం 24 మందిలో 4 హెడ్ కానిస్టేబుళ్ళు,20 మంది కానిస్టేబుల్లు వీరంతా షిఫ్ట్ ల వారీగా ఆలయ భద్రతా విధుల్లో ఉంటారన్నారు.వీరే కాకుండా రాజన్న ఆలయానికి 36 మంది. హొంగార్డులను కేటాయించారన్నారు. దేవాలయ ఆవరణలో డ్యూటీలు నిర్వహించే ప్రాంతాల్లో తప్పకుండా భక్తులకు సహాయం మాత్రమే చేయాలని, ఎలాంటి దర్శనాలకు, ప్రలోభాలకు పాల్పడవద్దన్నారు. ఆలయ అధికారులు,ఎస్పీఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఆమె వెంట ఎస్పీఎఫ్



కమాండింగ్ జంగయ్య, ఏఎస్ఐ మహేందర్,సిబ్బంది పాల్గొన్నారు.

# నిఫ్టీ ఆల్-టైమ్ హై



**న్యూఢిల్లీ:**భారత స్టాక్‌మార్కెట్‌లో గురువారం (నవంబర్ 27) కీలక పరిణామం చోటుచేసుకుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన బెంచ్‌మార్క్ ఇండెక్స్ అయిన నిఫ్టీ 50 నూతన చరిత్ర సృష్టించింది. 14 నెలల తర్వాత కొత్త ఆల్-టైమ్ గరిష్ట స్థాయిని తాకింది. సెషన్ ప్రారంభంలోనే నిఫ్టీ 50 సూచీ 26,295 పాయింట్లపైకి ఎగబాకి, 2024 సెప్టెంబర్ 27న నమోదైన పూర్వపు రికార్డు 26,277.35 పాయింట్లను అధిగమించింది. నిఫ్టీకి ఈ కొత్త మైలురాయిని చేరుకోవడానికి మొత్తం 287 ట్రేడింగ్ సెషన్లు పట్టింది.

రికార్డు హైకి దోహదం చేసిన అంశాలు

స్టాక్ మార్కెట్‌లో కొనుగోలు ధోరణి పెరగడానికి అనేక కారకాలు దోహదం చేశాయి. దేశీయ, అంతర్జాతీయ వడ్డీ రేట్లు కోతపై మార్కెట్ అంచనాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను గణనీయంగా పెంచాయి. కంపెనీల బలమైన క్యూ2 ఫలితాలు, అనేక రంగాల్లో ఆదాయ వృద్ధి ఊపందుకోవడం వల్ల సూచీకి శక్తి లభించింది. మ్యూచువల్ ఫండ్స్, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి భారీ ఇన్‌ఫ్లోలు కొనసాగాయి. మార్కెట్ వాల్యుయేషన్‌లు కొంత సడలించడంవల్ల కొనుగోలు ఆకర్షణ పెరిగింది. గ్లోబల్ మార్కెట్లలో సానుకూల సెంటిమెంట్, అంతర్జాతీయ ట్రేడ్ మాక్రో డేటా మెరుగుదల కూడా ప్రభావం చూపాయి.

నిఫ్టీ పరిణామ క్రమం

నిఫ్టీ సూచీ తన ప్రారంభం (1995-96) నుంచి ఇప్పటి వరకు నిర్మాణాత్మకంగా పెరుగుతూ భారీ వృద్ధిని నమోదు చేస్తూ వస్తోంది. 2007లో తొలిసారి 5,000 మార్క్‌ను దాటిన నిఫ్టీ 2017లో 10,000 మార్క్‌ను 2021లో 20,000 మైలురాయిని తాకింది. 2024లో 25,000 మార్క్‌ను అందుకున్న ఈ ఎన్‌ఎస్‌ఈ ఇండెక్స్ 2025లో 26,000 మైలురాయిని దాటింది. నిఫ్టీ సూచీకి 2024 సంవత్సరం అనేక రికార్డులు అందించింది. ఆ ఒక్క ఏడాదిలోనే నిఫ్టీ 59 కొత్త రికార్డు హైలు నమోదు చేసింది.

ఏ స్టాక్స్ మెరిశాయంటే..

తాజా ర్యాలీలో ముఖ్యంగా బ్యాంకింగ్ ఫైనాన్స్ రంగంలో యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ మెరిశాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ సెక్టార్‌లో లార్సెన్ టూబ్రో, కన్స్యూమర్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో ఏషియన్ పెయింట్స్ వంటి స్టాక్స్ ఉత్తమ పనితీరు కనబర్చాయి. ఇతర బ్లూ-చిప్ కంపెనీలు కూడా సానుకూల త్రైమాసిక ఫలితాలు వెలువరించడంతో సూచీకి కొత్త ప్రాణం పోశాయి.

నిపుణుల విశ్లేషణ

మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నిఫ్టీ ప్రస్తుత ర్యాలీ పూర్తిగా ఫండమెంటల్స్ ఆధారిత స్థిరమైన వృద్ధిగా కనిపిస్తోంది. వడ్డీ రేట్లు తగ్గే అవకాశం, ఎఫ్‌ఐఐ రాకల్లో మెరుగుదల, దేశీయ డిమాండ్ పెరుగుదల.. ఇవన్నీ మార్కెట్‌కు మద్దతునిస్తున్నాయి. ఇకపోతే, అంతర్జాతీయ స్థూల అనిశ్చితులు, డాలర్ బలం, క్రూడ్ ధరల్లో మార్పులు వంటి అంశాలు వచ్చే రోజుల్లో మార్కెట్‌లో అస్థిరతకు దారితీయవచ్చు అని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్రోకరేజ్ సంస్థల అంచనాల ప్రకారం.. పాలసీ సడలింపులు, ఆర్థిక వృద్ధి స్థిరంగా కొనసాగితే నిఫ్టీ 2026 నాటికి 30,000 మార్క్‌ను తాకే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రూ.100 నుంచే ఇన్వెస్ట్ చేసే మ్యూచువల్ ఫండ్

**న్యూఢిల్లీ:**యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ తక్కువ మొత్తంతో ఫండ్స్ పథకాల్లో పెట్టుబడులకు వీలు కల్పిస్తూ నిర్ణయించింది. ఇందుకు వీలుగా మైక్రోసిప్‌ను ప్రవేశపెట్టినట్టు ప్రకటించింది. దీంతో ఇన్వెస్టర్లు రూ.100 నుంచి యాక్సిస్ పథకాల్లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. రూ.1,000 పెట్టుబడిని పది పథకాల్లో రూ.100 చొప్పున ఇన్వెస్ట్ చేసుకోవడం ద్వారా.. వాటి పనితీరును పరిశీలిస్తూ నష్టాల భయం లేకుండా మార్కెట్లు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవచ్చని పేర్కొంది. మహీంద్రా మాన్యులైఫ్ మ్యుచువల్ ఫండ్ కొత్తగా మహీంద్రా మాన్యులైఫ్ ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఎఫ్‌వోఎఫ్ పేరిట ఓపెన్ ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్ స్కీమును ఆవిష్కరించింది. పన్ను పరమైన ప్రయోజనాలను అందుకునేందుకు.. 24 నెలలు, అంతకుమించిన దీర్ఘకాలం పెట్టుబడులపై పన్నుల అనంతరం స్థిరమైన, మెరుగైన రాబడులను కోరుకునే ఇన్వెస్టర్లకు ఈ ఫండ్ అనుకూలమని సంస్థ ప్రకటించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్‌ఎఫ్‌వో) నవంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 1న ముగుస్తుంది. "డెట్, ఆర్బిట్రేజ్ వ్యూహాల సామర్థ్యాలను మేళవించి అన్ని పరిస్థితులకు అనువుగా ఉండే విధంగా ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఎఫ్‌వోఎఫ్ రూపొందించాం. వడ్డీ రేట్లలో అస్థిరతలతో కూడిన అనిశ్చిత మార్కెట్లలో, పన్నుల అనంతరం మెరుగైన రాబడులకు ఉపయోగకరంగా ఉంటుంది" అని మహీంద్రా మాన్యులైఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ, సీఈవో ఆంథోనీ హెరెడియా తెలిపారు.

# షేర్ మార్కెట్ దందా

## రూ. 35 కోట్లు ముంచేశారు!



ముంబై: షేర్ మార్కెట్‌లో ట్రేడింగ్ పేరుతో ముంబైకి చెందిన ఒక వ్యాపారవేత్త భారీగా మోసపోయిన వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. దాదాపు రూ.35 కోట్లు మోసపోయిన దిగ్భ్రాంతికర వార్త కలకలం రేపుతోంది. తన భార్య పేరుతో ఉన్న డీమ్యాట్ ఖాతాను ఒక బ్రోకరేజ్ సంస్థ అన్యాయంగా వాడి మోసం చేసిందని 72 ఏళ్ల వ్యాపారవేత్త వాపోతున్నారు. గత నాలుగేళ్లుగా ఈ మోసానికి తెగబడిందని మతుంగా వెస్ట్ నివాసి భరత్ హరక్‌చంద్ షా అనే బ్రోకరేజ్ సంస్థ గ్లోబ్ క్యాపిటల్ మార్కెట్ లిమిటెడ్‌పై ఆరోపణలు గుప్పించారు. పరేల్‌లో క్యాన్సర్ రోగుల కోసం తక్కువ అద్దెకు గెస్ట్ హౌస్ నడుపుతున్న షా, తన భార్యతో పాటు, 1984లో తన తండ్రి మరణించిన తర్వాత ఆయన షేర్ పోర్ట్‌ఫోలియోను వారసత్వంగా పొందారు. కానీ ఆ జంటకు స్టాక్ మార్కెట్‌పై ఎలాంటి పరి జ్ఞానం లేదు. ఎపుడూ ట్రేడింగ్ చేసిన అనుభవమూ లేదు. దీంతో స్నేహితుడి సలహా మేరకు షా తనకు , తన భార్యకు గ్లోబ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్‌లో డీమ్యాట్ , ట్రేడింగ్ ఖాతాను తెరిచి, వారి వారసత్వంగా వచ్చిన షేర్లను కంపెనీకి బదిలీ చేశాడు. అక్షయ్ బరియా ,కరణ్ సిరోయా అనే ఇద్దరు ఉద్యోగులకు వీరి పోర్ట్‌ఫోలియోను "నిర్వహించే" బాధ్యతను అప్పగించారు. ఇక అక్కడినుంచి వీరి మోసానికి తెరలేచింది. వారి ఖాతాలకు పూర్తిగా నియంత్రణలోకి తీసుకొన్నారు. మొదట్లో కొద్దో గొప్పో సమాచారం ఇచ్చినప్పటికీ, ఆ తరువాత అసలు వీళ్లని సంప్రదించేవారు కాదు. అయితే మార్చి 2020 -జూన్ 2024 మధ్య, లాభాలు, క్లీన్ స్టేట్‌మెంట్ రావడంతో ఎలాంటి అనుమానం రాలేదు. తన ఖాతాల ద్వారా విస్తృతమైన వాణిజ్య కార్యకలాపాలు జరుగుతున్నాయని షాకు తెలియదు. జూలై 2024లో షాకు గ్లోబ్ క్యాపిటల్ రిస్క్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ నుండి అకస్మాత్తుగా కాల్ వచ్చింది. దాని సారాంశం ఏమిటయ్యా అంటే.. మీ భార్యాభర్తలఖాతాల్లో రూ. 35 కోట్ల డెబిట్ ఉంది. వెంటనే దాన్ని చెల్లించాలి, లేకపోతే మీ షేర్లన్నీ అమ్మేస్తాం" అని చెప్పడంతో నిర్ఘాంత పోవడం షా వంతైంది. కంపెనీని సందర్శించినప్పుడు, భారీ, అనధికార వ్యాపారం జరిగిందని అతనికి సమాచారం అందింది. జరిగిన మోసాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఖజురహోలో పురాతన ప్యాలెస్ పునరుద్ధరణ



బోపాల్:మధ్యప్రదేశ్‌లోని చారిత్రక నగరమైన ఖజురహోలో ప్రతిష్టాత్మకమైన 'ది ఒబెరాయ్ రాజ్‌గఢ్ ప్యాలెస్'ను ప్రారంభిస్తున్నట్లు ఒబెరాయ్ గ్రూప్ ప్రకటించింది. ఇది 76 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 350 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్యాలెస్. ఈ చారిత్రక వారసత్వ కట్టడాన్ని ఇటీవల ఒబెరాయ్ గ్రూప్ పునరుద్ధరించింది. సహజ సరస్సు, మనియాఘర్ కొండల వాలుపై సాల్, పలాష్ అడవుల మధ్య వింధ్యాచల్ పర్వాత శ్రేణుల్లో ఈ ప్యాలెస్ ఉంది. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద అయిన ఖజురహో దేవాలయాలు, పన్నా నేషనల్ పార్క్‌కు సమీపంలో ఈ హోటల్ ఉండటం వల్ల చాలా మంది ఇందులో బస చేసేందుకు అవకాశం ఉందని ఒబెరాయ్ గ్రూప్ తెలిపింది. ది ఒబెరాయ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అర్జున్ ఒబెరాయ్ ఈ పునరుద్ధరణపై స్పందిస్తూ చరిత్రకు తిరిగి జీవం పోసే ప్రయాణంగా దీన్ని అభివర్ణించారు. ఖజురహోలో బుందేలా స్మారక చిహ్నం సమగ్రతను కాపాడుతూనే, ఆధునిక సౌకర్యాలను జోడించినట్లు తెలిపారు. ఈ ఎస్టేట్‌లో మొత్తం 65 గదులు, సూట్ రూమ్‌లున్నట్లు కంపెనీ తెలిపింది. వీటిలో ప్యాలెస్ సూట్లు, ప్రైవేట్ పూల్ విల్లాలు, తోటలు/ టెర్రస్‌లతో కూడిన రూమ్స్ ఉన్నాయి. వీటిలో కోహినూర్ సూట్ అత్యంత ప్రత్యేకమైనదని కంపెనీ చెప్పింది. ప్యాలెస్ గదుల నుంచి చుట్టూ ప్రదేశాల 360 డిగ్రీల వ్యూను ఆస్వాదించవచ్చని పేర్కొంది.

# విపణి

## ఇక ఇన్వెస్ట్‌మెంట్ సలహా ఇవ్వాలంటే..

### రూల్స్ మార్చిన సెబీ

క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా పెట్టుబడి సలహాదారులు(ఐఏలు), పరిశోధనా విశ్లేషకులు (ఆర్‌ఏలు)గా గుర్తింపు పొందేవారి అర్హతల నిబంధనలను సడలించింది. తద్వారా ఇందుకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గ్రాడ్యుయేట్లను అనుమతించింది. అయితే ఎన్‌ఐఎస్‌ఎం సర్టిఫికేషన్ పరీక్షలో ఉత్తీర్ణతను తప్పనిసరి నిబంధనగా చేర్చింది. దీంతో అర్హతపొందే వ్యక్తులు సంబంధిత విభాగంలో విజ్ఞానంతోపాటు వృత్తిసంబంధ అవగాహనను కలిగి ఉండే వీలు కల్పించింది. సెబీ తాజాగా జారీ చేసిన రెండు నోటిఫికేషన్లలో నిబంధనల సవరణలను పేర్కొంది. ప్రస్తుతం దరఖాస్తుదారులు ఫైనాన్స్ సంబంధ విభాగాలలో గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేయవలసి ఉంది. ఫైనాన్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్, కామర్స్, ఎకనమిక్స్, క్యాపిటల్ మార్కెట్లలో డిగ్రీ కలిగినవారికి మాత్రమే రిజిస్ట్రేషన్‌కు వీలు కల్పిస్తోంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం ఇకపై ఏ విభాగంలోని గ్రాడ్యుయేట్లకైనా రిజిస్ట్రేషన్‌కు అర్హత ఉంటుంది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.50 | ₹ 6.52 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 1,17,100 (22 క్యారెట్లు) | ₹ 1,27,750 (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,80,000

## దేశంలో తొలి ఆధార్ కార్డు హెూల్డర్... అయినా గొప్పేముంది?

### రంజనా సోనావానే నిట్టూర్పు

**న్యూఢిల్లీ:**భారతదేశంలో మొట్టమొదటి ఆధార్ కార్డు హెూల్డర్ ఎవరు. ఆమె వంట గ్యాస్, టాయిలెట్ లేదా విద్యుత్ సౌకర్యాలు కూడా లేకుండా జీవిస్తుండటం ఆసక్తికరం. పదండి మరి ఆమె ఎవరో? ఎక్కిడి వారో వివరాలు తెలుసుకుందాం. భారతదేశంలో తొలి ఆధార్ కార్డు పొందిన వ్యక్తి మహారాష్ట్రలోని నందుర్బార్ జిల్లాలోని టెంబ్లి గ్రామ నివాసి. ఆధార్ కార్డు మహిళగా ప్రసిద్ధి చెందిన రంజనా సోనావానే. 2010న సెప్టెంబర్ 29,అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ హాజరైన ఆధార్ కార్యక్రమం జాతీయ ప్రారంభోత్సవంలో ఈ కార్డు జారీ చేశారు. ఆధార్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి ఈ గ్రామాన్ని ఎంచుకున్నారు.

ఎవరీ రంజన సోనావానే?

మహారాష్ట్రలోని మారుమూల గ్రామంలో ఒక పూరిగుడిసెలో నివసించే మహిళ రంజనా. ఆమె భర్త సదాశివ్ దినసరి కూలీ. వీరికి ముగ్గురు పిల్లలు. ప్రత్యేక గుర్తింపు కార్డు పొందిన తొలి వ్యక్తి అయినప్పటికీ, వంట గ్యాస్, టాయిలెట్, విద్యుత్తు లాంటి కనీస సౌకర్యాలేవీ లేవు. అందుకే తొలి ఆధార్ కార్డు పొందదంలో గొప్ప ఏముంది? ఇదో గొప్ప విజయమా. లాటరీ గెలిచనట్టుగా కాదు కదా అని అప్పట్లోనే తన నిర్లిప్తతను ప్రకటించింది. తమలాంటి పేదవాళ్లు, గిరిజనుల కోసం ఏ మీ చేయాలేదు, ఓట్లు మాత్రం అడుగుతారు అంటూ అప్పటి మంత్రులపై నిరసనను సోనావానే ఒక ఇంటర్వ్యూలో ప్రకటించింది. ప్రభుత్వ సబ్సిడీలు, సంక్షేమ పథకాలకు ప్రాప్యతకు అంత్యంత కీలకమైన ఈ కార్డు ద్వారా తనకు ఒరిగిందేమీ లేదని ఒక సందర్భంలో వాపోయింది. ఆధార్ కార్డు తనకు ఉద్యోగం పొందడానికి సహాయ పడుతుందని మొదట్లో భావించానని, కానీ తర్వాత తాను పొరబడ్డానని గ్రహించానని కూడా చెప్పింది. ఆధార్ కార్డు పొందిన తొలి భారతీయురాలిగా పదిహేను సంవత్సరాలు గడిచినా, 54 ఏళ్ల రంజనా సోనావానే తనకు ప్రభుత్వపరంగా ఉద్దేశించిన ప్రాథమిక సంక్షేమ ఫలాలేవీ అందలేదని తెలిపింది.

# రికార్డు స్థాయిలో చమురు దిగుమతులు

### అమెరికా ఆంక్షలు అమల్లోకి రాకముందే నిల్వలు ఘననీయంగా పెంచుకుంటున్న భారత రిఫైనరీలు




**న్యూఢిల్లీ:**అమెరికా ఆంక్షలు అమల్లోకి రాకముందే నవంబర్ నెలలో భారతీయ రిఫైనరీలు రష్యా నుంచి ముడి చమురు సరఫరాలను భారీగా పెంచాయి. దీని ఫలితంగా నవంబర్ 2025లో రష్యా నుంచి భారతదేశం ముడి చమురు దిగుమతులు రోజుకు సగటున 1.9 మిలియన్ బ్యారెల్స్‌తో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గ్లోబల్ రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ప్రొవైడర్ కెప్లర్ వెల్లడించిన వివరాల ప్రకారం నవంబర్ 2025లో రష్యా అతిపెద్ద ముడి చమురు కొనుగోలు దారుగా భారత్ నిలిచింది. ఈ నెలలో ఇప్పటి వరకు కార్గోలు సగటున రోజుకు 1.886 మిలియన్ బ్యారెల్స్ చమురు దిగుమతి చేసుకున్నాయి.

గణనీయ పెరుగుదల

నవంబర్ 2025లో చమురు దిగుమతులు అంతకుముందు నెలతో పోలిస్తే 17 శాతం పెరిగాయి. 2024లో ఇదే నెలతో పోలిస్తే దాదాపు 6 శాతం అధికమయ్యాయి. అలాగే 2023లో ఇదే నెలతో పోలిస్తే 12 శాతం పెరిగాయని కెప్లర్ డేటా వెల్లడించింది. నవంబర్ 21లోపు కొనుగోళ్లు పెరగడంతో భారతదేశానికి రష్యన్ క్రూడ్ దిగుమతి 5 నెలల గరిష్టానికి చేరుకుంటుందని భావిస్తున్నారు. ఎందుకంటే, నవంబర్ 21 నుంచే రోస్‌నెఫ్ట్‌లుకోయిల్‌పై అమెరికా ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అంతకుముందే భారీగా క్రూడ్‌ను దిగుమతి చేసుకున్నట్లు తెలుస్తుంది.

తగ్గుముఖం పట్టే అవకాశం

నవంబర్ 21 తర్వాత రష్యా నుంచి భారతదేశం చమురు దిగుమతులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, ఇది తాత్కాలికంగానే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది సరఫరా గొలుసులను పునర్వ్యవస్థీకరించడానికి వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు.





## ఉచితంగా ఐటీ కోర్సులు.. 87 వేల మందికి..

**న్యూఢిల్లీ:**అట్టడుగు వర్గాల యువతకు భవిష్యత్ తరపు డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణనిచ్చేందుకు టెక్ దిగ్గజం ఐబీఎం, నాస్కామ్ ఫౌండేషన్ జట్టు కట్టాయి. ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ప్రోగ్రాం కింద 87,000 మందికి శిక్షణనివ్వనున్నాయి. పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాల్లో ట్రైనింగ్ ఇచ్చి వారిలో ఉద్యోగ సామర్థ్యాలను పెంపొందించనున్నాయి. ఈ ప్రోగ్రాం కింద కృత్రిమ మేథ (ఏఐ), సైబర్‌సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ తదితర అంశాల్లో ఉచితంగా డిజిటల్ కోర్సులు, శిక్షణను అందిస్తారు. మెంటార్స్ నుంచి కూడా మద్దతు ఉంటుంది. 2030 నాటికి 3 కోట్ల మందికి శిక్షణనివ్వాలన్న ఐబీఎం లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు, భారతదేశవ్యాప్తంగా హైబ్రిడ్ విధానంలో అమలవుతుంది.

ప్రాజెక్ట్ ప్రభావం

అట్టడుగు వర్గాల యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలు అందుతాయి. భారతదేశంలో డిజిటల్ సమానత్వం పెరుగుతుంది. ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లు, పెద్ద కంపెనీలకు స్కిల్డ్ వర్క్‌ఫోర్స్ లభిస్తుంది. ఇది కేవలం శిక్షణ ప్రోగ్రాం మాత్రమే కాదు, భారతదేశ డిజిటల్ భవిష్యత్తుకు పునాది వేసే ప్రయత్నం.

# అమెరికాను వీడని తుపాకీ హింస



**వాషింగ్టన్:**అగరాజ్యం అమెరికా అన్ని రంగాల్లో అత్యంత వేగంగా దూసుకుపోతున్నప్పటికీ, తుపాకీ హింస ఆ దేశానికి మాయని మచ్చలా మారింది. తాజాగా వాషింగ్టన్ డీసీలోని ఇద్దరు వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్ సభ్యులపై జరిగిన కాల్పుల ఘటన కలకలం రేపింది. ఇది అమెరికా పౌరుల భద్రతను ప్రశ్నిస్తోంది. అంతేకాదు... ప్రభుత్వానికి పలు సవాళ్లను కూడా విసురుతోంది. ఈ ఏడాది అమెరికాలో చోటుచేసుకున్న ప్రధాన కాల్పుల ఘటనలను గుర్తు చేసుకుంటే... జనవరి 1వ తేదీ నుంచే న్యూయార్క్, ఇల్లినా యిస్‌లలో జరిగిన కాల్పులతో ప్రారంభమైన రక్తపాతం సంవత్సరం పొడవునా కొనసాగింది. నవంబరు 2025 నాటికి, దేశంలో 370కి పైగా మూక దాడులు నమోదు కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నది. ఈ ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 360కి పైగా ఉండగా, సుమారు 1,600 మంది గాయపడ్డారు. ఈ వరుస దాడులు అమెరికన్లను నిత్యం భయంలోకి నెట్టేస్తున్నాయి.

**ఆంటియోక్ హైస్కూల్‌లో కాల్పులు**

2025 ఆరంభంలోనే అంటే జనవరి 22న టెన్నెస్సీలోని నాష్‌విల్లేలో గల ఆంటియోక్ హైస్కూల్‌లో కాల్పుల ఘటన జరిగింది. 17 ఏళ్ల విద్యార్థి సోలోమన్ హెండర్సన్ పాఠశాల క్యాంటీన్ వద్ద తుపాకీతో కాల్పులు జరిపాడు. ఈ దాడిలో తోటి విద్యార్థిని జోస్సెలిన్ కొరియా ఎస్కలంటే మృతి చెందగా, మరొక విద్యార్థి గాయపడ్డాడు. అనంతరం దుండగుడు తనను తాను కాల్చుకున్నాడు. ఈ ఘటన పాఠశాలల్లో ఆయుధాలను నియంత్రించే కఠిన చట్టాల ఆవశ్యకతపై చర్చకు దారితీసింది.

**ఫ్లోరిడా స్టేట్ యూనివర్సిటీలో బీభత్సం**

ఏప్రిల్ 17న ఫ్లోరిడాలోని టలహస్సీలో ఉన్న ఫ్లోరిడా స్టేట్ యూనివర్సిటీ (ఎఫ్‌ఎస్‌యూ)లో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఒక విద్యార్థి విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ దాడిలో ఇద్దరు పౌరులు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. పోలీసులు తక్షణమే స్పందించి దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రశాంతంగా ఉండాల్సిన ఉన్నత విద్యా సంస్థల్లో ఈ విధంగా దాడులు జరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలకు గురయ్యారు.

**న్యూయార్క్ నైట్‌క్లబ్ కాల్పులు**

ఆగస్టు 17న బ్రూక్లిన్‌లోని క్రౌన్ హైట్స్‌లో ఉన్న 'టేస్ట్ ఆఫ్ ది సిటీ లాంజ్' అనే నైట్‌క్లబ్‌లో విచక్షణారహిత కాల్పులు జరిగాయి. ముఠాల మధ్య తలెత్తిన వివాదం కారణంగా జరిగిన ఈ దాడిలో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో కూడా భద్రత లేదనే భయాన్ని ఈ ఘటన మరింతగా పెంచింది.

మిషిగాన్ చర్చిపై దాడి

2025 సెప్టెంబరు 28న మిషిగాన్‌లోని గ్రాండ్ బ్లాంక్ టౌన్‌షిప్‌లోని ఒక ప్రార్థనా మందిరంపై భీకర దాడి జరిగింది. థామస్ జాకబ్ సాన్‌ఫోర్డ్ అనే దుండగుడు వాహనంతో చర్చిని ఢీకొట్టి, అనంతరం ఆయుధంతో కాల్పులు జరిపి, చివరకు భవనానికి నిప్పు పెట్టాడు. ఈ దాడిలో నలుగురు మరణించగా, ఎనిమిది మంది గాయపడ్డారు. ప్రార్థనా స్థలంలో జరిగిన ఈ దారుణం అమెరికాలో విద్వేష భావజాలం పెరుగుదలను సూచించింది.

**న్యూజెర్సీలో చిన్నారి బలి**

నవంబరు 15న న్యూజెర్సీలోని నెవార్క్‌లో జరిగిన కాల్పుల ఘటన.. చిన్నారులు కూడా బాధితులుగా మారడాన్ని చూపింది. ఈ దాడిలో 10 ఏళ్ల బాలుడు జోర్డాన్ గార్సియాతో సహా ముగ్గురు పౌరులు మరణించారు. అమాయక చిన్నారులు తుపాకీ తూటాలకు బలికావడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని, ఆందోళనను రేకెత్తించింది. ఈ నేపథ్యంలో చట్టాలను మరింత కఠినతరం చేయాలనే డిమాండ్ వినిపించింది. ఈ ప్రధాన ఘటనలతో పాటు 2025లో నమోదైన వందలాది ఇతర కాల్పుల ఘటనలను అమెరికా ప్రభుత్వానికి పెను సవాల్‌గా నిలిచాయి. ఆత్మరక్షణ పేరుతో తుపాకులను అందుబాటులో ఉంచుకోవడం అనేది దారుణాలకు దారి తీస్తున్నదనే వాదన సర్వత్రా వినిపిస్తోంది. తుపాకీ నియంత్రణపై రాజకీయ ప్రతిష్టంభన కొనసాగుతున్నంత కాలం ఈ రక్తపాతం ఆగదనే విషయాన్ని 2025 'ఘటనలు' మరోసారి స్పష్టం చేశాయి.

## వైట్‌హౌస్ సమీపంలో కాల్పులు

వెల్లడించాయి. కాల్పులు జరిగిన ప్రాంతం అత్యంత భద్రత ఉండే వైట్‌హౌస్ జోన్ పరిధిలోకి వస్తుందని అధికారులు తెలిపారు. యూఎస్ సీక్రెట్ సర్వీస్ అధికారులు, ఇతర ఏజెన్సీలు కాల్పులు జరిగిన ప్రాంతానికి చేరుకొని దర్యాప్తు మొదలుపెట్టాయి. కాల్పులు ఘటనపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. నేషనల్ గార్డ్స్‌పై కాల్పులు జరిపిన వ్యక్తిని మృగంతో పోల్చారు. కాల్పులు ఘటనకు మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు.

**ఇది దేశం మొత్తంపై జరిగిన దాడి: ట్రంప్**

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో జరిగిన కాల్పులు ఉగ్రచర్యే అని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఈసందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఈ కాల్పులకు కారణమని పరోక్షంగా ట్రంప్ విమర్శలు చేశారు. దీనిపై తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. 'ఇది ఒక దారుణమైన దాడి. విద్వేషపూరితమైన ఉగ్రవాద చర్య. ఇది మొత్తం దేశంపై జరిగిన దాడి. మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన దీన్ని మేం ఖండిస్తున్నాం' అని ట్రంప్ అన్నారు. కాల్పుల అనంతరం అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఈ భూమి పైనే ప్రమాదకర ప్రాంతమైన అఫ్గానిస్థాన్ (%ూటస్త్రష్ఠుఅఱర్ఝఅ%)కు చెందినవాడని పేర్కొన్నారు. అతడు జో బైడెన్ పరిపాలన సమయంలో యూఎస్‌లోకి ప్రవేశించాడన్నారు. ఈసందర్భంగా బైడెన్ అధికారంలో ఉన్నప్పుడు అఫ్గాన్ నుంచి దేశంలోకి వచ్చిన వారందరినీ తిరిగి విచారించాల్సిన అవసరం ఉందన్నారు. శరణార్థులు తమ మనుగడకే ప్రమాదకరమని వ్యాఖ్యానించారు.

# ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి

- నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్
- ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు




**మేడిపల్లి, నవంబర్ 27 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలో తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో మేడిపల్లి మండల కేంద్రం, కొండాపూర్, కల్వకోట, కట్లకుంట గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.

నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు తొలి విడత ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. నవంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రామాలు, 1172వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకంగా "దీక్ష దివాస్"

- అంబేద్కర్ చౌక్ మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ వద్ద స్థల పరిశీలన



రాజన్న సిరిసిల్ల బ్యూరో. నవంబర్ 27.(జనంసాక్షి). నవంబర్ 29 దీక్ష దివాస్ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తామని కరీంనగర్ మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నాయకులతో కలిసి మాట్లాడారు. నవంబర్ 29న దీక్ష దివాస్ సందర్భంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేనివారు ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతున్నారని అన్నారు. కొత్త తరానికి "దీక్ష దివస్"స్ఫూర్తిని అందించాలననే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవులను తృణపాయంగా వదిలేసి ఆనాడు కరీంనగర్ ఎంపీగా కొనసాగుతున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాజీనామా చేసి తిరిగి గెలిచారని గుర్తు చేశారు. నవంబర్ 29 జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం జిల్లాలోని అన్ని మండలాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని కోరారు. మీడియా సమావేశం అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద దీక్ష దివాస్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ అరుణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'కళ్యాడపు ఆగయ్య కుటుంబానికి'

# ఐదు లక్షల సాయం ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనంసాక్షి):** ఎన్టీఆర్ వీరాభిమాని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తి శేషులు కళ్యాడపు ఆగయ్య దశ, దిన కర్మ గురువారం రోజున కరీంనగర్‌లోని మధు గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు హాజరై ఆగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఆగయ్య చనిపోవడం ఎంతో బాధాకరమని పార్టీకి ఆయన లేని లోటు పూడ్చడం సాధ్యం కాదని అన్నారు. ఏపి ముఖ్యమంత్రి బాబు నాయుడు సూచన మేరకు ఆగయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చి ఐదు లక్షల (రూ.5,00,000) రూపాయలు ఆర్థిక సహాయంగా అందిస్తామని ప్రకటించారు. ఆగయ్య మనమరాలు చదువు బాధ్యత మొత్తం పార్టీనే భరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆగయ్య చనిపోవడం ఎంతో బాధాకరమని ఆగయ్య దశ దినకర్మకు విచ్చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులుకి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు ఎల్లప్పుడూ ఆగయ్య కుటుంబానికి అండగా ఉంటుందని ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు ఆవు నూరి దయాకర్ రావు, దామెర సత్యం, రొడ్డ శ్రీనివాస్, ఎర్రవెల్లి రవీందర్, తీగుట్ల రమేష్ కుమార్, రొడ్డ శ్రీధర్, ఆకుల కాంతయ్య, లొంక భాస్కర్ శర్మ, దాసరి రామకృష్ణారెడ్డి, సంద బోయిన రాజేశం, మోరే ప్రభాకర్, ఎర్రవెల్లి వినిత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్ జారీ

- నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- 92 సర్పంచ్, 866 వార్డు స్థానాలకు ఎన్నికలు
- నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ పమేలా
- 33 కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు
- సీపీ గౌష్ ఆలం స్వయంగా పర్యవేక్షణ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతకు గురువారం నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి గురువారం రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. వెదిర, వెలిచాల గ్రామాల ఎన్నికల నామినేషన్ల కోసం ఏర్పాటైన కేంద్రంలో హెల్ప్‌డెస్క్, సిట్టింగ్ ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సపోర్టింగ్ స్టాఫ్‌ను పరిశీలించారు. నోటీసు బోర్డులపై అంటించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేసిన కలెక్టర్.. నామినేషన్ ఫారాలు తీసుకున్నవారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, దాఖలైన నామినేషన్ల రోజువారీ రిపోర్టులను జిల్లా కేంద్రానికి సకాలంలో పంపాలని అధికారులను ఆదేశించారు. ఇదిలావుంటే.. తొలి విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా జిల్లా వ్యాప్తంగా 33 నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. గురువారం ఆయన స్వయంగా పలు నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కూడా సందర్శించిన సీపీ.. ఎన్నికల నియమావళి కఠినంగా అమలు చేస్తామని, నేర చరిత్ర ఉన్నవారిని బైండోవర్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రశాంత, నిష్పక్షపాత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.కలెక్టర్ వెంట రామడుగు తహసీల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ తదితరులు ఉన్నారు. సీపీ పర్యటనలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్సైలు రాజు (రామడుగు), వంశీకృష్ణ (గంగాధర), నరేష్ రెడ్డి (చొప్పదండి) తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 29 నుంచి జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

- 717 నమూనాలతో ఘనంగా నిర్వహణ
- 7 జూనియర్, 7 సీనియర్ మోడల్స్ రాష్ట్రస్థాయికి
- ఇన్‌స్పైర్ అవార్డ్స్‌కు 126 నమూనాలు.. 13 ఎంపిక
- మెయిన్ థీమ్ : అభివృద్ధి చెందిన భారత్ - స్వయంసమృద్ధ భారత్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లాలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1 తేదీల్లో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-2025 మరియు ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన-2024 ఘనంగా నిర్వహించనున్నారు. కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలను వేదికగా ఈ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చైర్‌పర్సన్‌గా, జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య కన్వీనర్‌గా, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి కో-కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

గురువారం అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జరిగిన సన్నాహక సమావేశంలో జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా సృజనాత్మకతకు మారుపేరని, ప్రతి సంవత్సరం జపాన్ పర్యటనకు ఎంపికైన విద్యార్థులు ఈ జిల్లానే చెందడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ఈసారి మొత్తం 717 నమూనాలు నమోదయ్యాయని, వీటిలోంచి 7 జూనియర్, 7 సీనియర్ మోడల్స్‌ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనకు 126 నమూనాలు వచ్చాయని, వాటిలోంచి 13ని రాష్ట్రస్థాయికి పంపుతామని వివరించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కలెక్టర్ పమేలా సత్పతి విశ్వాసంతో పాఠశాలను వేదికగా ఎంచుకోవడం గౌరవంగా భావిస్తున్నామని, మధ్యాహ్న భోజనంతో సహా అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రదర్శన మెయిన్ థీమ్ 'అభివృద్ధి చెందిన భారత్ - స్వయంసమృద్ధ భారత్'గా ఉండగా, సుస్థిర వ్యవసాయం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, హరిత శక్తి, నీటి సంరక్షణ, ఆరోగ్య-పరిశుభ్రత తదితర సబ్ థీమ్‌లపై నమూనాలు ప్రదర్శితమవుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కట్ట ఆనందం, డీసీఈబీ కార్యదర్శి భగవంత్ రావు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ సమన్వయకర్త అనంత చార్య, మిల్కూరి శ్రీనివాస్, జిల్లా ప్రణాళిక సమన్వయకర్త, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి ఎస్ఎస్‌టీ ఎలక్షన్ చెక్‌పోస్ట్ ఇంచార్జి కలెక్టర్ తనిఖీ

రుద్రంగి ఆర్ఓ కేంద్రం పరిశీలన, అధికారులకు సూచనలు



**రుద్రంగి నవంబర్ 27 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులో రుద్రంగి వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలని ఆదేశించారు.అనంతరం రుద్రంగి లో ఏర్పాటు చేసిన ఆర్ఓ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. హెల్ప్ డెస్క్,పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ,సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ పుష్ప లత, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్

**సైదాపూర్ నవంబర్ 27 (జనం సాక్షి) :** ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఏ ఒక్కరూ పాల్పడవద్దని మండలంలోని సోమరం గ్రామంలో రాజకీయ నాయకులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన ఎలక్షన్ నియమావళి అవగాహన సదస్సులో హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు కట్టుబడి పని చేయాలన్నారు. యాబై వేలకు మించి నగదు తీసుకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని లేని పక్షంలో ఆ నగదుని సీజ్ చేస్తామన్నారు.అలానే గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు అల్లర్లకు ఎవరూ పాల్పడవద్దని, ఒక వేళ ఎక్కడైనా గొడవలు జరిగితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, ఎలక్షన్ కు సంబంధించి ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోదలిస్తే సువిధ యాప్ ద్వారా దరఖాస్తుచేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు,అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సైదాపూర్ ఏఎస్ఐ తిరుపతి గౌడ్, కానిస్టేబుళ్లు సాయినాథ్ రెడ్డి,అజయ్,తీగల సాయి క్రిష్ణ గౌడ్ మహిళ పోలీసులు స్రవంతి,పూజ హోమ్ గార్డ్ రాజయ్య గ్రామస్తులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌డ్యాం పేల్చారన్నది బీఆర్ఎస్ బోగస్ ప్రచారం

- ఇసుక మాఫియాకు మూలం బీఆర్ఎస్ నాయకులే
- కాంక్రీట్‌కు, గుండ్రాయికి తేడా తెలియని కౌశిక్
- హరీష్ రావును రాజీనామా వరకు తీసుకెళ్లిన కుట్ర
- ఎఫ్ఎస్ఎల్ నివేదిక వచ్చాకే బాధ్యులపై చర్య : ప్రణవ్



**జమ్మికుంట, నవంబర్ 27 (జనంసాక్షి):** హుజూరాబాద్ నియోజకవర్గంలోని శంభునిపల్లి-గుంపుల చెక్‌డ్యాం పేల్చేశారని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, ఇది బోగస్ ఆరోపణలకు ఆస్కార్ అవార్డు ఇవ్వదగిన పార్టీ అని హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధ్వజమెత్తారు. గురువారం జమ్మికుంటలోని వినాయక గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చెక్‌డ్యాం కుంగిపోవడానికి కారణం నాసిరకం నిర్మాణమేనని, ఇసుకపైనే డ్యాం కట్టడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని స్పష్టం చేశారు. 2022లోనే ఈ చెక్‌డ్యాం కుంగిపోయిందని, అప్పట్లోనే విలాసగర్, తనుగుల, మల్లారెడ్డిపల్లి, పెద్దపల్లి జిల్లాలో మరో నాలుగు చెక్‌డ్యాంలు కూలిపోయాయని, ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలో జరిగినవేనని ప్రణవ్ గుర్తు చేశారు. ఇసుక దందా, క్వారీలను మొదలుపెట్టింది బీఆర్ఎస్ నాయకులేనని, కమిషన్ కోసం నాణ్యత లేకుండా నిర్మాణాలు చేయించారని మండిపడ్డారు. చెక్‌డ్యాం పేల్చారంటే ఆ ఆనవాళు చుట్టుపక్కల ఉంటాయని, చిన్న పటాకా పేలినా చల్లాచదరవుతుందని, కానీ ఇక్కడ ఎలాంటి ఆనవాళ్లూ కనిపించలేదని ప్రశ్నించారు.

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు విసిరిన సవాలుకు కాంక్రీట్‌కు, గుండ్రాయికి తేడ తెలియని కౌశిక్ రెడ్డి స్పందించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. కాంక్రీట్‌లోనా లేక దూరంగా ఉన్న రాళ్లలోనా జిలేటిన్ స్టిక్స్ పెడతారా? అని ప్రణవ్ నిలదీశారు. కౌశిక్ రెడ్డి మెదడు సరిగ్గా పనిచేయడం లేదని, పిచ్చిగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. హరీష్ రావును కౌశిక్ రెడ్డి మాయలో పడేసి రాజకీయాల నుంచి రాజీనామా చేయించే స్థాయికి తీసుకొచ్చాడని, నీటిపారుదల శాఖలో ఐదేళ్ల అనుభవం ఉన్న హరీష్ రావు ఇలాంటి బోగస్ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. గుంపుల రామభద్రస్వామి సాక్షిగా బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారం చేస్తోందని ప్రణవ్ మండిపడ్డారు. మరో నాలుగైదు రోజుల్లో ఎఫ్ఎస్ఎల్ పూర్తి నివేదిక వచ్చాక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిని ఏ మాత్రం ఊరుకోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ-మండల అధ్యక్షులు రమేష్, పరశురాం, మహిళా నేతలు రేణుక, స్వప్న, సీనియర్ నాయకులు ప్రతి కృష్ణారెడ్డి, గుడెపు సారంగపాణి, ఆరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, సదానందం, శివ, సలీం, శ్రీను, రామస్వామి పాల్గొన్నారు.

# అసత్యపు ఆరోపణలకు పెట్టింది పేరు బిఆర్ఎస్

- గతంలో మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం వాస్తవం కాదా..?
- చెక్ డ్యామ్‌ల నిర్మాణం పై విజిలెన్స్ విచారణ జరిపించాలి



**మంథని, నవంబర్ 27 (జనంసాక్షి):**
విజిలెన్స్ విచారణ జరిపించాలిమంథని: అసత్యపు ఆరోపణలకు మారుపేరు బీఆర్ఎస్ నాయకులని టిపిసిసి ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, న్యాయవాది శశిభూషణ్ కాచే మండిపడ్డారు. గురువారం మంథని పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరుపై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యాంలు కూలిపోవడంపై మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. గుంపుల వద్ద మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం నాణ్యత లోపంతో కూలిపోతే బాంబులుతో పేల్చి వేశారని బీఆర్ఎస్ నాయకులు అనడం హాస్యస్పదమని తెలిపారు. అసత్యపు ఆరోపణలు వారు మానుకోవాలని సూచించారు. గతం ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోతే బాంబులతో పేల్చారని అప్పుడు అసత్యపు ఆరోపణలు చేస్తూ తెలంగాణ, మహారాష్ట్ర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇప్పించారని గుర్తు చేశారు. మానేరు పై దాదాపు రూ. 300 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాంలు గాలికి కూలిపోయి వరదల్లో కొట్టుకుపోయాయని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సంఘటన జరిగితే కుంగిపోవడం, ప్రస్తుత ప్రభుత్వంలో సంఘటన జరిగితే పేల్చివేయడం అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఓడేడు మానేరుపై నిర్మించిన బ్రిడ్జి గాలివానికి కొట్టుకుపోయింది నిజం కాదా అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. మాజీ నీటి పారుదల శాఖ మంత్రి స్వీయ పర్యవేక్షణలో నిర్మించిన కాళేశ్వరం బ్యారేజ్, చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు నాసిరకంతో నిర్మించి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వ కట్టడాల పైన విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి వెంటనే గత ప్రభుత్వ ప్రతినిధుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు గత ప్రభుత్వ అవినీతిపైన ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాత్రికేయుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, ఆర్టిఏ సభ్యుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు శంకర్, పర్షవన మోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# "ఆరోగ్య మహిళ" వైద్య పరీక్షలు తప్పనిసరి

- టీఎన్జీవో భవన్‌లో మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 27 (జనంసాక్షి):**
జిల్లాలోని మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలను మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ టీఎన్జీవో సంఘ భవనంలో ఎన్జీవోల సంఘం, జిల్లా వైద్యారోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. సుమారు 50 వేల రూపాయలు విలువచేసే 45 రకాల పరీక్షలు ఈ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఈ పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే టీఎన్జీవో భవన్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతాయని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందులో భాగంగా టీఎన్జీవో భవన్లో 300 మంది అంగన్వాడీ సిబ్బంది సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే మహిళా ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బందితోపాటు అపోలో రీచ్, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వైద్యులు ఈ సేవలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సనా, ఉమాశ్రీ, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగేం లక్షణ్ రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక విద్యార్థి గ్రీన్ అవేర్‌నెస్ మాస్ ప్లాంటేషన్

- మొక్క నాటే చిన్న చర్యే భవిష్యత్తుకు పెద్ద రక్షణ
- చెట్లు రాబోయే తరాలకు ఇచ్చే జీవ ఉపహారం : ఈసీజీ ఫౌండేషన్





**హయత్ నగర్, నవంబరు 27 (జనం సాక్షి) :** తుర్కాయంజాల్‌లోని సెయింట్ పాల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో పర్యావరణ పరిరక్షణలో యువత పాత్రను బలోపేతం చేయడం, భవిష్యత్ తరాలకు పచ్చగా, ఆరోగ్యంగా ఉండే ప్రపంచాన్ని అందించడం లక్ష్యంగా ఈసీజీ ఫౌండేషన్ సెయింట్ పాల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఇండస్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లు సంయుక్త ఆధ్వర్యంలో దేశంలోనే చారిత్రాత్మక విద్యార్థి గ్రీన్ అవేర్‌నెస్ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవం లో భాగంగా 10,000 మొక్కలు నాటగా, 2,000 మంది విద్యార్థులు, 200 మంది అధ్యాపకులు, ఈసీజీ సంస్థ వాలంటీర్లు పాల్గొని, పర్యావరణ భాధ్యతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గారెత్ విన్స్ ఓవెన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు.

గౌరవ అతిథులుగా అజయ్ మిశ్రా ఐఏఎస్ రిటైర్డ్ నేషనల్ చైర్మన్, యుఎన్‌ఏ సీసీసీ, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎనర్జీ శాఖ తెలంగాణ, డాక్టర్ బి. ప్రభాకర్, ఐఎఫ్ఎస్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, తెలంగాణ, ప్రొఫెసర్ డాక్టర్ జి.వి. ప్రకాష్ సర్జికల్ గ్యాస్ట్రో స్పెషలిస్ట్, ప్రొఫెసర్. జె. రామస్వామి ప్రసిద్ధ విద్యావేత్త, మాజీ ప్రిన్సిపల్, అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీకాంతం ఐఏఎస్ రిటైర్డ్, మాజీ జేఈవో, టిటిడి, ఈసీజీ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ వి మార్కండేయులు మాట్లాడుతూ "చెట్టు నాటటం కేవలం కార్యక్రమం కాదు, అది రాబోయే తరాలకు ఇచ్చే జీవ ఉపహారం. మొక్క నాటే చిన్న చర్యే భవిష్యత్తుకు అత్యంత పెద్ద రక్షణ. విద్యార్థులు నేలని తాకినపుడు, పర్యావరణంతో ఉన్న అనుబంధం పెరుగుతుంది. వారి మనసుల్లో సానుభూతి, ప్రేమ, బాధ్యత, జీవంపై గౌరవం పెరుగుతుంది. చెట్లే ఆక్సిజన్, వర్షాలు, నేల, వాతావరణం అంటే జీవం. ప్రతి విద్యార్థి జీవితంలో 100 చెట్లు నాటితే భారత భవిష్యత్తులో వాతావరణ సంక్షోభమే ఉండదు." ఈసీజీ ఫౌండేషన్ పచ్చదనం కార్యక్రమాలను ప్రతి పాఠశాల, కళాశాలలో విస్తరించడానికి కట్టుబడి ఉందని చెప్పారు.

ఈసీజీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ రంగంలో భారత స్థానం, చెట్ల వైద్య ప్రాధాన్యత, మానసిక ఆరోగ్యంపై వాటి ప్రభావాన్ని వారు వివరించారు. తెలంగాణలోనే అతిపెద్ద విద్యార్థుల ఆధారిత పచ్చదనం ఉద్యమంగా నిలిచి యువతలో పర్యావరణ బాధ్యత, నాయకత్వం, ఆరోగ్యకరమైన జీవనవైఖరిని నిర్మించడంలో చరిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని వారు తెలియజేశారు. "చెట్ల పెరుగుదలలో భారత్ ప్రపంచంలో ప్రముఖంగా ఉన్నా, జనాభా అటవీ నిష్పత్తి పరంగా ఇంకా దూరం ప్రయాణించాలి. పచ్చదనం జీవన శైలిగా మారితే భారతదేశం ప్రపంచంలో పర్యావరణ సంతులనం కలిగిన దేశంగా నిలుస్తుందని వారు అన్నారు. చెట్లు కాలుష్యాన్ని తగ్గిస్తాయి, శ్వాసకోశ, గుండె వ్యాధులను తగ్గిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చెట్ల మధ్య గడిపే సమయం ఆందోళన, ఒత్తిడి, దుఃఖం, కోపం, దాడి స్వభావం తగ్గిస్తుందని వారు తెలియజేశారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, భావోద్వేగ స్థిరత్వం, మూడ్ బాలన్స్ పెరుగుతుందని, "ఆరోగ్యమైన పర్యావరణం ఆరోగ్యమైన మనసులను చేస్తుంది. ఆరోగ్యమైన మనసులు ఆరోగ్యమైన దేశాన్ని నిర్మిస్తాయి." అని వారు తెలిపారు. ప్రతి విద్యాసంస్థ ఏడాదిలో కనీసం ఒక ప్లాంటేషన్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసీజీ సభ్యులు కుర్మారావు సత్తారు, కోట్ల సుధీర్, ప్రొఫెసర్ జె. రామస్వామి, డాక్టర్ వి. మార్కండేయులు, సుదర్శన్, అల్లం నాగేశ్వరరావు, డాక్టర్ ఆదిత్య, బుర్ర శ్రీనివాస్, రాఘవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో దేశభక్తి జ్వాలను రగిల్చే
# మహా వేదిక.. ఎన్‌సీసీ

- క్రమశిక్షణ, నాయకత్వం, సేవాగుణం.. మూడూ ఒకేచోట
- ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫాం యూత్ సంస్థగా ఎన్‌సీసీ గొప్పతనం
- ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవ వేడుకలు
- "ప్రతి బడిలో యోగ, కరాటే తప్పనిసరి చేయాలి" : అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, నవంబర్ 27 (జనంసాక్షి) :** నిష్టతో కూడిన క్రమశిక్షణ, అచంచల దేశభక్తిని పెంపొందించే అత్యుత్తమ మార్గాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ కాప్స్(ఎన్సిసి) ప్రధానమైన ఒక అంశమని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఎన్సిసి దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ పరిధి మియాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన గావించి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ని అందజేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ మియపూర్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఎంతో శుభ పరిణామమని, ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఎన్సిసి కార్యక్రమాలను, ఇతరత్రా జాతీయ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం దేశ అభ్యున్నతికి ఒక గొప్ప నిదర్శనంగా పేర్కొన్నారు. ఎన్సిసి యొక్క ప్రధాన లక్ష్యం పాఠశాల మరియు కళాశాల విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తితోపాటు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచే గొప్ప నాయకత్వ లక్షణాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో భవిష్యత్తు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి అన్వేషించిన మార్గాలలో నుండే ఎన్సిసి వ్యవస్థ పుట్టిందని అరికెపూడి గాంధీ అభిప్రాయపడ్డారు. భారతదేశంలోని 780 జిల్లాల్లో 713 జిల్లాలకు విస్తరించి ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫాం ధరించిన యువజన సంస్థగా ఎన్సిసి కీర్తింపబడుతుందన్నారు. విద్యార్థులకు ప్రాథమిక సైనిక శిక్షణ, డ్రిల్ మరియు ఆయుధాల వినియోగం వంటి వాటిపై శిక్షణ ఇస్తారని ఆయన తెలియజేశారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పెపొందించే యోగ, కరాటే లాంటివి విధిగా నిర్వహించాలని సూచిస్తూ, ప్రభుత్వ పాఠశాలలకు ఎల్లపుడూ తనవంతు కృషిని అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు వసుందరను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసఫ్, ఉపాధ్యాయులు మదన్ మోహన్, బాల్ రెడ్డి, వీణ, శ్రీలక్ష్మి, ఎన్సిసి ఇంచార్జ్ హిమబిందు, స్థానిక నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా, జాఖీర్, వెంకటేశ్వరరావు, సుప్రజ, చంద్రకళ, జ్యోతి, నరేష్ నాయక్, వెంకటేష్ గౌడ్, సాంబయ్య, రాజేశ్వరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 'నువ్వు నాకు వద్దు.. అక్కడే చావు'

- ఐదు నెలల నవవధువు ఉరివేసుకుని ఆత్మహత్య
- వంట రాకపోవడం, చదువు తక్కువ అంటూ నిత్యం వేధింపులు
- పుట్టింటికి పంపిన భర్త.. మరుసటి రోజు ఫోన్‌లో దూషణలు
- అల్లుడిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్



**పరిగి, నవంబర్ 27 (జనంసాక్షి) :** వివాహమై ఐదు నెలలు కూడా కాకముందే భర్త వేధింపులు తాళలేక నవవధువు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలం మల్లెమోనిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ధరూరు మండలం గడ్డమీద గంగారం గ్రామానికి చెందిన శిరీష (21)ను మల్లెమోనిగూడెంకు చెందిన శివలింగంతో ఏడాది కిందటే కాకుండా, కేవలం ఐదు నెలల క్రితమే పెళ్లి చేశారు. పెళ్లి తర్వాత వంట సరిగా రాకపోవడం, తనకంటే తక్కువ చదువుకుందని శివలింగం శిరీషను తరచూ వేధించేవాడు. ఈ వేధింపులతో విసిగిపోయిన శిరీష ఒకరోజు తిరగబడగా, ఆగ్రహంతో ఆమెను పుట్టింట్లో దించేసి వచ్చేశాడు. మరుసటి రోజు శివలింగం ఫోన్ చేసి "నువ్వు నాకు అక్కర్లేదు.. అక్కడే చావు" అంటూ తీవ్రంగా దూషించాడు. భర్త మాటలు తట్టుకోలేని శిరీష.. తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తమ కూతురు మరణానికి అల్లుడు శివలింగమే పూర్తి బాధ్యత వహించాలని, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని శిరీష తల్లిదండ్రులు పరిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దీక్షాదివస్ కేవలం పార్టీ కార్యక్రమం కాదు

**ఇది తెలంగాణ పోరాట గాథను ప్రజలకు గుర్తు చేసే రోజు- మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి**

**పీర్జాదిగూడ పార్టీ కార్యాలయంలో దీక్షాదివస్ సన్నాహక సమావేశం**

**-తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లనున్న బీఆర్ఎస్**

**బోడుప్పల్-జనంసాక్షి :** ఈ నెల 29వ తేదీన జరగనున్న "దీక్షాదివస్" కార్యక్రమం విజయవంతం చేసేందుకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రధానకార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న నాయకుడు మహానేత కేసీఆర్ చేసిన గొప్ప పోరాటం, వేలాది మంది విద్యార్థులు, యువత చేసిన త్యాగాలు మరియు ఉద్యమ నాయకత్వం చూపిన దీక్షలు, నిరాహార దీక్షలు, ఆత్మాహుతులు వంటి చారిత్రక ఘటనలను ప్రజలకు మరోసారి గుర్తుచేయడం. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, అమర వీరుల స్థూపాలకు పాలాభిషేకం, వృద్ధాశ్రాయాలలో పండ్లు పంపిణీ చేయడం, తెలంగాణ ఉద్యమ చరిత్ర యొక్క ఛాయ చిత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరు మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, 14డివిజన్ అధ్యక్షుడు జావిద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, కిరణ్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్, జోగి రెడ్డి, శంకర్ గౌడ్ శ్రీరాములు గౌడ్ ప్రసాద్ అక్షత్, యాదవ్ మల్ల వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్ రాధాకృష్ణన్ రావు, జగన్ రెడ్డి, నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీను, అశోక్ రెడ్డి, సోమేష్ గౌడ్, లింగారెడ్డి, అమర్ పటేల్, కృష్ణమూర్తి అంజయ్య నాగిరెడ్డి లక్ష్మీనారాయణ, శివరాజ్, అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్, కైసర్ రమణారెడ్డి పాల్గొన్నారు.


# దీక్షాదివస్ కేవలం పార్టీ కార్యక్రమం కాదు

**ఇది తెలంగాణ పోరాట గాథను ప్రజలకు గుర్తు చేసే రోజు- మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి**

**పీర్జాదిగూడ పార్టీ కార్యాలయంలో దీక్షాదివస్ సన్నాహక సమావేశం**

**-తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లనున్న బీఆర్ఎస్**





**బోడుప్పల్-జనంసాక్షి :** ఈ నెల 29వ తేదీన జరగనున్న "దీక్షాదివస్" కార్యక్రమం విజయవంతం చేసేందుకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రధానకార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న నాయకుడు మహానేత కేసీఆర్ చేసిన గొప్ప పోరాటం, వేలాది మంది విద్యార్థులు, యువత చేసిన త్యాగాలు మరియు ఉద్యమ నాయకత్వం చూపిన దీక్షలు, నిరాహార దీక్షలు, ఆత్మాహుతులు వంటి చారిత్రక ఘటనలను ప్రజలకు మరోసారి గుర్తుచేయడం. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, అమర వీరుల స్థూపాలకు పాలాభిషేకం, వృద్ధాశ్రాయాలలో పండ్లు పంపిణీ చేయడం, తెలంగాణ ఉద్యమ చరిత్ర యొక్క ఛాయ చిత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరు మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, 14డివిజన్ అధ్యక్షుడు జావిద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, కిరణ్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్, జోగి రెడ్డి, శంకర్ గౌడ్ శ్రీరాములు గౌడ్ ప్రసాద్ అక్షత్, యాదవ్ మల్ల వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్ రాధాకృష్ణన్ రావు, జగన్ రెడ్డి, నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీను, అశోక్ రెడ్డి, సోమేష్ గౌడ్, లింగారెడ్డి, అమర్ పటేల్, కృష్ణమూర్తి అంజయ్య నాగిరెడ్డి లక్ష్మీనారాయణ, శివరాజ్, అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్, కైసర్ రమణారెడ్డి పాల్గొన్నారు.


# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- మహిళల ఔత్సాహిక పారిశ్రామిక అభివృద్ధి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, నవంబర్ 27 (జనంసాక్షి) :** జిల్లాలోని మహిళలు ప్రభుత్వం అందించే సహకారాలను అందుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఔత్సాహిక మహిళ పారిశ్రామికవేత్తల అవగాహన సమావేశంలో హాజరైన మహిళలకు పిలుపునిచ్చారు. మహిళల పారిశ్రామిక అభివృద్ధి పై వీ హబ్ మరియు సర్ఫ్ సంస్థ సంయుక్తంగా జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగంలో ఎదిగి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, వీలైనంత మేరకు వివిధ రంగాలలో మహిళలకు అవకాశం కల్పించేందుకు బాటలు వేస్తుందని అన్నారు. వీ హబ్ ద్వారా కాలేజీల్లో చదువుతున్న బాలికలకు విద్య తర్వాత ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఉద్యోగాలపై మాత్రమే కాకుండా నూతనంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన అవగాహన కల్పించామని అన్నారు. వీ హబ్ ద్వారా అందించే అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వీ హబ్ రీజినల్ సెంటర్ త్వరలో పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిలో జిల్లాలోని మహిళలందరూ రిజిస్టర్ అయి నూతన కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లాలోని మదర్ థెరిస్సా, ట్రినిటీ, మరియు జెఎన్టియు మంథని కళాశాలకు, సంబంధించిన విద్యార్థిని, విద్యార్థుల లతోపాటు స్వశక్తి సంఘాల మహిళలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పీడియాట్రిక్ వైద్యులతో సంకల్ప్ కార్యక్రమం

**పెద్దపల్లి, నవంబర్ 27(జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ , జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ సమన్వయ అధికారి డా. శ్రీధర్ తో కలిసి మాతా-శిశు కేంద్రంలోని పీడియాట్రిక్ వైద్యులతో "సంకల్ప్" కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల వార్డులోని ఇంక్యుబేటర్లు, ఫోటోథెరపీ యూనిట్లు పరిశీలించి, శిశు మరణాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం, బంధంపల్లి, రంగంపల్లి బస్తీ దవాఖానలను సందర్శించారు. దవాఖానలలోని ఓపి రిజిస్ట్రర్లు, అటెండెన్స్ రిజిస్ట్రర్లు తనిఖీ చేసి ఓపి సంఖ్యను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు పూర్తి కాలపు డోసులతో అందించాలని, సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిషన్లతో పాటు ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి శ్రీరాములు, వైద్యాధికారి లక్ష్మీ భవాని, క్వాలిటీ మేనేజర్ అనీల్ మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకతవ్యాల తరలింపులో ఇద్దరు యువకులు అరెస్ట్

- రూ.2 లక్షల విలువైన ఎండీఎంఏ స్వాధీనం
- అయ్యప్ప సొసైటీలో చాకచక్యంగా అరెస్ట్

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** బెంగళూరు నుంచి మాదక డ్రగ్స్ తరలించి హైదరాబాద్‌లో అమ్ముతూ జులాయిగా తిరుగుతున్న ఇద్దరు యువకులను మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. జల్సాలకు అలవాటు పడి మత్తు పదార్థాలకు బానిసైన ఈ ఇద్దరూ బెంగళూరు, గోవా నుంచి ఎండీఎంఏ డ్రగ్స్ సేకరించి హైదరాబాద్‌లో భారీ మొత్తానికి అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్టు పోలీసుల రహస్య సమాచారంతో తేలింది. అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో 15 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను ఇతరులకు అమ్మేందుకు వచ్చిన సమయంలో ఎస్ఓటీ బృందం చాకచక్యంగా అదుపులోకి తీసుకుంది. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.2 లక్షల విలువైన 15 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# నేడు , రేపు సూరారంలో జిల్లా సైన్స్ ఫేర్

**జిల్లా విద్యా శాఖ అధికారిని విజయ కుమారి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని (సైన్స్ ఫేర్), జిల్లా స్థాయి ఎగ్జిబిషన్, ప్రాజెక్ట్ కాంపిటీషన్ లు, ఇన్స్‌పైర్ అవార్డుల ప్రధాన కార్యక్రమం ఈ నెల 28 29 , కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గక వర్గంలోని సూరారం సీ.ఎం.ఆర్ కాలేజీలో జరగనుంది. దీనికి సంబంధించి జిల్లా విద్యా శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. 15 మండలాలకు చెందిన మండల విద్యా శాఖ అధికారులు, టెక్నికల్ సపోర్టింగ్ బృందం, సపోర్టింగ్ స్టాఫ్, ఇద్దరు డాక్యుమెంటేషన్, కల్చరల్ బృందాలను ఏర్పాటు చేసారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న సైన్స్ ఫేర్‌కు టీం మెంబర్స్ అంతా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. కాంపిటీషన్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారంతా తప్పకుండా ఎగ్జిబిషన్‌లో పాల్గొనాలని విద్యాశాఖ అధికారి విజయ కుమారి సూచించారు.

# బాల్యవివాహాలను సమూలంగా అరికడదాం





- సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ భారతరాణి
- వంద రోజుల బాల్యవివాహ నిరోధ కార్యాచరణ ప్రారంభం
- 2030లోపు ఖమ్మం జిల్లాను బాల్యవివాహ రహితంగా చేయాలి
- బాలికలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచన
- విజేతలకు బహుమతులు.. అందరూ ప్రతిజ్ఞ

**ఖమ్మం, నవంబర్ 27(జనంసాక్షి):** "ఈ రోజు నుంచి ఖమ్మం జిల్లాలో ఒక్క బాల్యవివాహం కూడా జరగకుండా చూద్దాం" అంటూ జిల్లా బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) చైర్‌పర్సన్ గుంటుపల్లి భారతరాణి పిలుపునిచ్చారు. జాతీయ బాల్యవివాహ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎయిడ్ సంస్థ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం గాంధీ చౌక్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో వంద రోజుల బాల్యవివాహ నిరోధ కార్యాచరణ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.

ముఖ్య అతిథిగా హాజరైన భారతరాణి మాట్లాడుతూ.. బాల్యవివాహ నిర్మూలన ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని, 2030లోపు ఖమ్మం జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని బాలికలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ.. బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలపై నిరంతర అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించి, సమస్యలు తెలియజేయడానికి చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి ఫోన్ చేయాలని కోరారు.

జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు, ఎయిడ్ సంస్థ డైరెక్టర్ వాణి హరిప్రసాద్ రావు, డాక్టర్ బిందుశ్రీ తదితరులు మాట్లాడారు. బాలికలు కౌమార దశలో రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం వ్యాసరచన, రంగవల్లుల పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు, మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమ ముగింపులో "బాల్యవివాహాలు జరపము.. ప్రోత్సహించము" అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ బాధ్యులు ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్, వుమన్ హబ్ బాధ్యులు సమిరీన్, నరేష్, భాస్కర్, రాందాస్, రవీందర్, రవిచంద్ర తదితరులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనరల్ సీట్లలోను బీసీలు పోటీ చేయవచ్చు

- తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్ సిటీ, నవంబర్ 27(జనంసాక్షి):** దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ పరిధిలోనే ఉండి ఎదగాలని జనరల్ కేటగిరీలో పోటీ చేయరాదని బీసీ ప్రజల మనసుల్లో నాటారని దీని ప్రకారం బీసీలకు కేవలం రిజర్వేషన్ స్థానాలపై పరిమితమై జనరల్ ( ఓపెన్) స్థానాలలో పోటీ చేయడం లేదని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, బీసీ స్థానాలలో పోటీ చేయడం అసాధ్యం అని నమ్మేలా అగ్రకుల ఆధిపత్యం కాపాడే ఒక రాజకీయ వ్యూహంలో భాగమని అన్నారు. రిజర్వేషన్ విధానం బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు సైతం సామాజిక న్యాయం కల్పించే సాధనం అయినా రాజకీయ పార్టీలు రిజర్వేషన్ విధానాన్ని ఆధారంగా మలిచాయని అన్నారు. జనరల్ సీట్లలో మీకు గెలుపు చాన్స్ లేదు మీరు రిజర్వ్ సీట్లలోని సురక్షితం అనే సందేశాన్ని పదే పదే ప్రచారం చేశారని ఫలితంగా బీసీలలో జనరల్ సీటు అంటేనే అగ్రకులానికే అనే ఆలోచన లోతుగా పాతకపోయిందని జనరల్ సీట్లలో బీసీలను మాత్రం దూరంగా ఉంటే రాజకీయ వ్యూహాలు డబ్బు, మద్యం, ఖండ బలం, బంధు ప్రభావం అన్న అస్త్రాలతో జనరల్ స్థానాలలో అగ్రకుల అభ్యర్థులను నిలబెడుతున్నారని బీసీలు జనరల్ సీట్లలో పోటీ చేయాలనుకున్న పార్టీ టికెట్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మద్దతు ఇవ్వడం లేదని ఓసీలు రిజర్వేషన్ సీట్లలో పోటీ చెయ్యలేరు కాబట్టి మీరు కూడా జనరల్ సీట్లకు రాకూడదనే లాజిక్ తో బీసీలను మానసికంగా బంధిస్తున్నారని బీసీలు పార్టీ కోసం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగపడతారు తప్ప ఖర్చు పెట్టే సామర్థ్యం లేదని టికెట్ ఇచ్చేటప్పుడు నిర్ణయించేస్తారని అన్నారు. తెలంగాణలో బీసీ జనాభాలో 50 నుండి 56 శాతం ఉన్న జనరల్ స్థానాలలో బీసీ అభ్యర్థులు తక్కువే అని ఇది రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని అనడానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు. కర్ణాటకలో లింగాయత్, వక్క లిగలు, తమిళనాడులో థేవర, వన్నీయర్, గౌండర్ వంటి బీసీ వర్గాలు బీహార్ లో యాదవులు, కుర్మీలు, జనరల్ సీట్లలోనే రాజకీయ ఆధిపత్యం సాధించారని ఈ రాష్ట్రాలలోనే బీసీల రిజర్వేషన్లు కనీసం హామీగా మాత్రమే తీసుకొని జనరల్ సీట్లలో పోటీ చేసి గెలిచారని ఇది చట్టసభలోనే కాదు తెలంగాణలో నేటి నుంచి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఎందుకు అమలు చేయకూడదు బీసీలు ఆలోచించాలని కోరారు.

# సుపారీ అడ్డా నడిగడ్డ!

## వెలుగులోకి మరో మర్డర్ కేసు

- మాజీ సర్పంచ్ ను హత్య చేయించినట్లు నిర్ధారించిన పోలీసులు
- బొలెరో వాహనంతో గుద్ది చంపి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం
- పోలీసులు తీగలాగితే వారంలోనే కదిలిన డొంక
- 10 మంది నిందితులు అరెస్ట్, 8.50 లక్షల నగదు సహా పలు వస్తువులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు





గద్వాల నడిగడ్డ,నవంబర్ 27 (జనంసాక్షి)

బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్య అని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమరాయుడిని సుపారీ గ్యాంగ్ తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది.

కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కు పోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశపూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు.

### హత్య కోసం వాహనానికి ప్రత్యేక డిజైన్

ఇది ప్రమాదం కాదని, రూ.25 లక్షల సుపారీ కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధరించారు. హత్యచేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని తేల్చారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి. వీరన్న రైస్ మిల్లులో అక్రమాలపై అధికారులు సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో చిన్నభీమ రాయుడిపై వీరన్న మరింత కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను హత్య చేయించేందుకు కర్నూలుకు చెందిన ఈశ్వరయ్య గౌడ్ రూ.25 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హత్యచేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే నేరం తమ పైకి రాకుండా ఉంటుందని ప్రణాళిక రచించాడు.

అందుకోసం కర్నూలు ఆటోనగర్ లో బొలెరోకు ప్రత్యేకంగా బంపర్ తయారు చేయించారు. ఢీ కొడితే ఎదుటి వ్యక్తి అక్కడికక్కడే మరణించేలా, అదే సమయంలో వాహనానికి, అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నెలరోజులు రెక్కీ నిర్వహించారు. నాలుగుసార్లు హత్యాయత్నం చేసినా.. పరిస్థితులు అనుకూలించలేదు. ఈ నెల 21న అదునుచూసి జాంపల్లి బస్టాండ్కు సమీపంలో చిన్నభీమ రాయుడు బైక్ను వెనుక నుంచి ఢీకొట్టారు. చనిపోయాడని నిర్ధరించుకునే వరకూ బైక్ సహా ఈడ్చుకెళ్లారు. బైక్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు. దర్యాప్తు మొదలు పెట్టిన పోలీసులు తీగ లాగితే డొంక కదిలింది.

### మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులు?

జోగులాంబ గద్వాల జిల్లాలో సంచలనం రేపిన ఈ కేసులో మిల్లు వీరన్న సహా 10మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. హత్య చేసేందుకు వినియోగించిన బొలెరో, నాలుగు కార్లు, రెండు బైకులు, 11 సెల్ఫోన్లు, 13 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సుపారీ కింద రూ.25 లక్షలకు ఒప్పందం కుదరగా.. రూ.8 లక్షలు ముందుగానే ఇచ్చారు. మరో రూ.8.5 లక్షలు డ్రా చేసి నిందితులంతా వెళ్తుండగా పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. వారి నుంచి ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఐదుగురు గద్వాల జిల్లా వాసులు కాగా మిగిలిన నిందితులు కర్నూలుకు చెందిన వాళ్లు. వీరిలో కొందరిపై కేటీ దొడ్డి మండలంలో కేసులు నమోదై ఉన్నాయి. గతంలో మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులున్నాయి. అవి కూడా ప్రమాదాలా? లేక ఉద్దేశపూర్వకంగా చేసిన ఘటనలా? అనేది విచారణ జరపనున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శేఖర్, డి.ఎస్.పి మొగులయ్య, గద్వాల సీఐ టంగుటూరి శీను, ధరూరు ఎస్సై శ్రీహరితోపాటు, గద్వాల టౌన్, రూరల్ ఎస్సైలు, పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# నల్లచెరువులో ఆక్రమణలను మేం తొలగించలేదు

- తొలగింపులపై క్లారిటీ ఇచ్చిన హైడ్రా

హైదరాబాద్, నవంబర్ 27 (జనంసాక్షి) : కూకట్పల్లి నల్లచెరువు వద్ద బుధవారం తాము ఎలాంటి ఆక్రమణలను తొలగించలేదని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హైడ్రా) స్పష్టం చేసింది. చెరువు భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తు న్నారని, పేదల గుడిసెలంటూ తప్పుడు ప్రచారం చేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించింది. హైడ్రా అధికారుల కథనం ప్రకారం... చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్టీఎల్) పరిధిలోకి వచ్చే సర్వే నంబర్ 176లో చెత్త సేకరించేవారు, స్క్రాప్ వ్యాపారులు తాత్కాలిక షెడ్లు వేసుకున్నారు. చెరువు ప్రాంతాన్ని ఖాళీ చేయాలని వారిని కోరగా, రెండు మూడు రోజుల క్రితమే వారు స్వచ్ఛందంగా తమ షెడ్లను తొలగించుకుని వెళ్లిపోయారు. అయితే, ఈ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్న కొందరు కబ్జాదారులు.. సర్వే నంబర్ 180 పేరుతో ఇప్పుడు కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గతంలో ఇక్కడ ఉన్నవారి నుంచి అద్దెలు వసూలు చేసిన వారే, ఇప్పుడు వారిని అడ్డం పెట్టుకుని భూమిని కొట్టేయాలని చూస్తున్నారని హైడ్రా ఆరోపించింది. ఈ వ్యవహారంపై కొందరు హైకోర్టును కూడా ఆశ్రయించి, సర్వే నంబర్ 180 కింద తమకు నష్టపరిహారం కావాలని కోరారు. అయితే, తాము ఖాళీ చేయిస్తున్నది సర్వే నంబర్ 176 అని, చెరువులో చెత్త వేయడం వల్ల నీరు కలుషితమవుతోందని హైడ్రా కోర్టుకు వివరించింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. సర్వే నంబర్లను సరిచూసి, నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. అసలైన నివాసితులు వెళ్లిపోయిన తర్వాత, కబ్జాదారులు చేస్తున్న చివరి ప్రయత్నమే ఈ గందరగోళమని హైడ్రా స్పష్టం చేసింది.

## పవన్ కల్యాణ్వి తెలివితక్కువ మాటలు : జగదీష్రెడ్డి

హైదరాబాద్, నవంబర్27 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతున్నాయి. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్వి తెలివితక్కువ మాటలని, మెదడుకు పనిచెప్పకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "మా దిష్టి వాళ్లకు తగలడం కాదు, ఇన్నేళ్లుగా వాళ్ల దిష్టే మా తెలంగాణకు, హైదరాబాద్కు తగిలింది" అని జగదీశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రతిరోజూ వందలాది మంది ఏపీ నుంచే హైదరాబాద్కు వస్తున్నారని, అలాంటప్పుడు తమ దిష్టి ఎలా తగులుతుందని ఆయన ప్రశ్నించారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన

- బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్కుమార్



హైదరాబాద్, నవంబర్27 (జనంసాక్షి) : రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చట్టంలోని నిబంధనలను బేఖాతరు చేసి కాంగ్రెస్ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొనసాగేది ప్రజా పాలన కాదని.. ప్రజా ప్రతీకార పాలన.. పోలీసు రాజ్యమని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ తో కలిసి దక్కన్ సిమెంట్ యజమానులను గన్నుతో బెదిరిస్తే వారిని కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీపీకి లేఖ రాయగా రాత్రికి రాత్రే మంత్రి ఉత్తమ్, సీఎం రేవంత్లు టాస్క్ఫోర్స్ పోలీసులను మంత్రి సురేఖ ఇంటికి పంపించిన విషయం వాస్తవం కాదా ఆయన ప్రశ్నించారు. అయినప్పటికీ సుమంత్ ని అరెస్ట్ చేయలేదన్నారు. అలాంటప్పుడు చేయని నేరానికి అకారణంగా ఐదు రోజులు కర్ల రాజేశ్ పోలీసుల రిమాండ్లో ఉంటే ఈ నియోజకవర్గానికి బాధ్యత వహించే మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాయలేదని ఆయన విమర్శించారు. డిసి బసు కేసును అనుసరించి కేసు తీర్పు ప్రకారం రాజేశ్ తల్లిని తన కుమారుడితో ఎందుకు కలవనీయలేదని ఐదు రోజుల పాటు నిందితుడిని పోలీస్ స్టేషన్లో ఉంచకూడదని వారికి తెలియదా అన్నారు. ఆర్టికల్ 21 ప్రకారం రాజేశ్ని ఎందుకు కాపాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో పేదల జీవితాలు లాకప్లోనే తెల్లారుతున్నాయన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని రాజేశ్ను పోలీసులు చిత్రహింసలు పెట్టారని అందువల్లే ఆయన మృతి చెందారన్నారు.

# ఆర్టీసీ బస్సులో నాటుబాంబులు

- బస్సులో 1000 నాటుబాంబుల రవాణా


విజయనగరం, నవంబర్27 (జనంసాక్షి) : అది ప్రయాణికులతో కిటకిటలాడుతూ ఉండే బస్టాండ్. ఒక్కసారిగా భారీ శబ్దం. దట్టమైన పొగలు. కారణం, ఆర్టీసీ బస్సులో వచ్చిన ఓ పార్శిల్లో ఏకంగా 1000 నాటుబాంబులు ఉండటమే. అవును, మీరు విన్నది నిజమే. ఇటీవల పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్లో జరిగిన నాటుబాంబుల పేలుడు ఘటన, ఆర్టీసీ కార్గో సేవల్లోని భద్రతా వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. బస్సులో వచ్చిన పార్శిల్ను దించే క్రమంలో జరిగిన ఈ పేలుడులో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అసలు ఆ మూటలో ఏముందో తెలియకుండానే బస్సులో ఎక్కించేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రయాణికులను చేరవేయడంతో పాటు, అదనపు ఆదాయం కోసం ఆర్టీసీ 2017లో కార్గో (పార్శిల్) సేవలను ప్రారంభించింది. తక్కువ ధరకే వస్తువులను పంపించే వెసులుబాటు ఉండటంతో దీనికి మంచి ఆదరణ లభించింది. రోజురోజుకూ ఆదాయం రెట్టింపు అవుతోంది. విజయనగరం జోన్ పరిధిలోనే రోజుకు సుమారు 250 వరకు బుకింగ్లు జరుగుతున్నాయి. దీని ద్వారా రోజుకు రూ.40 వేల వరకు, నెలకు రూ.12 లక్షల ఆదాయం సమకూరుతోంది. నిత్యం ఈ సేవలను ఆశ్రయించేవారు 40 మంది వరకు రెగ్యులర్ కస్టమర్లు ఉన్నారు. కేవలం బరువును మాత్రమే చూసి, డబ్బులు తీసుకుని రశీదు ఇచ్చేస్తున్నారు. ఇదే అదనుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. గంజాయి, గుట్కా, ఇప్పుడు ఏకంగా నాటుబాంబులు వంటి నిషేధిత వస్తువులను దర్జాగా ఆర్టీసీ బస్సుల్లో తరలిస్తున్నారు. ప్రైవేట్ కొరియర్ సర్వీసులతో పోలిస్తే ఆర్టీసీలో ఛార్జీలు చాలా తక్కువ. పైగా ఆర్టీసీ బస్సులు మారుమూల గ్రామాల వరకు వెళ్తాయి. ఇదే అక్రమార్కులకు వరంగా మారింది. ఏజెన్సీ సిబ్బందిలో తెలిసిన వారు ఉంటే చాలు, ఎలాంటి తనిఖీలు లేకుండానే అనుమానాస్పద వస్తువులను పంపించేస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు మూట కట్టి తెచ్చిన వస్తువును యథాతథంగా బస్సు ఎక్కించేస్తున్నారు. అది ప్రయాణికుల పాలిట యమపాశంగా మారుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. లక్షల్లో వ్యాపారం జరుగుతున్నా, పర్యవేక్షణ మాత్రం అంతంత మాత్రంగానే ఉంది.

కార్గో విభాగానికి మూడు జిల్లాల పరిధిలో (విజయనగరం జోన్) కేవలం ఒక్కరే సూపర్వైజర్ ఉన్నారు. డిపోల పరిధిలో డిపో మేనేజర్లు (డీఎంలు) పర్యవేక్షించాల్సి ఉన్నా, పని ఒత్తిడి కారణంగా అది జరగడం లేదు. నిఘా కొరవడటంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. ఈ పరిస్థితిపై విజయనగరం డిపో కమర్షియల్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ హెచ్. దివ్య స్పందించారు. స్కానర్లు వంటి ప్రత్యేక పరికరాలు కావాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు.

# టీచర్లకు 'టెట్' టెన్షన్

- క్వాలిఫై కాకపోతే ఉద్యోగం ఊడినట్టే..!
- తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో మొదలైన ఆందోళన
- ప్రధానమంత్రికి మెయిల్, ఎంపీలకు వినతి పత్రాలు
- ప్రధాని మోడీకి లేఖ రాసిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్





to mygov.nic.in,pmi...

MEMORANDUM
Letter No.: __25__ Date: 25 November 2025

To
The Hon'ble Shri Narendra Modi ji
Prime Minister of India
South Block, Raisina Hill
New Delhi – 110 011

Subject: Service Associations - STFI - TET - Urgent Request for Amendment to the Right of Children to Free and Compulsory Education (RTE) Act, 2009, to Protect Teachers Appointed Before 23.08.2010 from Retrospective Application of TET Requirement

Respected Hon'ble Prime Minister Sir,

We, the undersigned office-bearers of TSUTF Farooqnagar(mandal) Rangareddy(DIST) Telangana Association affiliated to the School Teachers' Federation of India (STFI) a national federation representing lakhs of school teachers most respectfully bring to your kind notice a grave injustice being faced by thousands of experienced teachers due to the Supreme Court judgment in the Civil Appeal No. 1385 of 2025 dated 01.09.2025.

హైదరాబాద్/రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) : నూతన విద్యా విధానంలో భాగంగా (ఎన్సీటిఈ) నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్, సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పుతో ఉపాధ్యాయుల గుండెల్లో గుబులు మొదలైంది. 2010 సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారు కచ్చితంగా టెట్ క్వాలిఫై కావాల్సిందే. లేదంటే రెండు సంవత్సరాలలోపు వారి ఉద్యోగాలు ఊడి ఇంటికి వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇందులో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, పాఠశాల హెడ్ మాస్టర్లు, ఇంచార్జ్ ఎంఈవోలు సైతం ఉన్నారు. ఐదేళ్లలోపు రిటైర్మెంట్కు దగ్గర ఉన్నవారికి మినహాయింపునిస్తూ.. మిగతావారు అందరూ టెట్ (టీచర్ ఎల్జిబులిటీ టెస్ట్) పాస్ కావాల్సిందేనని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైంది. దీంతో ప్రధాని మోడీకి మెయిల్ ద్వారా సమస్యను పోస్టు చేయడంతో పాటు వివిధ రూపాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయ సంఘాలు నిర్ణయం తీసుకున్నాయి. స్థానికంగా ఉన్న ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వడం సహా త్వరలోనే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.

ఇప్పటికే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ప్రధానమంత్రికి లేఖ రాశారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేసే ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పదోన్నతులు పొందేందుకు ఉన్నవారి హక్కులు కూడా ప్రభావితం అవుతున్నాయని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఉపాధ్యాయులు నియామక సమయంలో అవసరమైన అన్ని అర్హతలు పూర్తిగా కలిగి ఉండి చట్టబద్ధమైన పద్ధతులలో ఉద్యోగంలో చేరినప్పటికీ నిబంధనలు పెట్టడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. 2011లో టెట్ ప్రవేశించిన తర్వాత వచ్చిన అర్హతలు వెనుకటి తేదీ నుంచి వర్తించడం వల్ల వారి స్థిరమైన హక్కులు దెబ్బతింటున్నాయనే వాదనలొస్తున్నాయి. అంతపెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులను మార్చడం ఏ రాష్ట్రానికి సాధ్యం కాదని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను పదోన్నతుల నుంచి దూరం చేయడం అన్యాయమని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉపాధ్యాయులను ప్రభావితం చేస్తుందని వివిధ సంఘాల నేతలు చెబుతున్నారు. ఆర్టికల్ 21 ప్రకారం ఉన్న విద్యా హక్కుపై కూడా ప్రభావం చూపుతుందని, ఈ రెండు చట్టాలను సవరించి 2010 ఆగస్టు 23 నాటికి సేవలో ఉన్న ఉపాధ్యాయులకు పూర్తిగా రక్షణ కల్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది. పదోన్నతులకు అర్హులుగా కొనసాగేటట్లు చర్యలు తీసుకోవాలని, ఆగస్ట్ 23, 2010లో ఇచ్చిన పూర్వపు మినహాయింపును పునరుద్ధరించేందుకు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయాలని, ఆర్టీఈ చట్టం 2009లోని సెక్షన్ 23తో పాటు సంబంధిత నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్, మార్గదర్శకాల్లో సవరణలు చేసి ఆగస్ట్ 23, 2010కి ముందు నియామితులైన ఉపాధ్యాయులను శాశ్వతంగా టెట్ అర్హత మినహాయించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విన్నవిస్తున్నారు. పురాతన నియామక నిబంధనల ప్రకారం నియమించబడి సుమారు 15 నుండి 30 సంవత్సరాల పాటు నిబద్ధతతో పనిచేసిన ఉపాధ్యాయులు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పనిచేసి ఆర్టీఈ చట్టం అమలులో కీలక పాత్ర వహించారని, ఇలాంటి ఉపాధ్యాయులపై కొత్త అర్హతను వెనుకకు వర్తింపజేయడం తీవ్ర మానసిక ఒత్తిడితో పాటు ఉద్యోగం కోల్పోయే భయం కలిగించడమే. అంతేగాక ప్రభుత్వ, సహాయ పాఠశాలల్లో భారీ ఉపాధ్యాయ లోటును కూడా కలిగిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### మానసిక ఆందోళనలో ఉపాధ్యాయులు



సుప్రీం తీర్పుతో సీనియర్ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలుగుతుంది. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పూర్తిస్థాయిలో మినహాయింపు ఇవ్వాలి. రెండేళ్లలో అర్హత సాధించలేని ఉపాధ్యాయులను తొలగించాలనే ఆలోచన దుర్మార్గమైనది. ఇది చాలామంది ఉపాధ్యాయులను మానసిక ఆవేదనకు గురిచేస్తోంది. అర్హత పరీక్ష కూడా అశాస్త్రీయంగా ఉంది. ఇది కేవలం ఉద్యోగంలోకి రాకముందు జరిగే పరీక్ష మాత్రమే. కానీ దీనికి సామాజికవర్గాలవారీగా మార్కుల నిర్ణయించారు. దీనిపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి.

**బిజిలి సత్యం, టీఎస్ యూటిఎఫ్ నాయకులు, రంగారెడ్డి జిల్లా**

## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్రెడ్డి



నిజామాబాద్, నవంబర్27 (జనంసాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే 29న నిర్వహించే దీక్షా దివస్' ను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ తంటాలు పడుతోందని, బీసీ రిజర్వేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 42 శాతం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేకుండా చేసిందని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ బీసీలకు ద్రోహం చేయడమేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయలేక, ఎన్నికలకు వెళ్లే ధైర్యంలేక న్యాయస్థానం చెప్పేవరకు చేసుకుందని విమర్శించారు. అందుకే పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని, ఎవరు గెలిచినా తమవాళ్లే అని చెప్పుకోవడం కోసం ఈ తతంగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి మంచి పట్టుందని, స్థానిక ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేల్చిచెప్పారు. 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసపు హామీలను అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కాలయాపన చేయడంతో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తేలిందన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని పేర్కొన్నారు.

## ఐపిఎస్ అధికారి సంజయ్ సస్పెన్షన్ మరో ఆరు నెలలు పొడిగింపు

అమరావతి, నవంబర్27 (జనంసాక్షి) : సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ సస్పెన్షన్పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన సస్పెన్షన్ను మరో ఆరు నెలల పాటు పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు గురువారం జారీ చేసింది. దీంతో వచ్చే ఏడాది మే నెలాఖరు వరకు సంజయ్పై సస్పెన్షన్ విధించినట్లు అయింది. సంజయ్ సస్పెన్షన్కు సంబంధించి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు నవంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక అందింది. దాంతో ఈ వ్యవహారంపై ఏసీబీ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఆ కొద్ది రోజులకే సంజయ్పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ కేసులో అరెస్టయిన సంజయ్.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్లో ఉన్న సంగతి తెలిసిందే.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370